సవాల్ గత వారంలోపై వెలుగులోకి

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

2-9-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 214, పేజీలు : 12 వెల : 6.50


**వివేకా హత్యకేసు: సిబిఐ కోర్టుకు హాజరైన అవినాష్** 2లో

**ఈ యేడాది విభిన్న తరహా రాకెట్ ప్రయోగాలు: సోమనాథ్** 9లో



ముంబయిలో శుక్రవారం జరిగిన ఇండియాకూటమి సమావేశంలో సోనియా గాంధీని సత్కరిస్తున్న మమతా బెనర్జీ. చిత్రంలో ఖర్గే, ఉద్ధవ్ ఠాక్రే, నితీశ్ కుమార్, రాహుల్ గాంధీ తదితరులు

## ఇండియా కూటమి ఉమ్మడిగా పోటీ

### ముంబయి సమావేశంలో నిర్ణయం, 13మందితో సమన్వయ కమిటీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని కట్టడిచేయడంతోపాటు కేంద్రంనుంచి బిజెపి ఎన్డీయే కూటమిని గద్దెదించడమే ఏకైక లక్ష్యంగా భేటీ అవుతున్న ఇండియా కూటమి కీలక నిర్ణయాలనుప్రకటించింది. ఇండియా కూటమి కన్వీనర్, కో కన్వీనర్ పదవులకు ఎంపికలు జరిగినా నిర్దిష్టంగాప్రకటించలేదు. అయినా కూడా కూటమి నేతలు జెండా, అజెండాలను రూపొందించు కుంటున్నారు. శివసేన ఉద్ధవ్‌థాకరే అధ్యక్షతన జరిగిన ఈ ముంబయి రెండురోజుల భేటీలో కీలక పార్టీల అగ్రనేతలందరూ పాల్గొన్నారు. అంతేకాకుండా సీట్ల పంపకాలకు సంబంధించి 13 మందితో కొత్త కమిటీని ఏర్పాటుచేసారు. సమన్వయ కమిటీకే సర్వాధికారాలుంటాయని అందరూ ≫2

**బిజెపి ఓటమి తథ్యం : రాహుల్** 2లో



## వన్ నేషన్ వన్ ఎలక్షన్

### మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ అధ్యక్షతన కమిటీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని అనుసరించేందుకుగాను అందుకు గల సాధ్యాసాధ్యాలపై అధ్యయనంచేసేందుకు కేంద్రం ఒక ప్రత్యేక కమిటీని నియమించింది. ఏకకాలంలో కేంద్ర, రాష్ట్రాలకు ఎన్నికలు నిర్వహించే వ్యవస్థను తీసుకువచ్చేందుకు కేంద్రం యోచిస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ అధ్యక్షతన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసి నివేదికలు కోరింది. సెప్టెంబరు 18నుంచి 22వ తేదీ వరకూ ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించిన కేంద్రం ఈ సమావేశాల్లోనే వన్‌నేషన్ వన్‌ఎలక్షన్ బిల్లును ప్రవేశపెడుతుందని రాజకీయ ఊహాగానాలు పెరిగాయి. అందుకు అనుగుణంగానే ఇపుడు అధికారికంగా మాజీ రాష్ట్ర ≫2



ప్రయోగానికి సిద్ధంగా ఉన్న ఆదిత్య ఎల్1

## రోదసిలోకి నేడే ఆదిత్య ఎల్-1

### సూర్యుడిపై పరిశోధనలకు ఇస్రో అపూర్వ ప్రయోగం

### ముహూర్తం : ఉ. 11.50 గం.

### ఇది 125 రోజుల సుదీర్ఘ ప్రయాణం: ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** మొన్న అంగారకుడు.. నిన్న చంద్రుడు.. రేపు సూర్యుడు.. గ్రహాల లక్ష్యంగా ఇస్రో జైత్రయాత్ర కొనసాగిస్తోంది. ఆదిత్య ఎల్1తో సూర్యుడి గుట్టువిప్పితే మూడు గ్రహాలకు ఉపగ్రహాలను పంపించిన ఘనత భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలకు దక్కుతుంది. ఖగోళ రహస్యాలను తెలుసుకునేందుకు ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని శనివారం ఉదయం 11.50గంటలకు శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నారు.షార్‌లోని రెండవ ప్రయోగ వేదికద్వారా ఇటీవల చంద్రయాన్-3ని ప్రయోగించిన శాస్త్రవేత్తలు, మళ్లీ ≫2

## కౌలు రైతులకు చేయూత

### రైతు భరోసా పెట్టుబడి నిధులు జమ చేసిన సీఎం జగన్

### పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ రూ.11కోట్లు జమ

### వర్షాల కొరత నేపథ్యంలో సీఎం జగన్ సమీక్ష



రైతుభరోసా చెల్లింపు మొత్తాలకు సంబంధించిన భారీ చెక్కును ఆవిష్కరిస్తున్న సీఎం జగన్

**విజయవాడ,సెప్టెంబర్1, ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే ఎక్కడలేని రీతిలో కౌలు రైతులకు తోడుగా నిలిబడే ప్రభుత్వం తమదేనని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఉద్ఘాటించారు. భూమిలేని పేదలకు సైతం తమ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. 50 నెలల తమ పరిపాలన కాలంలో ఇప్పటి వరకు 52.57లక్షల రైతు కుటుంబాలకు రూ.31,000504కోట్లు మేర పెట్టుబడి సాయం వారి ఖాతాల్లో డిబిటి విధానంలో జమచేసామన్నారు. శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో కౌలు రైతులకు పెట్టుబడి సాయంగా తొలి విడత నిధులను సీఎం జగన్ జమచేసారు. ఈ మొత్తాలకు సంబంధించిన భారీ చెక్కును ఆయన ఆవిష్కరించారు. పంట హక్కు సాగు పత్రాలు పొందిన వారిలో అరు ్హలైన 1,46,324 మంది ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీ, కౌలుదారులు, దేవదాయ భూములను సాగు చేస్తున్న రైతులకు ఒక్కొక్కరికి రూ. 7500ల చొప్పున రూ.109.74 కోట్లు సాయం పంపిణీ చేస్తున్నారు. రాష్ట్రంలో భూయాజమానులకు వైఎస్సార్ భరోసా కింద ఏటా రూ.13500 చొప్పున పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వం గత నాలుగేళ్ళగా ప్రతి ఏటా అందిస్తుంది. మేనెలో రూ.7500లు, అక్టోబర్‌లో రూ.4వేలు. జనవరిలో రూ. రెండు వేలు చొప్పున ఏడాదికి మూడు విడుతలగా ఈ మొత్తాన్ని ప్రభుత్వం రైతుల ఖాతాల్లోకి జమచేస్తు ఒది. ఇదే రీతిలో భూమిలేని ఎసీ ్స, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన కౌలు రైతుల కుటుంబాలతో పాటు దేవదాయ, అటవీ భూముల సాగుదారులకు మూడు విడుతల్లో రైతుభరోసా మొత్తాన్ని అందిస్తోంది. ఈ వ్యవసాయ తరుణంలో తాజాగా అందజేస్తున్న సాయంతో కలిపి ఇప్పటి వరకు 5.38.227 మంది ఎస్సీ. ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన కౌలుదారులు, 3,99321 మంది అటవీ భూమి సాగుదారులు(ఆర్వోఎఫ్ఆర్ పట్టాదారులు)కు మొత్తం రూ.1,122,85 కొట్ల పెట్టుబడి సాయం అందించారు. మొత్తం రైతులందరికి కలిపి రైతు భరోసా పథకం ద్వారా 52.57లక్షల రైతుకుటుంబాలకు రూ.31.005. 04 కోట్ల మేర పెట్టుబడి సాయాన్ని అందించారు. ఈ వ్యవసాయ తరుణంలో తొలివిడుత పెట్టుబడి సాయాన్ని అందించడానికి ముందు సీఎం జగన్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్‌లో ఉన్న మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు , వ్యవసాయాదికారులు, లబ్దిదారులతో మాట్లాడారు. దేవుడి దయతో ఇవాళ రెండు మంచి కార్యక్రమాలకు ఇక్కడి నుంచి శ్రీకారం చూడుతున్నామని సీఎం జగన్ అన్నారు. అందులో మొదటిది కౌలు రైతులకు సంబంధించి, వారితో పాటు దేవాదాయ శాఖ భూములు కౌలు చేసుకుంటున్న రైతులకు కుడా 2023-24 తొలివిడుత పెట్టుబడి సాయంగా రూ.7500లు అందిస్తున్నామని తెలిపారు., రెండో మంచి కార్యక్రమంగా ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులందరికి ఇన్‌పుట్ సబ్సిడీగా ఆ సీజన్‌లో జరిగిన నష్టాన్ని, ఆ సీజన్ ముగిసే లోపలే చేతుల్లో పెడుతున్నామన్నారు. రాష్ట్రంలో అర హెకార్డు లోపు ఉన్న రైతులు దాదాపు 60శాతం మంది ఉన్నారన్నారు. ఒక హెక్టారులోపు ఉన్న రైతులు దాదాపు 60శాతం ఉన్నారన్నారు. ఒక హెక్టారు దాకా దీన్ని తీసుకుపోతే 60శాతం కాస్తా 70శాతంపై చిలుకు దాకా పోతుందన్నారు. రూ. 13,500ల పెట్టుబడి సాయంగా ఇస్తు న్నామన్నారు. ఈ సొమ్ము 60శాతం మంది రైతు లు అందరికి 80శాతం పంటలకు 80శాతం పెట్టుబడి సాయంగా అందుతోంది. దీని వల్ల వాళ్ళు బయట అప్పులు చేసుకోవాల్సిన అవసరం రాదన్నారు. కరెక్టుగా మే నెలలో రూ. 7500, అక్టోబరులో రూ.4వేలు, సంక్రాంతికి రూ.వేలు ఇస్తున్నామన్నారు. ఇన్‌పుట్ ≫2

## చంద్రబాబుకు ఐటి నోటీసులు

### సబ్‌కాంట్రాక్టుల ద్వారా రూ.118 కోట్లుఅందుకున్నారని అభియోగాలు



**విజయవాడ,సెప్టెంబర్1, ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబుకు ఆదాయపన్నుశాఖ నోటీసులుజారీ చేసింది. ఇన్ఫ్రా సంస్థల సబ్ కాంట్రాక్టుల ద్వారా చంద్రబాబు రూ.118కోట్లు తీసుకున్నారనే అభియోగాలు ఉన్నాయి. టీడీపీ ప్రభుత్వ హయంలో బోగస్ సబ్ కాంట్రాక్టు సంస్థల ద్వారా చంద్రబాబు ముడుపులు పొందినట్లు ఆరోపణలున్నాయి. షాపూర్ జి పల్లోంజీ కంపెనీ ప్రతినిది మనోజ్ వాసుదేవ్ పార్థసాని ఇంట్లో ఐటీ శాఖ చేసిన తనిఖీల్లో చంద్రబాబు పాత్ర ఉన్నట్లు కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. బోగస్ కాంట్రాక్టులు, వర్క్ఆర్డర్ల ద్వారా నగదుపరంగా అవకతవకలు జరిగినట్లు మనోజ్ వాసుదేవ్ స్వయంగా ఒప్పుకున్నట్లు సమాచారం. ఇందులో చంద్రబాబు కార్యదర్శి శ్రీనివాస్ పేరు వినపడింది. ఈ క్రమంలో ఇన్ఫ్రాస్ట్రక్చర్‌సంస్థల నుంచి వచ్చిన వెల్లడికానీ ఆదాయంగా ఎందుకు పరిగణించకూడదని చంద్రబాబును ఐటిశాఖ ప్రశ్నించింది. దీనిపై చంద్రబాబు అభ్యంతరాలు తెలపగా ఐటి శాఖ తిరస్కరించింది. ఆగస్టు4న హైదరాబాద్‌లోని ఐటీ సెంట్రల్ సర్కిల్ కార్యాలయం సెక్షన్ 153సి కింద చంద్రబాబుకు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. ఈ నోటీసులకు చంద్రబాబు నుంచి స్పందన లేకుండా ఐటి శాఖ తాజాగా తాఖీదులు ఇచ్చిందం టు న్నారు. ఈ అంశంపై వైకాంగ్రెస్ పార్టీనేతలు చంద్రబాబుపై విమర్శలు గుప్పిస్తున్నారు. ట్విటరు వేదికపై వైకాంగ్రెస్ పార్లమెంటరీ నేత విజయసాయిరెడ్డి చంద్రబాబుపై తీవ్ర ఆరో పణలు చేసారు. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు గారు ముడుపులు మింగేసి, కమీషన్లు కొట్టేసారని ఆరోపించారు. ఐటీ నోటీసులు రాకుండా అడ్డుపడాలనుకున్నా కుదర్లేదు అన్నారు. అడ్డంగా బుక్కయిన బుకాయించడం బాబుగారి నైజం అని ట్వీట్ చేసారు. చంద్రబాబుకు ఐటి నోటీసు అంశంపై టీడీపీ వర్గాల ఎటువంటి వ్యాఖ్యానాలు చేయలేదు. చంద్రబాబుకు నోటీసులు జారీ చేసినట్లు ఐటి శాఖాధికారవర్గాలు స్పష్టం చేసాయి. చంద్రబాబు ఐటీ నోటీసు జారీ అంశంపై ఇప్పటికే జాతీయ పత్రికలు కీలక కథనాలు ప్రచురించినట్లు వైకాంగ్రెస్‌పార్టీ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.



### వివాహేతర సంతానానికి పూర్వీకుల ఆస్తిలో హక్కు

#### 'సుప్రీం' సంచలన తీర్పు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** వివాహేతర సంబంధంతో జన్మించిన సంతానానికి హిందూ చట్టాల ప్రకారం తల్లిదండ్రుల పూర్వీకుల ఆస్తిలో వాటా ఉంటుందా లేదా అనే అంశంపై దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది. చెల్లుబాటుకాని లేదా రద్దుచేయదగ్గ వివాహాలద్వారా పుట్టిన ≫2



### కాలినడక మార్గంలో మరో చిరుత

#### ట్రాప్‌కెమెరాలో గుర్తింపు

**తిరుమల,సెప్టెంబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమలకు కాలినడక మార్గంలో ఆపరేషన్ చిరుత నిర్వహించిన టిటిడి, అటవీశాఖ ఇప్పటికే నాలుగుచిరుతలను బంధించింది. చిరుతల భయం వీడిందని భావిస్తున్న సమయంలో గురువారంరాత్రి కాలినడక మార్గంలో లక్ష్మీనరసింహ స్వామి ఆలయం సమీపంలో చిరుత ≫2

## ఐటి నోటీసులపైనా చంద్రబాబు స్టే తెచ్చుకోగలరా?

### లోకేష్ ఏమంటాడో!: మాజీ మంత్రి పేర్నినాని



**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు అవినీతి జాతీయ స్థాయిలో బట్టబయలైందని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) వ్యాఖ్యానించారు. ఆయన అమరావతి పేరుతో డబ్బులు కొట్టేసింది నిజం కాదా?, చంద్రబాబు గుట్టు అంతా ఐటి బయటపెట్టిందన్నారు. ప్రజల ఆస్తిని చంద్రబాబు ఎలా కొట్టేస్తాడనేది ఒక జాతీయ దిన పత్రిక బహిర్గ ్గతం చేసిందన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2016 నుంచి చంద్రబాబు బాగోతం ఇప్పుడు బయటకు వచ్చిందన్నారు. ఇన్‌ఫ్రా సంస్థల సబ్ కాంట్రాక్ట్‌లతో రూ.118 కోట్లు ఆయన ముడుపులు తీసుకున్నారన్నారు. తన పీఏ శ్రీనివాస్ ద్వారా చంద్రబాబు ముడుపులు తీసుకున్నారన్నారు. రాజధాని అమరావతి పేరుతో దోపిడి జరిగిందన్నారు. ఈ ముడుపులు బాగోతంపై ఐటీ నోటీసులు ఇచ్చిందన్నారు. చంద్రబాబుకు మనోజ్ పార్దసాని ముడుపులు ఇచ్చినట్లు తేలింది. ఈ ముడుపులను దాచి ఉంచిన ఆదాయంగా ఎందుకు పరిగణించకూడదన్నారు. ముఖ్యమంత్ర వైఎస్ జగన్మోహనరెడ్డి ఢిల్లీ వెళ్ళినప్పుడల్లా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబుకు ఐటీ నోటీ సులపై ఆయన అనుకూల మాధ్యమాలు స్పందించవన్నారు. చంద్రబాబు గుట్టురట్టు చేసిన జాతీయ మీడియాపై ఆయన కుమారుడు నారా లోకేష్‌గాని, ఆయన గాని పరువు నష్టం దావా వేయగలరా? అన్నారు. ఎమ్మెల్సీ పోతుల సునీతపై నారా లోకేష్ ఇష్టానుసారం మాట్లాడారన్నారు, మాటలు జాగ్రత్తగా మాట్లాడండి అని హెచ్చరించారు. లోకేష్ ముందు పాదయాత్రను ఆపి తనతండ్రి అవినీతిపై మాట్లాడాలన్నారు. నేరాలుచేయడంలోను, తెలివిగా సంబంధిత కేసులపై స్టేలు తెచ్చుకోవడం చంద్రబాబుకు ఆనవాయితీ అన్నారు. ఐటీ నోటీసుల విషయంలో స్టేను తెచుకోగలననే దీమా చంద్రబాబు ఉండవచ్చునన్నారు. అది నిజమా? సాధ్యమాఅన్నారు. వ్యవస్దలను మెనేజ్ చేయడంలో ఆయన దిట్టఅన్నారు.

**ఆర్థిక నేరాల కథనాలపై బాబు ఏమంటారో?: మంత్రి అమర్నాథ్** 10లో

## ఆర్-5 జోన్: హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై స్టేకు 'సుప్రీం' తిరస్కృతి


**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ప్రాంతంలోనియ ఆర్-5 జోన్ ఇళ్ళ నిర్మాణంపై ఏపీ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఆర్-5 జోన్‌లో ఇళ్ళ నిర్మాణం చేపట్ట వద్దంటూ ఏపీ హైకోర్టు ఇటీవల మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ హైకోర్టు ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్‌పై నేడు సుప్రీం కోర్టు జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ అంశంపై ధర్మాసనం స్పందిస్తూ ఆర్-5 జోన్ వ్యవహారానికి రాజధాని అంశానికి సంబంధం ఉందా? అని ప్రశ్నించింది. దీనిపై ఏపీ ప్రభుత్వం తరపున్యాయవాది అభిషేక్ సంఘ్వీ వాదనల వినిపించారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ళ నిర్మాణం కోసమే ప్రభుత్వం ఆ ప్రాజెక్టు చేపట్టింది. పట్టాల పంపిణీ చేసి ఇళ్ళ నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం సంకల్పించింది., దీనిపై హైకోర్టు స్టే ఇచ్చిందని సుప్రీంకోర్టు ధర్మాసనానికి వివరించారు. ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలు విన్న ధర్మాసనం స్పందిస్తూ జస్టిస్ జోసెప్ ఉత్తర్వులు తరువాతే హైకోర్టు విచారణ జరిపింది, విచారించాల్సిన అంశాలు చాలా ఉన్నందున తదుపరి విచారణ చేపడతామని జస్టిస్ సంజీవ్ ఖన్నా తెలిపారు.

ఈ మేరకు ప్రతివాదులకు నోటీసులను ధర్మాసనం జారీ చేసింది. ఇందుకు మూడు వారాల్లో సమాధానం చెప్పాలని ఆదేశించింది. ప్రతివాదుల కౌంటరు దాఖలు చేసిన తరువాత మరో మూడు వారాల్లో రిజాయిండర్ పిటిషన్ దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశించింది. తదుపరి విచారణను నవంబర్‌లో చేపడతామని స్పష్టం చేసింది.

## 'హోదా'పై మోసం చేసిన జగన్

### దాని కోసం పోరాడింది టిడిపియే..

### మండలి విపక్షనేత యనమల



**అమరావతి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** వైసిపి అధికారంలోకి వస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తీసుకువస్తామని నాడు నమ్మబలికిన జగన్‌రెడ్డి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను దారుషంగా వంచించారని టిడిపి సీనియర్ నేత, శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు అన్నారు. హోదా విషయంలో గత ప్రభుత్వంపై నెపం వేస్తూ సజ్జల ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. ప్రత్యేక హోదాపై రాజీపడేది లేదని ఆనాడే టిడిపి అధినేత చంద్రబాబు స్పష్టంగా చెప్పటం జరిగింద న్నారు. ప్రత్యేక హో దా ఇవ్వాలని, విభజన హామీలు నెరవేర్చాలని కేంద్రాన్ని పలుమార్లు డిమాండ్ చేయటం జరిగిందన్నారు. అయితే ఆనాటి కేంద్రప్రభుత్వం హోదా ముగిసిన అధ్యాయమని, 14వ ఆర్థిక సంఘం ఇకపై ఏ రాష్ట్రానికీ ప్రత్యేక హోదావద్దని చెప్పిందన్నారు. దీంతో ఏపికి హోదాతో సమానమైనవన్నీ ఇస్తా మంటూ నాటికేంద్ర పెద్దలుప్రత్యేక ఆర్థికసాయం ప్రకటించారని అన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో రగులుతున్న 'పోలవరం'

### ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సిపిఐ భారీ ర్యాలీ

### ముంపు గ్రామాలకు మెరుగైన ప్యాకేజి కోసం డిమాండ్



ఛత్తీస్‌గఢ్‌లో పోలవరం వ్యతిరేక ర్యాలీ దృశ్యం

**చింతూరు , సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** పోలవరం ముంపు సమస్య మరోసారి ఛత్తీస్‌ఘడ్‌లో రగులుకుంటుంది. పోలవరం ప్రాజెక్టునిర్మాణం వల్ల ముంపునకు గురయ్యే గ్రామాలకు ఎగువ ప్రాంతాల్లో పునరావాసం కల్పించటంతో పాటు మెరుగైన ప్యాకేజి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో 500 వాహనాలతో సుకుమా జిల్లా కేంద్రం నుండి ఎపి సరిహద్దులను ఆనుకోని ఉన్న కుంట వరకు ఈ ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. సిపిఐఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర అధ్యక్షుడు , మాజీ యంయల్ఎ మనీష్‌కుంజాం, రామ సోడిలు ఈర్యాలీకి నేతృత్వం వహించారు. పాత సర్వేల ప్రకారమే పోలవరంప్రాజెక్టు నిర్మాణంతో శబరి ఎగపోటుకారణంగా ఎపి సరిహద్దులను ఆనుకొని ఉన్న ఛతీస్‌గఢ్ ≫2



శుక్రవారం ముంబయిలో జరిగిన ఇండియా కూటమి సమావేశంలో రాహుల్, సోనియా, స్టాలిన్ తదితరులు

# బిజెపి ఓటమి తథ్యం: రాహుల్

**ముంబయి, సెప్టెంబరు 1:** దేశంలోముందస్తు ఎన్నికలు వస్తాయన్న ఊహాగానాల నేపథ్యంలో రెండురోజులపాటు ముంబయిలో కొనసాగిన ఇండియా కూటమి భేటీ విజయవంతం అయిందని 28 పార్టీలనేతలు చెపుతున్నారు. ఈకూటమి సమావేశంతర్వాత ఎఐసిసినేత రాహుల్‌గాంధీ మాట్లాడుతూ రానున్నఎన్నికల్లో ఇండియా కూటమి గెలుపు తథ్యమని, కర్ణాటకలో ఏంజరిగిందో తెలిసిందేనని, అదే తీరున తెలంగాణ, ఎంపి, రాజస్తాన్, ఛత్తీస్‌ఘర్‌లలో కూడా కొనసాగుతుందని రాహుల్ వెల్లడించారు. మహారాష్ట్ర కాంగ్రెస్ ఎక్కడా చీలిపోలేదని, పార్టీ సిద్ధాంతాల పునాదులపై ఏర్పడిందని గాంధీ పేర్కొన్నారు. లోకసభ ఎన్నికల్లో ఇండియా కూటమి బిజెపిని కచ్చితంగా ఓడిస్తుందని రాహుల్ స్పష్టంచేసారు. దేశంలోప్రజలు కాంగ్రెస్‌కు బలంలేదని కొన్ని వర్గాలుపేర్కొన్నాయని, అయితే కర్ణాటకలో బిజెపిని ఓడించింది ఎవరని ఆయన ప్రశ్నించారు. మహారాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయంలో కార్యకర్తలనుద్దేశించిమాట్లాడారు. ముంబయిలోని తిలక్ భవన్‌లో జరిగిన భేటీలో రాహుల్‌మాట్లాడుతూ దేశంలోని అత్యంతపురాతన రాజకీయ పార్టీపట్ల ప్రధాని మోడీ, ఆర్ఎస్ఎస్‌లకు భయం పట్టుకుందన్నారు. శివసేన, ఎన్సీపీ రెండూ కూడా కాంగ్రెస్ మిత్రపక్షాలేనని, గడచిన ఏడాదిలో ఈ రెండుపార్టీల్లో చీలికలు వచ్చిన భయపడాల్సింది లేదని, ఆపార్టీల్లోని కొందరు ఎమ్మెల్యేలు బిజెపితో చేతులు కలిపారని ఆయనఆరోపించారు. మహారాష్ట్రలో బిజెపి తుడిచిపెట్టుకు పోతుందని, ఆరాష్ట్రంనుంచి 48 మంది ఎంపిలను ఈసారి ఇండియా కూటమి గెలుచుకుంటుందని అన్నారు.




# కౌలు రైతులకు చేయూత

≫ సబ్సిడీకి సంబంధించి మొన్న వర్షాల వల్లగోదావరికి భారీ వరదలు వచ్చాయన్నారు. ఈ సీజన్ ముగిసేలోపుగానే 4,879 హెక్టార్లల్లో రకరకాల పంటలు ఆగస్టులోపు నష్టపోయిన 11,373 మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీగా ఈ రోజు రూ.11కోట్లు వాళ్ళ చేతిలో కరెక్టుగా సమయానికి పెట్టడం జరుగుతుందన్నారు. ఈ గొప్ప కార్యక్రమం ద్వారా రూ.1,977 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తూ రైతు నష్టపోకుండా చేయిపట్టుకొని నడిపించే కార్యక్రమం చేసామన్నారు. దాంతో పాటు ఇప్పటికే రూ.38కోట్లు ఫ్లడ్ రిలీఫ్‌లో భాగంగా వాళ్ళందరికీ సాయం చేసామన్నారు. వరద వల్ల నష్టపోయిన రైతన్నలకు నారుమడులు, నాట్లు వేసిన పొలాల రైతులందరికీ వెనువెంటనే వారిని ఆదుకుంటున్నామన్నారు. పంటలు వేసుకోవడంకు 80శాతం రాయితీతో వరి విత్తనాలు ఆర్బీకేల ద్వారా ఇప్పటికే సరఫరా చేసి తోడుగా నిలబడగలిగామన్నారు. సహకార రంగంలో గొప్ప మార్పు తెస్తూ అమూల్‌ను తీసుకొచ్చామన్నారు. ఏకంగా 8సార్లు అమూల్ వచ్చిన తరువాత రేటు పెరిగిందన్నారు. కేవలం ఈ నాలుగు సంవత్సరాలు మనందరి ప్రభుత్వంలో జరిగిన మార్పులకు ఇదొక తార్కాణం అన్నారు. ఈ రోజు చేస్తున్నవి కూడా అందులో భాగంగా కొనసాగిస్తున్నామన్నారు. రైతులకు మంచి జరగాలని మనసారా కోరుకుంటూ మంచి చేస్తున్న ప్రభుత్వానికి దేవుడి చల్లని దీవెనలు, ప్రజలు చల్లని ఆశీస్సులు ఎల్లకాలం ఉండాలని మనసారా ఆకాంక్షిస్తూ బటన్ నొక్కే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. ప్రభుత్వానికి దేవుడి చల్లని దీవెనలు, ప్రజల చల్లని ఆశీస్సులు ఎల్లకాలం ఉండాలని మనసారా ఆకాంక్షిస్తున్నట్లు సీఎం జగన్ అన్నారు. వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు, పశుసంవర్ధక శాఖా మంత్రి సిదిరి అప్పలరాజు, ఏపి అగ్రికల్చరల్ మిషన్ వైస్ ఛైర్మన్ ఎంవిఎస్ నాగిరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస జవహర్‌రెడ్డి తదితర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమీక్షకు అనుసరణగా వర్షాభావ పరిస్థితులు, కంటిన్జెన్సీ ప్రణాళికపై సీఎం సమీక్షను నిర్వహించి పలు సూచనలను చేసారు.

# ఉమ్మడిగా పోటీ

≫ అంగీకరించారు. ఈనెలాఖరు అంటే 30వతేదీనాటికి సీట్ల పంపకం పూర్తికావాలని నిర్ణయించారు. అలాగే ఇండియాపేరిట రాష్ట్రాల్లో ర్యాలీలు, బహిరంగ సభలుకూడా ప్రారంభించాలని తీర్మానించారు. ఉమ్మడిగానే ఐడియాపేరిట లోకసభ ఎన్నికల్లో పోటీచేసేందుకు ఏకగ్రీవంగా అంగీకారం కుదిరింది. అయితే రాష్ట్రాల వారీగా సీట్లపంపకంపై సమన్వయకమిటీ పర్యవేక్షణచేస్తుందని పెద్దలు ప్రకటించారు. అందరిమధ్య ఏకాభిప్రాయంకుదిరిందని, ఇపుడు ఇండియా బ్లాక్‌ను చూస్తుంటే బిజెపి, ఎన్డీయేలకు వణుకుపుడుతోందని పార్టీనేతలు పలువురు సమావేశం తర్వాత వెల్లడించారు. ఇండియా కూటమి తరపున ఈ సారి ఎన్నికల ప్రచారం జుడేగా భారత్, జీతేగా ఇండియా అన్న సందేశంతో ఉండాలనినిర్ణయించారు. అన్ని ప్రాంతీయ భాషల్లోకూడా ఈ ప్రచారంజోరుగా నిర్వహించాలని ఇండియా కూటమి నిర్ణయించింది. ప్రస్తుతంఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎక్కడా నేలపై నడవడంలేదని, వాళ్లు మాత్రం మనల్ని ఘమండియా అంటే అహంకార కూటమి అని చెపుతున్నారని ఎన్సీపీ నేత శరద్‌పవార్ విమర్శించారు. పాట్నా, బెంగళూరు సమావేశాల అనంతరం ముంబయిలోజరిగిన మూడో సమావేశం కీలక అజెండాతో ముగిసింది. సీట్ల పంపకం, ఉమ్మడి పోటీ, ఉమ్మడిగానే ఇండియా బ్యానర్‌పై ర్యాలీలు, బహిరంగసభలు నిర్వహించేందుకు నిర్ణయించింది. ఇండియా బ్లాక్ లోగో, జెండాలపైనా ఏకాభిప్రాయానికి రాలేదు. ఇండియా కూటమిగుర్తును కూడా సాధించే దిశగా కూటమి నేతల్లో అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి.

**కులగణనకు మమత వ్యతిరేకత:** రాజకీయ తీర్మానాల్లో కులగణనను పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యతిరేకించారు. బీహార్‌లోని అధికారంలోఉన్న జనతాదళ్‌యునైటెడ్; ఆర్జేడీ, ఉత్తర్‌ప్రదేశ్‌నుంచి సమాజ్‌వాదిపార్టీలు కులగణన నిర్వహణకు చేసిన రాజకీయ తీర్మానానికి మద్దతుపలికారు. కాగా బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మాత్రం వ్యతిరేకించారు. అదేవిధంగా వననేషన్, వన్ ఎలక్షన్‌ను కూడాఇండియా కూటమి తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ అజెండానేపథ్యంలోనే 18 నుంచి 22వ తేదీవరకూ ఐదురోజుల ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తోందని విమర్శించారు. ఇండియా బ్లాక్ క్షేత్రంలో కావడంపై బిజెపికి వణుకుపుడుతోందని అందువల్లనే ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి వన్‌ఎలక్షన్ బిల్లును ఆమోదించేసుకోవాలనిచూస్తోందని భ్లాకనేతలు పేర్కొన్నారు. సీట్ల పంపకంపై ఏర్పాటుచేసిన 13 మంది సభ్యులతోకూడిన సమన్వయకమిటీతోపాటు మరో నాలుగు కమిటీలను ఏర్పాటుచేసేందుకు ఇండియా బ్లాక్ నిర్ణయించింది. ముందుచూపుతోపరంగా కూటమిని మరింత క్షేత్రంతమైన దిశగా నడిపించేందుకు వ్యూహాలు రూపొందించారు. రెండు పర్యాయాలు భేటీ అనంతరం ముంబయి భేటీకి 28 పార్టీలనుంచి మొత్తం 60మందికిపైగా నాయ కులు హాజరయ్యారు. కాంగ్రెస్‌పార్టీనుంచి సోనియాగాంధీ, రాహుల్, ఖర్గేలతోపాటు కెసి వేణుగోపాల్, ఆర్జేడి నుంచి తేజస్వి యాదవ్, లాలూప్రసాద్‌యాదవ్; డిఎంకెనుంచి ఎంకె స్టాలిన్, ఎన్సీపీనుంచి శరద్‌పవార్; సుప్రియా సూలే, ఎన్సీనుంచి ఫరూక్ అబ్దుల్లా, ఆప్‌నుంచి అరవింద్‌కేజ్రీవాల్, పిడిపినుంచి మెహబూబా ముఫ్తీ, శివసేననుంచి ఉద్ధవ్‌థాకరే, జెడియునుంచి నితీష్‌కుమార్, బెంగాల్ సిఎంమమతా బెనర్జీ, సిపిఎంనుంచి సీతారామ్ ఏచూరి, సిపిఐనుంచి డి.రాజా, సమాజ్‌వాదిపార్టీనుంచి అఖిలేష్‌యాదవ్ వంటి కీలక నాయకులందరూ పాల్గొన్నారు.

# వన్ ఎలక్షన్

≫ పతి కోవింద్ అధ్యక్షతన కమిటీని కూడాప్రకటించారు. లోకసభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడంవల్లనంతో ఖర్చు ఆదా అవుతుందని ప్రధానిమోడీ అనేక సందర్భాల్లో చెప్తూనే వచ్చారు. బిజెపి, ప్రధానిమోడీ కూడా అనేక సందర్భాల్లో ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ వచ్చారు. పార్టీ మేనిఫెస్టోలో కూడా చేర్చారు. 2014 లోకసభ ఎన్నికల్లో అజెండాలో కూడాచేర్చారు. అయితే ఇపుడు కొత్తగా మాజీ రాష్ట్రపతి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కమిటీ వననేషన్ వన్ ఎలక్షన్ బిల్లును తీసుకువచ్చే సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తుంది. పార్లమెంటరీ స్థాయీ సంఘం, లాక మిషన్, నీతి ఆయోగ్ సంస్థలు అంతకుముందే ఈ బిల్లునుపరిశీలించాయి. తమతమ నివేదికలను కూడా కేంద్రానికి అందచేసాయి. బహుశా ఇందు కోసమే కేంద్రం ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఐదురోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఐదు రాష్ట్రాలకు ఎన్నికలు జరగనున్నాయి. వీటన్నింటికీ నవంబరు చివరినాటికే ప్రకటించాల్సి ఉంది. వచ్చే ఏడాది మేనాటికి లోక్‌సభ పదవీకాలం కూడా పూర్తవుతుంది. ఈలోపు ఐదు రాష్ట్రాల ఎన్నికలతోపాటు లోక్‌సభ ఎన్నికలు కూడా ఏకకాలంలో నిర్వహించేందుకు వీలుగానే ఈ బిల్లు ఇపుడు హడావిడిగా తీసుకు వస్తున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి 1967 వరకూ లోక్‌సభ, అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు జరిగాయి. 1968, 1969 సంవత్సరాల్లో కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు ముందస్తుగానే రద్దయ్యాయి. 1970లో లోక్‌సభను కూడా రద్దుచేసారు. దీనితో ఎన్నికల షెడ్యూలులో అనుకోని మార్పులు వచ్చాయి. లోక్‌సభ, అసెంబ్లీల ఎన్నికలు కూడా వేరువేరుగా నిర్వహించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎన్డీయే ప్రభుత్వం, ప్రత్యేకించి బిజెపి ఈ ఏకకాలంలో ఎన్నికలకు మద్దతిస్తోంది. మోడీ 2020 నవంబరులో ఎన్నికల సంఘం అధికారుల సమావేశంలోనే ఈ ప్రతిపాదనను ప్రకటించారు. భారత్‌లో ప్రతినెలా ఎన్నికలు జరుగుతూన్నాయని, దీనివల్ల అభివృద్ధికి ఆటంకం కలుగుతోందని, అందువల్ల ప్రభుత్వ ధనం కూడా వృధా అవుతోందని, ఏకకాలంలో ఎన్నికలు ఎందుకు నిర్వహించకూడదని అనాడుప్రశ్నించారు. అయితే మోడీప్రతిపాదిస్తున్న ఈ వననేషన్ వన్ ఎలక్షన్‌ను ఇండియా కూటమి తీవ్రంగా వ్యతిరేకించింది. తాము స్వేచ్ఛగా నిష్పాక్షిక ఎన్నికలు డిమాండ్ చేస్తున్నామని, ఇప్పటికే భారత ఒక్కటేనని ఈ దని, ఎవ్వరూ ప్రశ్నించలేరని, ప్రస్తుత ఎన్డీయేప్రతిపాదన నిష్పాక్షిక ఎన్నికల డిమాండ్‌ను పక్కదారి పట్టించేదేనని ఆరోపించింది. సమాజ్‌వాదిపార్టీ నాయకుడు ఎంపి రామ్‌గోపాల్‌యాదవ్ మాట్లాడుతూ ఈప్రతిపాదన గతంలోకూడా వచ్చిందని, ఈ అంశంపై సమగ్ర చర్చలు జరగాలని సూచించారు. ఐదురోజుల సమావేశాల్లో కేవలం రబ్బర్ స్టాంప్ నిర్ణయాలే ఉంటాయని, ఇది ఎంతయినా తప్పుడు విధానమేనని అన్నారు.

# రోదసిలోకి నేడే ఆదిత్య ఎల్-1

≫ అదే చోటు నుంచి సూర్యయాన్ ప్రయోగిస్తున్నారు. ఈ అంతరిక్ష యాత్ర మొదటిదశలో ఏకంగా 125 రోజులపాటు జరుగుతుందని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ప్రయోగానికి ముందు ప్రకటించారు. సూర్యుడికి, భూమికి మధ్యనున్న ఐదు లాగ్రాంజ్ పాయింట్లలో ఎల్1ను ఇస్రో ఎంచుకుంది. భూమికి ఏకంగా 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఎల్1 పాయింట్ ఉంటుంది. అక్కడి నుంచి సూర్యగోళం కొన్ని కోట్ల కిలోమీటర్ల దూరం ఉంటుంది. అయితే ఎల్1 పాయింట్‌లో ఆదిత్య ఎల్1 ఉపగ్రహం క్షేమంగా చేరినట్లయితే అక్కడి నుంచి సూర్య పరిశోధనలకు సాధ్యమవుతుంది. శాస్త్రవేత్తలు ఈ పాయింట్‌నే ఎందుకు ఎన్నుకున్నారంటే సరిగ్గా అక్కడి కక్ష్యలో తిరిగే మన ఉపగ్రహం ఇటు భూమికి గాని, అటు సూర్యుడికిగాని గురుత్వాకర్షణ శక్తి కోల్పోతుంది. ఈ కారణంగా ఎక్కువ రోజులు అదే ప్రాంతంలో ఉండి సూర్యుడి గుట్టురట్టు చేస్తుంది. ఈ ఆదిత్య ఎల్1 ఉపగ్రహంలో ఏడు అత్యంత శక్తివంతమైన పేలోడ్స్‌ను అమర్చారు.

**కొంచెం దూరం దాటితే...** లాగ్రాంజ్ పాయింట్ ఎల్1ను దాటి కొంచెం దూరం సూర్యుడి వైపు ఆదిత్య ఎల్1 ఉపగ్రహం దూసుకెళితే అనర్థం తప్పదు. శాస్త్రవేత్తలు దీన్ని ముందుగానేఊహించారు. సూర్యుడికి దగ్గరగా వెళుతుంటే గురుత్వాకర్షణ శక్తి పెరిగి మరికొంతదూరం ఆ ఉపగ్రహం మళ్లినట్లయితే అక్కడ ఉన్న వేడికి తట్టుకోలేక ఉపగ్రహం కాలిపోతుంది. ఈ కారణాల చేత కేవలం ఎంచుకున్న ప్రదేశంలో ఈ ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టాల్సి ఉంది. శనివారం పిఎస్ఎల్‌వి సి-57 రాకెట్ అంతరిక్షంలో నిర్దేశించిన కక్ష్యకు 1475 కిలోల బరువుఉన్న ఆదిత్య ఎల్1ను ప్రవేశపెడుతుంది. ఆ తర్వాత మొన్నటి చంద్రయాన్-3 ప్రయోగంలాగే మొదట భూకక్ష్యలో ఈ ఉపగ్రహాన్ని సక్రమమైన మార్గంలో మళ్లిస్తారు. భూకేంద్రాల నుంచి ఎన్ని రైజింగ్ ఆపరేషన్లు జరుగుతాయని ఇస్రోఛైర్మన్ సోమనాథ్‌నుప్రశ్నిస్తే అంతరిక్షంలో చేరిన తర్వాత వాటిసంఖ్య ప్రకటిస్తామన్నారు.

**ఏడు ఉపకరణాలతో ఎంతో మేలు:** ఆదిత్య ఎల్1లో పొందుపరిచిన ఏడు పేలోడ్లు ఎంతో ముఖ్యమైనవి. వీటిలో నాలుగు రిమోట్ సెన్సింగ్ పేలోడ్లు కాగా, మూడు ఇన్‌సైడ్‌టు పేలోడ్లు ఉన్నాయి. వీటిని నాలుగు ఒకచోట, మూడు ఒకచోట అమరిక చేసి పిఎస్ఎల్‌వి సి-57 రాకెట్‌లోని శీర్షభాగంలో హీట్‌షీల్డ్ మధ్య అమర్చారు. ఇందులో రెండుఉపకరణాలు సూర్యుడి ఉపరితలాన్ని, అక్కడి నుంచి వస్తున్న కాంతి ఉష్ణోగ్రతలను లెక్కిస్తాయి. మరో రెండు పేలోడ్లు సూర్యుడి నిర్మాణం, రసాయనాలు, పరమాణువులు వంటివి గుర్తించి భూకేంద్రాలకు అప్పగిస్తాయి. ఇంకో రెండు పేలోడ్లు సోలార్ విండ్స్ సమాచారం అందిస్తాయి. చివరిది మాగ్నటిక్ ఫీల్డ్ సమాచారం ఇస్తుంది. ప్రస్తుతం చంద్రయాన్-3లోని ప్రజ్ఞాన్ రోవర్, విక్రమ్ ల్యాండర్‌లు కూడా చంద్రుడి రహస్యాలను శోధించి భూకేంద్రాలకు పంపించినట్లే ఆదిత్య ఎల్1 అదే విధంగా సూర్యుడి రహస్యాలను భూకేంద్రాలకు పంపిస్తుంది. **400 కోట్ల వ్యయం** ఇస్రో అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆదిత్య ఎల్1 ప్రయోగానికి రూ.400 కోట్లు వెచ్చించినట్లు తెలుస్తోంది. **మొదలైన కౌంట్‌డౌన్**: శ్రీహరికోటలో పిఎస్ఎల్‌వి సి-57 రాకెట్ ప్రయోగానికి సంబంధించి శుక్రవారం మధ్యాహ్నం 12.10 గంటలకు కౌంట్‌డౌన్ మొదలైంది. 23గంటల 40 నిమిషాల పాటు జరిగే ఈ కౌంట్‌డౌన్‌లో రాకెట్‌లోని రెండు ద్రవ ఇంధన దశలను నింపుతారు. అనంతరం ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వంటి సాంకేతిక సౌకర్యాలను పరిశీలించి రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ చంద్రయాన్-3 తెచ్చిన పరిశీలించి రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తారు. ఆయనకు ఇప్పటికే షార్‌లోని శాస్త్రవేత్తలు, అధికారులు, సమీపంలోని సూళ్లూరుపేట ప్రజలు కూడా ఘనంగా స్వాగతం పలికారు.

# వివేకా హత్య కేసు.. సిబిఐ కోర్టుకు హాజరైన అవినాష్ రెడ్డి

## తదుపరి విచారణ 22వ తేదీకి వాయిదా

**హైదరాబాద్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి శుక్రవారం నాడు నాంపల్లిలోని సిబిఐ కోర్టుకు హాజరయ్యారు. వివేకా హత్య కేసు విచారణ సందర్భంగా అవినాష్ రెడ్డితో పాటు ఇదే కేసులో నిందితులుగా వుండి చంచల్‌గూడ జైల్లో రిమాం డులో వున్న వై.ఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి, ఉదయ్ శంకర్ రెడ్డి ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, ఉదయ్‌కుమార్ రెడ్డిలను పోలీసులు భద్రత మధ్య కోర్టు లో హాజరు పరిచారు. దీనిపై విచారణ జరిపిన సిబిఐ కోర్టు న్యాయమూర్తి ఈ కేసు తదుపరి విచారణను ఈ నెల 22వ తేదీకి వాయిదా వేశారు. కాగా ఈ కేసులో అ వినాష్ రెడ్డి కోర్టుకు హాజరుకావడం ఇదిరెండవసారి కావడం గమనార్హం.

## SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:01/09/23

DAY - SINGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 921212
2nd Prize Rs.7000/- 95473
3rd Prize Rs.3500/-
23915 32549 41728 55512 62235
65272 66030 75575 86620 90086
4th Prize Rs.200/-
1316 4154 6097 6713 7017 7280 8000
9200 9310 9360
5th Prize Rs.100/-
0401 2609 3333 3902 5339 5357 9111
9355 9628 9676
6th Prize Rs.50/-
0042 1126 2974 4352 5338 7114 8744
0215 1329 2995 4360 5360 7391 8747
0257 1858 3060 4422 5381 7486 8799
0291 1885 3109 4437 5541 7533 8843
0383 1886 3133 4542 5599 7915 9213
0427 2021 3214 4581 5956 7940 9221
0443 2324 3345 4762 6000 8032 9313
0518 2397 3391 4803 6197 8093 9530
0550 2454 3435 4936 6433 8247 9680
0576 2469 3473 4989 6561 8263 9892
0654 2505 3491 5173 6585 8321
0679 2617 3690 5213 6652 8342
0824 2734 4045 5220 6665 8545
0828 2853 4151 5275 6690 8649
1006 2962 4330 5310 6694 8664

DAY - KUIL SERIES Dr No:202
1st Prize Rs.100000/- 193120
2nd Prize Rs.7000/- 40284
3rd Prize Rs.3500/-
01478 06705 27624 39043 40136
41762 50802 60844 90839 92791
4th Prize Rs.200/-
0118 1227 2379 2431 4906 5564 5765
7169 7998 9728
5th Prize Rs.100/-
0204 0809 1365 2188 2541 4548 4875
7816 8303 9139
6th Prize Rs.50/-
0130 1647 3590 4989 5901 8179 8999
0258 1706 3733 5047 6158 8275 9010
0540 1946 3931 5125 6383 8289 9035
0547 2038 3937 5149 6553 8312 9040
0567 2177 3938 5176 6689 8360 9160
0662 2276 4024 5225 6724 8400 9282
0687 2702 4229 5227 6878 8420 9348
0698 2891 4276 5264 7260 8637 9398
0716 2968 4613 5292 7429 8788 9453
0726 3003 4638 5318 7466 8804 9921
0979 3153 4666 5608 7488 8841
1173 3375 4678 5671 7625 8880
1356 3458 4933 5741 7656 8891
1532 3521 4955 5838 7765 8938
1571 3563 4959 5900 7838 8959

## ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:01/09/23

DAY - ROSA SERIES Dr No:202
1st Prize Rs.100000/- 413830
2nd Prize Rs.7000/- 04916
3rd Prize Rs.3500/-
02497 04812 17380 25734 38262
38334 39228 60148 64369 92385
4th Prize Rs.200/-
0355 0400 0936 3337 3462 4250 4508
4561 4598 7123
5th Prize Rs.100/-
0198 0916 1741 1985 2808 2877 3581
5017 5344 7680
6th Prize Rs.50/-
0030 1040 2699 4473 5802 7652 9296
0213 1128 2803 4480 5934 7743 9344
0240 1149 2812 4516 5995 7824 9491
0275 1219 2903 4555 6113 8025 9507
0307 1319 3120 4579 6359 8181 9563
0347 1382 3306 4731 6549 8216 9653
0420 1418 3563 4803 6660 8312 9911
0514 1633 3707 4875 6771 8370 9942
0542 1769 3726 5221 6959 8446 9968
0646 1996 3877 5264 7110 8694 9995
0698 1999 3882 5314 7134 8777
0734 2238 3935 5558 7159 8823
0839 2334 4030 5672 7429 8978
0889 2389 4041 5673 7431 9009
0991 2467 4256 5700 7622 9079

DAY - DEAR SERIES Dr No:202
1st Prize Rs.100000/- 533760
2nd Prize Rs.7000/- 60833
3rd Prize Rs.3500/-
02405 12533 26481 35110 44797
50597 56394 61035 77344 99001
4th Prize Rs.200/-
0424 2194 2218 3931 5241 5418 5866
6861 8374 9067
5th Prize Rs.100/-
0304 1558 4175 4990 5042 5063 5424
5541 7078 7741
6th Prize Rs.50/-
0095 1803 3323 4454 6014 7210 9000
0237 2024 3469 4465 6029 7258 9118
0356 2084 3527 4506 6033 7524 9164
0451 2095 3579 4549 6040 8049 9570
0811 2362 3590 4849 6137 8050 9601
0851 2460 3637 4854 6218 8164 9613
0905 2482 3731 4858 6229 8190 9657
0918 2536 3786 5141 6247 8225 9857
0945 2586 3834 5153 6297 8294 9863
1012 2672 4014 5367 6500 8439 9905
1107 2775 4081 5434 6506 8443
1343 2928 4109 5718 6509 8602
1468 3023 4110 5774 6703 8607
1546 3118 4201 5862 6728 8630
1690 3175 4447 5878 7201 8976

## THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:01/09/23

DAY - THANGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 372903
2nd Prize Rs.7000/- 03508
3rd Prize Rs.3500/-
03151 32126 46778 48970 49459
58064 75065 75659 85130 90524
4th Prize Rs.200/-
0904 1476 2694 3913 3991 4241 6025
6496 7508 7927
5th Prize Rs.100/-
0243 1328 1505 1883 2304 3075 4337
5897 7004 8339
6th Prize Rs.50/-
0011 1621 3246 4492 6423 7839 9221
0331 1656 3251 4699 6513 8028 9290
0431 1746 3292 4885 6654 8121 9539
0553 1853 3397 5187 6719 8227 9637
0602 1857 3420 5340 6871 8231 9712
0816 1918 3422 5478 6897 8238 9714
0883 2275 3443 5593 6948 8329 9728
0966 2318 3615 5746 7214 8337 9771
1104 2325 3736 5773 7220 8426 9975
1130 2404 3909 5781 7373 8427 9992
1242 2729 4038 5823 7421 8751
1258 3029 4144 5840 7457 8762
1275 3093 4177 5997 7459 8847
1443 3135 4253 6403 7484 8911
1608 3164 4406 6404 7783 9211

DAY - VAIRAM SERIES Dr No:61
1st Prize Rs.50000/- 187984
2nd Prize Rs.7000/- 48646
3rd Prize Rs.3500/-
00964 22972 27060 50213 55725
59335 61263 89438 99703 99735
4th Prize Rs.200/-
0810 0875 1053 2660 4037 4971 8173
8278 9706 9729
5th Prize Rs.100/-
1293 1549 1687 1832 3057 3623 5147
6355 6406 7677
6th Prize Rs.50/-
0015 1670 3162 4637 6299 7884 9007
0062 2051 3186 4641 6362 7951 9123
0106 2067 3202 4687 6637 7961 9126
0170 2322 3374 5007 6659 8189 9133
0258 2348 3447 5112 6874 8197 9137
0320 2415 3860 5532 6997 8236 9140
0339 2461 4028 5690 7269 8245 9255
0772 2467 4094 5801 7382 8285 9290
0895 2745 4128 5849 7604 8317 9779
0920 2914 4213 5870 7680 8326 9915
1018 3056 4297 6017 7715 8358
1054 3060 4408 6036 7784 8503
1220 3065 4431 6099 7849 8693
1327 3131 4434 6176 7852 8842
1402 3145 4564 6269 7879 8937

## NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:01/09/23

DAY - NALLANERAM SERIES Dr No:202
1st Prize Rs.50000/- 497122
2nd Prize Rs.7000/- 35019
3rd Prize Rs.3500/-
07251 09269 33258 55572 60705
62855 72570 72975 86871 99483
4th Prize Rs.200/-
2337 2764 3094 3307 4314 5623 6336
7181 7300 9887
5th Prize Rs.100/-
0056 3024 3633 3634 4147 5148 7221
7413 8661 9169
6th Prize Rs.50/-
0231 1688 2732 4001 6655 7472 9119
0504 1721 2853 4560 6758 7522 9188
0506 1759 2886 4774 6827 7576 9201
0646 1851 2896 4821 6858 7618 9275
0740 1995 3072 4822 6931 7928 9332
0766 2120 3080 4830 6940 7992 9431
0891 2203 3151 5171 6957 8049 9450
0935 2243 3153 5209 7023 8193 9530
0962 2319 3199 5345 7099 8266 9594
0982 2321 3374 5856 7103 8285 9673
1177 2358 3592 5876 7332 8343
1407 2429 3787 6024 7359 8568
1454 2474 3898 6300 7423 8668
1534 2692 3923 6345 7463 8763
1537 2718 3941 6596 7470 9058

DAY - MANI SERIES Dr No:61
1st Prize Rs.50000/- 546437
2nd Prize Rs.7000/- 76120
3rd Prize Rs.3500/-
14391 30869 31174 34384 40320
40412 57252 65794 90491 98784
4th Prize Rs.200/-
0106 1018 1386 1541 1690 3662 5146
5402 6164 6199
5th Prize Rs.100/-
0103 0329 0677 3120 3227 5993 6045
8821 9114 9917
6th Prize Rs.50/-
0023 1057 2440 4056 5572 7838 9006
0040 1086 2568 4063 5581 7855 9064
0057 1131 2592 4134 5709 7904 9210
0059 1375 2654 4139 5813 7935 9214
0312 1411 2815 4246 5952 7974 9248
0336 1563 2847 4437 6269 8198 9383
0407 1655 2861 4473 6313 8534 9402
0422 2014 3480 4492 6339 8628 9844
0460 2047 3492 4521 6505 8638 9891
0536 2063 3630 4652 6546 8665 9980
0587 2144 3744 4704 6685 8767
0626 2248 3858 4961 6723 8811
0683 2262 3968 5011 7089 8879
0933 2266 3998 5556 7193 8881
0951 2316 4021 5566 7384 8996

## KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:01/09/23

DAY - KUMARAN SERIES Dr No:202
1st Prize Rs.50000/- 633529
2nd Prize Rs.7000/- 78612
3rd Prize Rs.3500/-
03303 04041 18095 37446 50575
53211 71888 75952 77654 91317
4th Prize Rs.200/-
0777 0919 2006 2638 2817 2868 5526
5593 6175 7841
5th Prize Rs.100/-
0590 2003 2770 3023 4920 5899 8839
9041 9900 9994
6th Prize Rs.50/-
0259 1898 3449 4411 5562 7259 8945
0433 1923 3460 4492 5684 7286 8959
0534 1991 3462 4515 5759 7307 9064
0627 2032 3482 4659 5894 7499 9132
0693 2310 3533 4731 6083 7563 9174
0751 2477 3542 4770 6208 7801 9636
0798 2626 3558 4784 6321 7976 9681
0851 2740 3563 4816 6396 8082 9718
1083 3069 3644 4983 6407 8092 9836
1112 3128 3656 5102 6434 8145 9999
1171 3214 3665 5149 6490 8287
1268 3218 3673 5302 6595 8423
1307 3318 3843 5314 6597 8520
1751 3388 4030 5348 6622 8629
1802 3448 4127 5455 6811 8870

DAY - VISHNU SERIES Dr No:202
1st Prize Rs.50000/- 582227
2nd Prize Rs.7000/- 85104
3rd Prize Rs.3500/-
18376 45023 49760 50566 63631
63925 77088 80782 84372 97921
4th Prize Rs.200/-
1367 1603 1638 4036 4346 5970 7184
9330 9460 9857
5th Prize Rs.100/-
0656 1201 2304 3868 4361 5243 5361
5404 7385 9257
6th Prize Rs.50/-
0022 1570 2662 4913 6661 7840 9046
0024 1697 3013 4960 6887 7895 9087
0134 1712 3181 4972 6899 7947 9090
0421 1815 3496 5078 6917 7975 9298
0432 1948 3532 5173 7051 8031 9315
0476 1956 3754 5257 7192 8172 9415
0530 1977 3885 5278 7229 8241 9490
0704 2039 3932 5299 7233 8336 9813
0853 2165 4020 5432 7297 8363 9944
1010 2194 4026 5550 7336 8593 9992
1102 2310 4193 5867 7376 8678
1189 2315 4477 5987 7401 8744
1380 2383 4709 6470 7477 8809
1455 2395 4759 6506 7546 8826
1502 2519 4872 6540 7661 8927

## SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:01/09/23

SWARNALAXMI SERIES Dr No:202
1st Prize Rs.50000/- 913116
2nd Prize Rs.7000/- 68342
3rd Prize Rs.3500/-
13600 24538 35217 35424 46716
57140 57910 68829 81440 92746
4th Prize Rs.200/-
1327 1741 1792 3436 6689 7745 7962
8827 9042 9843
5th Prize Rs.100/-
1346 1674 2891 4503 5276 5497 5987
8711 8844 9584
6th Prize Rs.50/-
0344 1532 3098 4511 6443 7516 8845
0524 1551 3133 4592 6452 7573 9117
0607 1679 3169 4687 6470 7714 9236
0633 1695 3173 4978 6542 7788 9284
0654 1858 3403 5072 6640 8065 9446
0669 1910 3423 5138 6711 8103 9499
0756 2181 3551 5290 6714 8128 9517
0833 2313 3576 5338 6813 8196 9544
0893 2337 3650 5361 6840 8202 9824
1203 2451 4023 5452 6901 8428 9898
1208 2705 4132 5794 6972 8468
1215 2757 4221 6183 6981 8642
1330 2842 4267 6291 7250 8675
1339 2919 4326 6358 7385 8745
1365 2977 4364 6395 7414 8749

DAY - LION SERIES Dr No:61
1st Prize Rs.50000/- 389744
2nd Prize Rs.7000/- 67608
3rd Prize Rs.3500/-
12145 23416 34741 45105 45488
56244 67120 78591 89275 91325
4th Prize Rs.200/-
0403 1307 3281 3405 3844 4511 5104
7284 8874 8889
5th Prize Rs.100/-
0344 0948 1598 5854 6304 6570 6930
7921 9452 9615
6th Prize Rs.50/-
0017 1156 2398 3781 5979 7897 9405
0090 1201 2555 3857 6064 8025 9438
0101 1216 2738 4025 6242 8027 9455
0217 1243 2777 4380 6250 8108 9516
0349 1264 2917 4519 6362 8254 9616
0355 1377 3067 4651 6376 8428 9644
0365 1435 3187 4891 6395 8560 9728
0368 1523 3253 4989 6439 8569 9900
0436 1609 3327 5181 6623 8573 9912
0550 1637 3345 5230 7081 8743 9979
0616 1685 3401 5281 7107 8929
0787 2030 3603 5299 7132 9055
0828 2127 3625 5685 7260 9057
0830 2205 3667 5686 7795 9208
1073 2338 3778 5954 7862 9350

# ఛత్తీస్‌గఢ్‌లో రగులుతున్న 'పోలవరం'

≫ లోని ఒకప్పటి బస్తర్ జిల్లా నేటి సుకుమా జిల్లా కుంట బ్లాక్ పరిధిలోని బెంజమ్‌గుండా, మెట్టగూడ, పెద్దకిసోలి, దొంద్ర, అసిరిగూడ, ఇంజారం, ఫందిగొండ, కుంట, వెంకటాపురం గ్రామాలకు ముంపుకు గురవుతాయని, వాటిలో నివశిస్తున్న 18510 మంది ముంపు భారీన పడతారని అప్పటి సర్వేల్లో తెల్చారు. కాని 22 వరదల తరువాత ఆ లెక్కలు కాకిలెక్కలు అని తేలటంతో పాటు లీడార్ సర్వేతో పోలవరం పెగ్‌మార్క్‌లో మార్పులు చోటుచేసుకున్నాయి. దాంతో ముంపు గ్రామాల సంఖ్య పెరిగింది. పోలవరం వద్ద మొదటి కాంటూరు స్థాయికి 41.15కి నీటిని నిలిపితే ముంపు గ్రామాల సంఖ్య పెరగవచ్చని తాజా అంచనాలు సూచిస్తున్నాయి. అయితే పోలవరం నిర్మాణం పై ఎపిలో నిర్వహించిన తాజా సర్వేలు, పత్రికా ప్రకటనలు ,ఆర్ అండ్ ఆర్ గ్రామ సభలు, భూసేకరణ వంటి కార్యక్రమాలు కాని, అటువంటి సర్వేలు కాని సరిహద్దులను ఆనుకొని ఉన్న ఛత్తీస్‌ఘడ్‌లోకాని, ఒరిస్సాలో కాని జరిగిన దాఖలాలు లేవు. దాంతో పోలవరం నిర్వాశితుల సమస్యలపై సమగ్ర సర్వే నిర్వహించాలని, ముంపు గ్రామాలను సర్వేచేసి పూర్తి స్థాయిలో పునరావాసం కల్పించాలని, మెరుగైన ప్యాకేజి ముంపు భాధితులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆ రాష్ట్ర సిపిఐ నాయకత్వం ర్యాలీకి పిలుపునిచ్చింది. దాంతో శుక్రవారం ముంపు గ్రామాల నుంచి భారీ ఎత్తున ద్విచక్రవాహనాలపై సుకుమా చేరుకోని అక్కడి నుండి 78కిలోమీటర్లల దూరంలో ఎపి సరిహద్దుల్లోని కుంట వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాలక ప్రభుత్వం తక్షణం సర్వేలు చేపట్టడంతో పాటు దీనిపై కీలకప్రటన చేయాలని ఛత్తీస్ఘడ్ ప్రభుత్వాన్ని నాయకులు డిమాండ్ చేశారు.

# మరో చిరుత

≫ పులి సంచరించడాన్ని సిబ్బంది ట్రాప్ సిసి కెమెరాలో గుర్తించారు. దీంతో ఈ ప్రాంతంలో ఇప్పటికే ఏర్పాటైన బోను వద్దఅటవీశాఖ సిబ్బంది మరిన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. ఇప్పటికే కాలినడక మార్గంలో చిరుతల సంచారంతో భక్తుల భద్రతకు టిటిడి అన్ని విధాలా భద్రతా చర్యలు తీసుకుంది. మధ్యాహ్నం తరువాత వందమంది భక్తులను గుంపుగా మెట్లమార్గంలో అనుమతించడం, సాయంత్రం 6గంటల నుంచి ఉదయం 6గంటల వరకు ద్విచక్రవాహనాలు నిషేధం, మధ్యాహ్నం తరువాత 12ఏళ్ళలోపు పిల్లలను, తల్లిదండ్రులను మెట్లమార్గంలో అనుమతించడంలేదు. అంతేగాక దివ్యదర్శనం టోకెన్ భక్తులు వాహనాల్లో తిరుమలకు చేరుకునేలా వీలుకల్పించారు. కాలినడకమార్గానికి సమీపంలోనే అటవీప్రాంతం ఉండటంతో చిరుతను పట్టుకునేందుకు ఏర్పాట్లు చేశామని, ఇందుకోసం కెమెరా ట్రాప్స్‌తో నిరంతరాయంగా పర్యవేక్షిస్తున్నట్లు సిపిఎఫ్ నాగేశ్వరరావు, డిఎఫ్ఓ సతీశ్‌రెడ్డి తెలిపారు.

# ఆస్తిలో హక్కు

≫ పిల్లలు చట్టబద్ధమైన వారసులేనని కోర్టు తెలిపింది. అందువల్ల హిందూ వారసత్వ చట్టం కింద హిందూ అవిభాజ్య కుటుంబంలో తల్లిదండ్రులకు వచ్చే పూర్వీకుల ఆస్తిలో ఈ పిల్లలు కూడా వాటా పొందేందుకు హక్కు ఉంటుందని స్పష్టం చేసింది. 2011 నుంచి పెండింగ్‌లో ఉన్న ఈ అభ్యర్థనపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివైచంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఇటీవల విచారణ జరిపింది. చెల్లుబాటు కాని లేదా రద్దు చేయదగ్గ వివాహాల నుంచి పుట్టిన పిల్లలకు తల్లిదండ్రుల ఆస్తిలో హక్కు ఉంటుందని నిబంధనలు స్పష్టంగా చెబుతున్నాయని ధర్మాసనం తెలిపింది. అయితే అలాంటి సంతతికి తల్లిదండ్రుల పూర్వీకుల ఆస్తిలో వాటా ఉండదంటూ గతంలో సుప్రీంకోర్టు వ్యక్తం చేసిన అభిప్రాయాలతో ఇప్పటి సిజెఐ ధర్మాసనం విభేదించింది. చెల్లుబాటు కాని లేదా రద్దు చేయదగ్గ వివాహాల ద్వారా పుట్టిన సంతానానికి తల్లిదండ్రులకు వారి పూర్వీకుల ద్వారా వచ్చిన వారసత్వ ఆస్తిలో వాటా పొందే హక్కు ఉంటుందని వెల్లడించింది.

## వారం - వర్జ్యం

**2-9-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పుబ్బ
తదియ రా.12-45; ఉత్తరాభాద్ర సా.04-57
వర్జ్యం తె.04-21 ల 05-52
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్మహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**వృషభం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**మిథునం:** క్రయ-విక్రయాలు సామాన్యం. ఉద్యోగులకు ఆశించిన ఫలితాలుంటాయి.

**కర్కాటకం:** ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించడం మంచిది. వాహన యోగం.

**సింహం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కన్య:** దూర ప్రాంత ప్రయాణం చేస్తారు. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి.

**తుల:** ఆకస్మిక సంఘటనలు జరిగినా మనో ధైర్యంతో ఎదుర్కొంటారు.

**వృశ్చికం:** ఆత్మీయుల నుండి శుభ సమాచారం అందుకుంటారు.

**ధనుస్సు:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి.

**మకరం:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు, ఓర్పు వహించండి.

**కుంభం:** ఉద్యోగులకు స్థాన చలనం. శారీరక శ్రమ అధికం. చర్చలు వాయిదా.

**మీనం:** కుటుంబ సమస్యలుంటాయి. క్రయ-విక్రయాలు యథాతథంగా ఉంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# అష్టవినాయక గృహంలో గదుల వసతి సరిగాలేదు

### లడ్డూల నాణ్యతను పెంచండి
### వైకుంఠ ఏకాదశికి దర్శన టిక్కెట్లు విడుదల చేయండి
### నడకమార్గంలో చిరుతల నుంచి రక్షణకు ఫ్లైఓవర్ నిర్మించండి
### 'డయల్ యువర్ ఇఒ'కు భక్తులు



**తిరుమల,సెప్టెంబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** దేవుని దర్శనానికి తిరుమలకు వచ్చే సామాన్యభక్తులకు వసతికోసం కేటాయించే అష్టవినాయక విశ్రాంతి గృహంలో గదుల్లో వసతులు సరిగా లేవని రాజమండ్రినుండి రాజారామ్, హైదరాబాద్‌నుండి వినత తెలిపారు. సీనియర్ సిటిజన్లకు ఆఫ్‌లైన్‌లో దర్శన టిక్కెట్లు ఇవ్వాలని కోరారు. ఈ ప్రశ్నలకు సమాధానంగా ఇఒ ఏవి ధర్మారెడ్డి మాట్లాడుతూ వృద్ధులు,దివ్యాంగులుకు సంబంధించి దర్శన కోటా పరిమితంగా ఉందని, అధికశాతం భక్తుల కోరిక మేరకు ఆన్‌లైన్‌లో ఈ టిక్కెట్లు విడుదల చేస్తున్నామన్నారు. అష్టవినాయక గదులు 55ఉన్నాయని, నాన్‌ఏసి చేసి 150 రూపాయు అద్దె లెక్కన సామాన్యభక్తులకు కేటాయిస్తామన్నారు. అప్పటివరకు వికాస్‌లో 45గదులను ఏసి చేసి గీజర్ వసతి కల్పిస్తామన్నారు.ధర్మగిరి నుండి గోవింద స్వామి మాట్లాడుతూ 40 ఏళ్ళ క్రిందట లడ్డూల నాణ్యత బాగుండేదని, ఇప్పుడు కలకండ శాతం ఎక్కువైందన్నారు. భక్తులు సలహాలు ఇచ్చేందుకు ప్రత్యేకంగా మెయిల్ ఐడి ఇవ్వాలని కోరారు. ఇందుకు సమాధానంగా అప్పట్లో పరిమితంగా లడ్డూలు తయారుచేసేవారని, ఇప్పుడు రోజుకు 5లక్షల లడ్డూలు తయారుచేస్తున్నాం.దిట్టం ప్రకారం తయారవుతున్నాయని, నాణ్యత పెంచేందుకు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నామ న్నారు. భక్తులు కాల్‌సెంటర్‌కు కూడా ఫోన్‌చేసి సూచ నలు, సలహాలు ఇవ్వచ్చని తెలిపారు. వైకుంఠ ఏకాదశిపర్వదినానికి సంబంధించి దర్శన టిక్కెట్లు సెప్టెంబర్ మొదటివారంలో విడుదల చేస్తే బావుంటుందని హైదరాబాద్‌నుంచి శంకర్‌గౌడ్ కోరారు. డిసెంబర్ దర్శన టిక్కెట్ల కోటాతో కలిపి వైకుంఠ ఏకాదశి దర్శన టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తామన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో 'డయల్ యువర్ ఇఒ'కార్యక్రమం జరిగింది. దేశం నలుమూలల నుండి 28 మంది భక్తులు తమతమ సూచనలు, సలహాలు,ఫిర్యాదులు చేశారు. టిటిడి జెఇఒ సదాభార్గవి, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖ కుమార్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులతో కలిసి ఇఒ సమావేశం నిర్వహించారు. నంద్యాలనుండి రామకృష్ణ మాట్లాడుతూ గ్రామంలోని ఆలయం దేవాదాయశాఖ పరిధిలో ఉందని, ధూపదీపనైవేద్యాలకు సహాయం చేయాలని కోరారు. దీనిపై ఇఒ ధర్మారెడ్డి స్పందిస్తూ దేవాదాయశాఖ కమిషనర్‌కు తెలియజేయాలని ,మేము కూడా సిఫార్సు చేస్తామని తెలిపారు. నెల్లూరునుంచి వెంకటరమణ మాట్లాడుతూ సుదర్శనసత్రంలో మరుగుదొడ్లు సరిగా లేవన్నారు. దీనిపై స్పందించిన ఇఒ 60 సంవత్సరాల క్రిందట నిర్మించినవని, బోర్డు నిర్ణయం మేరకు మరో మూడు సంవత్సరాల్లో కొత్తవి నిర్మిస్తామన్నారు. తణుకు నుండి చక్రవర్తి మాట్లాడుతూ అంగప్రదక్షణ టోకెన్లు ఆఫ్‌లైన్‌లో ఇవ్వాలని కోరారు. ఇఒ స్పందిస్తూ ఆఫ్‌లైన్‌లో ఎక్కువమంది క్యూలైన్‌లో వేచివుండటం వల్ల ఇబ్బంది పడుతున్నారు. ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌నుంచి రామకృష్ణ మాట్లాడుతూ తిరుమలలో గదులు దొరకడం లేదన్నారు.దీనికి ఇఒ సమాధానంగా 50వేలమంది భక్తులు బసచేసేలా గదులు ఉన్నాయి. లక్షమందివరకు భక్తులు దర్శనం చేసుకుంటున్నారు.అందరికీ గదులు దొరకడం సాధ్యంకాదు. తిరుపతిలోనూ బసచేయాలని కోరారు. అనాకపల్లినుండి కృష్ణ మాట్లాడుతూ అన్నప్రసాదంలో అన్నం ముద్దగా ఉంటుందని, నాణ్యత పెంచాలని సూచించారు. ఈ ప్రశ్నకు ఇఒ కూడా అంగీకరిస్తూ టెండర్‌ద్వారా బియ్యం కొనుగోలు చేస్తున్నామని, నాణ్యత తగ్గిందని గుర్తించామన్నారు. ప్రస్తుతం రైస్‌మిల్లర్లనుండి బియ్యం కొనుగోలు చేసేందుకు నిర్ణయించామన్నారు. మరింత నాణ్యంగా అన్నప్రసాదాలు తయారు చేస్తామన్నారు.



## సామాన్యభక్తులకు సంతృప్తికర సేవలు

### టిటిడి పాలకమండలి సభ్యులుగా ముగ్గురు ప్రమాణం

**తిరుమల,సెప్టెంబరు 1 ప్రభాతవార్తప్రతినిధి:** లక్షమంది వరకు రోజువారీగా తిరుమలకు భక్తులు దేవదేవుని దర్శనానికి వస్తున్నారని, వారందరికీ సంతృప్తికరంగా సేవలందించేందుకు కృషి చేస్తామని టిటిడి ఇఒ,పాలకమండలి ఎక్స్ అఫిషియో సభ్యుడు ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. ఈయనతో బాటు శుక్రవారం ఉదయం బోర్డు సభ్యులుగా డాక్టర్ కేతనదేశాయ్,అప్పాస్వామి ప్రమాణస్వీకారం చేశారు. 53వ టిటిడి ధర్మకర్తలమండలిలో సభ్యులుగా వీరు బాధ్యతలు చేపట్టారు. స్వామి వారి సన్నిధిలో బంగారువాకిలిలో టిటిడి జెఇఒ సదాభార్గవి ప్రమాణస్వీకారం చేయించారు. స్వామివారి దర్శనానంతరం బోర్డు సభ్యులకు రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు,చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఒలు లోకనాథం, గోవిందరాజన్ పాల్గొన్నారు.



## ఆదిత్య ఎల్ 1 విజయవంతం కావాలి

### శ్రీవారిసేవలో ఇస్రో శాస్త్రవేత్తలు

**తిరుమల,సెప్టెంబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీహరికోటలోని సతీష్‌దావన్ అంతరిక్షపరిశోధనశాల నుండి శనివారం సూర్యమండలంలోకి ప్రయోగించనున్న ఆదిత్య ఎల్ 1విజయవంతంకావాలని కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవారిని ప్రార్థించినట్లు ఇస్రో శాస్త్రవేత్తలు తెలిపారు. ఇప్పటికే చంద్రయాన్ 3 విజయవంతంగా తన ప్రక్రియ ప్రారంభించి భారత్ ఖ్యాతిని ప్రపంచంలో ఇనుమడింపజేసిందన్నారు. ఇప్పుడు ఆదిత్యఎల్ 1 ప్రయోగం విజయవంతమై,భారత్ ఖ్యాతిని ఇనుమడింపజేయాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం నమూనా రాకెట్‌తో వెంకన్న ఆశీస్సులందుకున్నారు.



## ఎన్‌హెచ్‌ఆర్ఎస్ జెసి నూతన కార్యవర్గం

**తిరుపతి,సెప్టెంబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ మానవహక్కుల ,సామాజిక న్యాయం కమిషన్ తిరుపతి,అన్నమయ్యజిల్లాల నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. మానవహక్కుల పరిరక్షణ కంకణబద్దులుకావాలని కోరుతూ కమిషన్ రాష్ట్ర ఛైర్మన్ గొడుగు చిట్టిబాబు పిలుపునిచ్చారు. తిరుపతి జిల్లా అధ్యక్షుడుగా బి.బాబు, అన్నమయ్యజిల్లా అధ్యక్షుడుగా దేవరపల్లి వెంకటేశ్, రాష్ట్ర కార్యదర్శిగా ఎ.మునిక్రిష్ణ, కె.దేవరాజులు, ఏ.మోహనరూప, మహిళ విభాగం రాష్ట్రకార్యదర్శిగా డిఎం చంద్రకళను నియమిస్తూ సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మెహతాబ్ రాయ్ ఉత్తర్వులు జారీచేశారు. చిట్టిబాబు నియామకపు ఉత్తర్వులు అందజేశారు.

## అయ్యన్నపై కక్షసాధింపునకే అక్రమ అరెస్టులు: చంద్రబాబు ఖండన

### ప్రభుత్వంపై విమర్శలే నేరమైతే..మంత్రుల వ్యాఖ్యలు, విద్వేష ప్రసంగాలకు జీవితాంతం వారిని జైల్లో పెట్టాలి



**అమరావతి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడిపై అక్రమ కేసులు, అరెస్టును తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వాన్ని విమర్శించినందుకు అరెస్టు చేస్తారా? అంటూ పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. రాష్ట్రంలో పోలీసులే ప్రతిపక్ష నేతలను కిడ్నాప్ చేసే దారుణ పరిస్థితులు దాపురించా యన్నారు. ప్రభుత్వాన్ని గట్టిగా విమర్శించే అయ్యన్నపై అక్రమ కేసులు, అరెస్టుతో కక్ష సాధిస్తున్నారని అన్నారు.ప్రభుత్వాన్ని తూర్పారబట్టే బీసీ నేత అయ్యన్నపై మాటల నుండి ప్రభుత్వ కుట్రలు చేస్తోందని అన్నారు. అయ్యన్నపాత్రుడికి 41ఎ నోటీసు ఇవ్వటానికి పోలీసులు వచ్చి ఉంటే.. కిడ్నాప్ తరహాలో ఎయిర్‌పోర్టు నుంచి తీసుకెళ్లాల్సిన , నిర్బంధించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ప్రభు త్వంపై అయ్యన్న విమర్శలే నేరమైతే, మంత్రులు, వైసిపి నేతలు రోజూ చేస్తున్న వ్యాఖ్యలకు, విద్వేష ప్రసంగాలకు జీవితాంతం జైల్లో పెట్టాలని అన్నారు. అసమర్థ మాఫియా పాలకులను విమర్శించక ఏం చేస్తారని, ధైర్యం ఉంటే తమపై వస్తున్న ఆరోపణలకు సమాధానం చెపాలని అన్నారు. జగన్ చేస్తున్న తప్పులు, నేరాల్లో ఇలా అక్రమ కేసులు బనాయించటం ద్వారా పోలీసులు భాగస్వాములయితేవాళ్ల తీవ్రమైన మూల్యంచెల్లిస్తారని చంద్రబాబు హెచ్చరించారు.

## చంద్రబాబు అడిగిన ప్రశ్నలపై ప్రభుత్వ పెద్దల మౌనం

### ఇసుక అక్రమ తవ్వకాలపై సిబిఐ విచారణ కోరే దమ్ము ప్రభుత్వానికి ఉందా?

### టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి డిమాండ్



**అమరావతి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నాలుగేళ్లుగా జగన్‌రెడ్డి ఇసుక మాఫియా రూ.40 వేల కోట్ల ఇసుక దోపిడీ సాగిందని తెదేపా అధినేత చంద్రబాబు ఆధారాలతో సహా ప్రభుత్వాన్ని కొన్ని ప్రశ్నలు అడిగితే ప్రభుత్వ పెద్దలు మౌనం వహించారని, కొద్దిరోజుల క్రితం జేపీ పవర్ వెంచర్స్ క్వార్టర్లీ ఆడిట్ రిపోర్టుల్లోని అంశాల ఆధారంగా తాను లేవనెత్తిన ప్రశ్నలపై కూడ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా లేదని తెదేపా జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. శుక్రవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని ఇసుక రీచ్‌లను తన పార్టీ నేతలకు పంచిపెట్టిన జగన్‌రెడ్డి సామంతరాజుల ద్వారా నెలనెలా తాడేపల్లి ప్యాలెస్‌కు కప్పం వచ్చేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసుకున్నారనేది రాష్ట్రమంతా విదితమే అన్నారు.. మొన్న మీడియాతో మంత్రి పెద్దిరెడ్డి జేపీ పవర్ వెంచర్స్ సంస్థ క్వార్టర్లీ ఆడిట్ రిపోర్ట్‌లోని అంశాపై మాట్లాడతారని అనుకుంటే, ఉత్తుత్తి ప్రజంటేషన్‌తో తన ప్రెస్‌మీట్ మొత్తాన్ని కామెడీ షో మార్చారని అననఆనరు.. తనకు అలవాటు లేని పనులు చేస్తే ఇలాగే అభాసుపాలు అవ్వాల్సి వస్తుందని మంత్రికి మొన్నటి ప్రెస్‌మీట్‌తో బాగా అర్థమై ఉంటుందన్నారు. జేపీ పవర్ వెంచర్స్ సంస్థ సబ్ కాంట్రాక్ట్ ఇవ్వటంపై మీడియా ప్రశ్నలకు కూడ పెద్దిరెడ్డి ఎవరో.. ఎవరికో. సబ్ కాంట్రాక్టు ఇస్తే మాకేంటి సంబంధమంటూ అడ్డగోలుగా మాట్లాడారని అన్నారు.

ఇసుక అనేది ప్రజా సంపద అని, దానిపై ఒక కంపెనీ వ్యాపారం చేస్తున్నపుడు ఆ సంస్థ సక్రమంగా పన్నులు కడుతుందో, లేదో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మంత్రిపై ఉందన్నారు. వాస్తవాలు అన్నీ తెలిసి మంత్రి కావాలనే బుకాయించారని ఆయన మాటల్ని బట్టి స్పష్టంగా అర్థమైందన్నారు.జయప్రకాశ్ సంస్థ రాష్ట్రంలో ఇసుక వ్యాపారం చేసి రెండేళ్లలో రూ.107 కోట్లు నష్టపోయారన్నది వారి జీఎస్టీ లెక్కల ద్వారా అర్థమవుతుందని, రాష్ట్రంలోఇసుక వ్యాపారం చేసి, ఒక సంస్థ రెండేళ్లలో రూ.107 కోట్లు నష్టపోయిందంటే ఈ రోజున బడికి వెళ్లే పసిపిల్లాడు కూడ నమ్మే పరిస్థితి లేదన్నారు. తన ధనదాహంతో జగన్‌రెడ్డి భారీ యంత్రాలతో ఇష్టానుసారం రీచ్‌లలో కోట్ల టన్నులు ఇసుక తవ్వకాలు జరపబట్టే నేషనల్ గ్రీన్ ట్రైబునల్ 110రీచ్‌లలో ఇసుక తవ్వకాలు నిలిపేయాలని ఆదేశించిందని గుర్తు చేశారు.రాష్ట్రంలోని కొన్నివందల రీచ్‌లలో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకా లపై తక్షణమే సిబిఐ విచారణ జరగాలన్నారు. 40వేల కోట్లు దిగమింగిన ఇసుకా సురుడి మాఫియా ముఠా ఆటకట్టించాలన్నారు.రాష్ట్రంలో ఇసుక తవ్వకాలన్నీ ఎంతో పారదర్శకంగాజరుగుతున్నాయని బుకాయిస్తున్న జగన్‌రెడ్డి ప్రభుత్వానికి సిబిఐ విచారణ జరిపించమని కేంద్రాన్ని కోరేదమ్ము, ధైర్యంఉందా? అని పట్టాభి సవాల్ విసిరారు.

# అవయవదానంపై మరింత అవగాహన

### లోకకల్యాణార్థం త్వరలో మహా వరుణయాగం

### 18నుండి 26వతేదీ వరకు ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,సెప్టెంబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** అవయవాలను మార్పిడి చేసే అత్యుత్తమ వ్యవస్థ తిరుపతి స్విమ్స్ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో ఉందని, ప్రాణాపాయస్థితిలో (మరణానికి దగ్గరగా)ఉన్న రోగులనుంచి గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ వంటి అవయవాలను దానం చేయడానికి ముందుకు వచ్చే దాతలకు మరింత అవగాహన కల్పించేలా తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు తీసుకుంటుందని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. అవయవాలను దానం చేస్తే అవసరమైన వారికి కొత్తజీవితాన్ని ప్రసాదించవచ్చని అన్నారు. అవయవదానంపై అందరూ అవగాహన పెంచుకుని ఇతరులకు తెలియజేయాలని కోరారు. టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో ఇప్పటివరకు 1,882మంది చిన్నారులకు గుండె శస్త్ర చికిత్సలు, ఐదుగుండె మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించా రన్నారు. లోకకల్యాణార్థం త్వరలో తిరుచానూరులో మహావరుణయాగం నిర్వహించనున్నామని చెప్పారు. ఈనెల 18వతేదీ నుండి 26వతేదీ వరకు తొమ్మిదిరోజులుపాటు తిరుమలేశుని సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరగనున్నందున ఆలయంలో అష్టదళపాదపద్మారాధన,తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊం జల్‌సేవ, సహస్రదీపాలంకారసేవలు రద్దుచేశామన్నారు.ముందస్తుగా ఆర్జితబ్రహ్మోత్సవం సేవా టిక్కెట్లు బుక్‌చేసుకున్న గృహస్థులనువారికి సూచించిన వాహనసేవలకు మాత్రమే అనుమతించడం జరుగుతుందని చెప్పారు. శుక్రవారం ఉదయం అన్నమయ్యభవనంలో 'డయల్ యువర్ ఇఒ' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందు భక్తులనుద్దేశించి ఇఒ ఏవి ధర్మారెడ్డి మాట్లాడుతూ దేవదేవునికి జరగనున్న బ్రహ్మోత్సవాల్లో సామా న్యభక్తులకు పెద్దపీట వేయను న్నామ న్నారు. వాహనసేవలతోబాటు స్వామి వారి దర్శనం సంతృప్తి కరంగా కల్పిం చేలా చూస్తామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు.18వతేదీ సాయంత్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పట్టు వస్త్రాలు తీసుకువస్తారని, స్వామివారికి సమర్పించిన అనంతరం పెద్దశేషవా హనసేవలో పాల్గొంటారని తెలిపారు. 22న గరుడసేవ, 23న స్వర్ణరథం, 25న రథోత్సవం, 26న చక్రస్నానం,ధ్వజావరోహణం నిర్వహిస్తామన్నారు. బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు 18వతేదీ 2024 సంవత్సరం టిటిడి క్యాలండర్లు, డైరీలు ముఖ్యమంత్రి విడుదల చేస్తారన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయంతో నిర్మించిన 501 ఆలయాలకు ధూపదీపనైవేద్యాలకోసం నెలకు 5వేల రూపాయలు లెక్కన 25.05లక్షలరూపాయలు నిధులు విడుదల చేస్తున్నా మన్నారు. ఈనెల 4వతేదీ నుండి6వరకు తిరుపతి అలిపిరి వద్ద ఉన్న ఎస్వీ శిల్పకళాశాలలో శిల్పాల తయారీ,ఆలయనిర్మాణంపై సదస్సు జరగనుందన్నారు. తెలుగురాష్ట్రాలతోబాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి నిపు ణులు విచ్చేసి మెళకువలను తెలియజేస్తారన్నారు.నడకమార్గాల్లో భక్తుల భద్రతకు అన్ని చర్యలు తీసుకున్నామని ఇఒ తెలిపారు. ఆగస్టునెలకు సంబం ధించి 22.25లక్షలమంది భక్తులు దర్శనం చేసుకోగా కానుకల ద్వారా హుండీ ఆదాయం 120.05కోట్లు రూపాయలు లభించదని వెల్లడించారు. 1.09కోట్ల లడ్డూలు విక్రయించామని, 9.07లక్షలమంది భక్తులు తలనీలాలు సమర్పిం చారన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ సదాభార్గవి, సివిఎస్ఒ నరసిం హకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, సిఇ నాగేశ్వ రరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, వసతికల్పన డిప్యూటీ ఇఒ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి తప్పదన్న భయంతోనే వైఎస్సార్సీ దొంగ ఓట్లు నమోదు

### ఓటర్ల జాబితా సవరణ పేరుతో అక్రమాలు

### కేంద్ర ఎన్నికల సంఘానికి చంద్రబాబు ఫిర్యాదుతో వైఎస్సార్సీ నేతల ఉలికిపాటు

### టిడిపి సీనియర్‌నేత తెనాలి శ్రావణ్‌కుమార్

**అమరావతి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో దౌర్జన్యం, దోపిడీలు, విధ్వంసాలతో పాలన సాగిస్తున్న వైకాపా ప్రభుత్వానికి తన పాలనపై నమ్మకం లేక వచ్చేఎన్నికల్లో ఓటమి తప్పదన్న భయంతోనే దొంగోట్లు నమోదు చేయించటం, తెదేపా సానుభూతిపరుల ఓట్లను తొలగించే కుట్రలకు తెరతీశారని తెదేపా సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ ఆరోపించారు. శుక్రవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 2019 ఎన్నికల మాదిరే రానున్న ఎన్నికల్లో కూడ దొంగ ఓట్లతో గెలవాలన్నదే జగన్‌రెడ్డి, అతని ప్రభుత్వం దురాలోచన అన్నారు. ప్రజాబలం లేదని తెలిసి, అధికారుల సాయంతో మంత్రులు, ప్రభుత్వ పెద్దలు దొంగ ఓట్ల సృష్టిపై దృష్టిసారించారని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాలను తెదేపా అధినేత చంద్రబాబు కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లటంతో వైకాపా ప్రధాన నేతలు, జగన్‌రెడ్డి అనుంగు అనుచరులు బెంబేలెత్తిపోతున్నారని అన్నారు. ఇష్టానుసారంగా ఫామ్-7 దరఖాస్తులు చేసే పనిని తన పార్టీ వారికి అప్పగించారన్నారు. ఓటరు జాబితాలో మార్పులు చేయటం, టిడిపికి పడతాయి అనుకున్న ఓట్లను పోలింగ్ బూత్‌ల వారీగా విడగొట్టటం వంటి పనులు చేస్తున్నారని దుయ్యబట్టారు.. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం యథేచ్ఛగా ఓట్లు తొలగించటంపై టిడిపి అధినేత చంద్రబాబు కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్తే వైకాపాకు వచ్చిన ఇబ్బంది ఏంటని? ప్రశ్నించారు. ఆ పార్టీ నేతలు ఎందుకు ఉలికిపడుతున్నారని అన్నారు.



2014లో ఎన్నికలు పూర్తయితే , 2015లో జరిగిన ఓట్ల తొలగిం పుతో అప్పటి తెదేపా ప్రభుత్వానికి ఏం సంబంధం అని అన్నారు. ఓట్లు తొలగిం చాల్సిన అవసరం అప్పటి ప్రభుత్వానికి ఏముందని అన్నారు. 2015-16లో తెదేపా రాష్ట్రంలో 50లక్షల ఓట్లు తొలగించిందని వైకాపా నేతలు విజయ సాయిరెడ్డి, వైవి సుబ్బారెడ్డి, సజ్జల వంటి వారు చెప్పటం కేవలం దుష్ప్రచారమే అన్నారు. కేవలం ప్రజల్ని తప్పుదోవ పట్టించటానికి వారు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. బూత్‌లు, పోలింగ్ స్టేషన్ల వారీగా ఇన్ని ఓట్లు తొలగించాల్సిందేనని మంత్రులు అధికారులపై ఒత్తిడి తెస్తున్నది నిజం కాదా? అని ప్రశ్నించారు.. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలకు విరు ద్ధంగా ఒక కుటుంబంలోని ఓట్లను పోలింగ్ బూత్‌ల వారీగా ఎందుకు విడగొడుతున్నారో వైకాపా ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక ఇంట్లో ఉండే 4,5 ఓట్లను వివిధ పోలింగ్ బైత్‌లకు, ఒక వీధిలోని ఓట్లను పలు రకాల పోలింగ్ స్టేషన్లకు మార్చింది నిజంకాదా?అని ప్రశ్నించారు. పోలింగ్ స్టేషన్‌కు ఇన్ని ఓట్లు చొప్పున తొలగించాల్సిందేనని మంత్రి సీదిరి అప్పలరాజు, మేరుగ నాగార్జున, పెద్దిరెడ్డి బహిరంగంగా ఆదేశాలు ఇచ్చింది నిజం కాదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో గంపగుత్తగా నమోదైన ఫామ్-7 దరఖాస్తులపై కేంద్ర ఎన్నికల సంఘం లోతైన విచారణ జరిపి, అనర్హుల ఓట్లు తొలగించి అర్హులైన వారు ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, ఓటర్ల జాబితా సవరణ పేరుతో వైకాపా పాల్పడిన అక్రమాల నిగ్గుతేల్చి తప్పుచేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## వైఎస్ఆర్ కుటుంబమంటే కాంగ్రెస్‌కు గౌరవం

### షర్మిల కాంగ్రెస్‌లో చేరికతో సంతోషం: టి సిఎల్‌పి నేత భట్టివిక్రమార్క

**తిరుమల,సెప్టెంబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబమంటే కాంగ్రెస్‌పార్టీకి గౌరవం ఉందని, సముచిత గుర్తింపు నిస్తుందని, టివైసిపి నేత వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లోకి వస్తే చాలాసంతోషమని తెలంగాణ సిఎల్‌పి నేత భట్టివిక్రమార్క అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. షర్మిల కాంగ్రెస్‌లోకి రావడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చిన భట్టి ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. మొక్కులు చెల్లించుకున్నారు.రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పోలీసులా? వైఎస్సార్సీ ఏజెంట్లా?

### ఇరువర్గాల కొట్లాటలో టిడిపి నేతలపై కేసులు సిగ్గుచేటు

### జగన్ అరాచకాలకు వంతపాడే పోలీసులపై ప్రైవేటు కేసులు వేస్తాం

### ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆగ్రహం

**అమరావతి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** అర్ధరాత్రి వేళ గోడలు దూకి జనాల్నిఎత్తుకెళ్లిపోతున్నారు. తెల్లవారుజామున వచ్చిన్కలాక్కుని తీసుకెళ్తున్నారు. వచ్చేది పోలీసులో, కిడ్నాపర్లో తెలియని పరిస్థితి ఇపుడు రాష్ట్రంలో నెలకొందని ఎపి తెదేపా అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తంచేశారు. తాజాగాపల్నాడుజిల్లా మాచర్లపరిధిలోని గొట్టి పాళ్ల గ్రామంలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో తెలుగుదేశం పార్టీ శ్రేణులే ఎక్కువుగా గాయపడ్డా రని, అయినా ఇపుడు విచారణ పేరుతో తెదేపా శ్రేణులను పోలీసులు ఎత్తుకెళ్లటం ఆశ్చర్యం కల్గిస్తోందని అన్నారు. గంగలకుంటకు చెందిన గోలసం శ్రీకృష్ణ, మేడబోయిన శ్రీను (మల్లయ్య), మేడబో యిన పిచ్చయ్య, కడియం వెంకటేశ్వర్లును ఎందుకు, ఎక్కడికి తీసుకెళ్తున్నారో కూడ చెప్పకుండా ఎత్తుకు పోవటం జగన్‌రెడ్డి అరాచకానికి నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఎంతటి ప్రమాదంలో ఉందో ఈ ఘటనలే ఉదాహరణ అన్నారు. దాడికి గురైన వారికి ఆశ్రయం కల్పిం చినందుకు అరెస్టులు చేస్తారా? అని ప్రశ్నించారు. తల్లిని,చెల్లిని రోడ్డున పడేసిన కసాయికి బాధితులకు అండగా నిలవటం తప్పుగానే కన్పిస్తుందేమో అన్నారు. నిన్నటికి నిన్న ఐటిడిపి కార్యకర్తను అర్థరాత్రి గోడలు దూకి లాక్కెళ్లి తర్వాత 41 నోటీసులిచ్చేందుకు అని చెప్పటం పోలీసు వ్యవస్థ ఏస్థాయిలో దిగజారిందో స్పష్టమవుతోందని అన్నారు. జగన్ రెడ్డి అరాచకాలకు ఏజెంట్లుగా వ్యవహరించే పోలీసులపై న్యాయపోరాటం చేస్తామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.ప్రతి కేసులోనూ ప్రైవేటు కేసు వేస్తామని, అక్రమంగా అదుపులోకి తీసుకున్న తెదేపా శ్రేణులను వదిలిపెట్టాలని డిమాండ్ చేశారు.



## ఆదిత్య ఎల్1 విజయానికి శివయ్యకు పూజలు

### శ్రీకాళహస్తీశ్వరాలయంలో అతిధుల తాకిడి

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** సాంకేతిక రంగంలో తనదైన సత్తా చాటిన ఇస్రో మరో ప్రయోగానికి సిద్ధమయ్యారు. ఇస్రో ఏ ప్రయోగం చేపట్టినా శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని ఆలయంలో పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈనేపథ్యంలో చంద్రునిపై కాలుమోపిన రోవర్ దిగిన స్థలానికి శివుని పేరును పెట్టారని ఈ ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు.ఈ నేపథ్యంలో శనివారం సూర్య ప్రయోగాల కోసం ఇస్రో శ్రీకారం చుట్టింది.ఈ నేపథ్యంలో శనివారం ప్రయోగించనున్న ఆదిత్య ఎల్ 1 పి ఎస్ఎల్‌వి సి 57 విజయానికి శివయ్యకు పూజలు నిర్వహించుటకు ఇస్రోకు చెందిన డైరెక్టర్లు డాక్టర్‌మోహన్,డాక్టర్ పాత్ర యశోద,ఎం ఎస్ గుప్తాలు శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఒ సాగర్‌బాబు పర్యవేక్షణలో ఎఇఒ సతీష్‌మాలిక్, టెంపుల్‌ఇన్స్‌పెక్టర్ హరి యాదవ్‌లు ఏర్పాట్లు చేసారు. వారు శనివారం ప్రయోగించే గ్రహం విజయవంతం కావాలని కోరుకుంటూ వాయులింగేశ్వరుని సన్నిధిలో పూజలు జరిపారు. జగ్గాలను చల్లగా చూసే తల్లిజ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి మొక్కుకున్నారు. తరు వాత గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వారికి వేదపండితులచే ప్రత్యే కాశీర్వచనాలు అందించారు. స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందించారు. ఏర్పాట్లును టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్ పర్యవేక్షించారు.

**విజయమే లక్ష్యంగా . . .** ఈ సందర్బంగా డైరెక్టర్లు మాట్లాడుతూ ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని సన్నిధిలో ప్రతి ప్రయోగం ముందు దర్శనం చేసుకో వటం,పూజలు నిర్వహించటం తరువాత విజయవంతమైన తరువాత మొక్కులు తీర్చుకోవటం జరగుతుందన్నారు.ఇది తమకు సెంటిమెంట్ అని వివరించారు.ఈ నేపధ్యంలో చంద్రయాన్ విజయానికి స్వామిని మోకరిల్లి ధన్యవాదాలు తెలిపా మని శనివారం ప్రయోగించే ప్రతిష్టాత్మక ప్రయోగం విజయం సాధించాలని కోరుకున్నామన్నారు. చంద్రయాన్‌తో ప్రపంచ దేశాల్లో భారత కీర్తి ప్రతిష్టలు మిక్కిలి ఇనుమడించాయన్నారు. ప్రతి ప్రయోగం విజయవంతం కావటానికి స్వామి ఆశీస్సులే ప్రధానం అన్నారు. శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో ఉన్నంత సేపు ఏదో తెలియని అనుభూతి కల్గుతుందన్నారు.



శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో పూజలు జరుపుతున్న ఇస్రో డైరెక్టర్లు

**రష్యాభక్తుల సందడి:** శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో రష్యాకు చెందిన మహిళా భక్తులు శివయ్య సన్నిధిలో పూజలు జరిపించుకున్నారు. ఇటీవల కాలంలో ప్రతి నెల విదేశీ భక్తులు వస్తున్నారు.ముఖ్యంగా అరబ్ దేశాలు, అమెరికా, రష్యా, మలేషియా భక్తులు స్వామి సేవలో పాల్గొంటున్నారు.ఈ నేపధ్యంలో శుక్రవారం 20మంది రష్యాదేశస్తులు ఆలయంలో భక్తి శ్రద్దలతో పూజలు జరుపుకోవటం ఆలయంలోని కళను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేసారు. వారు ఎంతో శ్రద్ధగా ఆలయంలోని శిల్పకళకు సంబంధించిన సమాచారాన్ని అడిగి తెలుసుకుంటున్నారు.కళల పై వారి శ్రద్ధాశక్తులకు ఇదే నిదర్శనం.

# విద్యుత్ కార్మిక సమ్మెకు హైకోర్టు అనుమతి

**విజయవాడ,సెప్టెంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** డిమాండ్ల పరిష్కారం కోసం విద్యుత్తు కార్మిక సంఘాలు విజయవాడలో నిర్వహించనున్న ధర్నాకు ఏపీ హైకోర్టు అనుమతిని ఇచ్చింది.విద్యుత్తు సంఘాలు తమ సమస్యలపై ఆందోళనకు పోలీసులు అనుమతిని ఇవ్వడం లేదంటూ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.తమకు ధర్నాకు అనుమతినివ్వాలని కోరుతూ విద్యుత్తు సంఘాలు వేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది.వారిక షరతులతో కూడిన అనుమతిని మంజూరు చేసింది.ఈ నెల 10న ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 1.30గంటలలోపు ధర్నా చేసుకోవాలని ఉద్యోగుల సంఘానికి సూచించింది.గతంలో పోలీసులు ధర్నాకు అనుమతని ఇవ్వక పోవడాన్ని సవాలు చేస్తూ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్సు యూనియన్,ఏపీ విద్యుత్తు కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్, ఏపీ విద్యుత్తు ట్రేడ్ యూనియన్‌లు హైకోర్టులో వ్యాజ్యం దాఖల చేసాయి.ఈ కేసులో వాదోపవాదాలు విన్న తరువాత హైకోర్టు ఉద్యోగ సంఘాలకు కారి ్మక హక్కుల పరిధిలో ఆందోళనకు అనుమతించింది. ధర్నాను పూర్తిగా చట్ట పరిధిలో శాంతిభద్రతలకు ఇబ్బంది కలిగించకుండా నిర్వహించుకోవచ్చునన్నారు.ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు ధర్నాకు అనుమతినిచ్చింది.ఆ మేరకు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
నెం.03/టి.ఓ/టెండర్స్/2023-24 షార్ట్ టెండరు ప్రకటన తేది: 29.08.2023
రూ.45.49 లక్షలు ... 06.09.2023, సా.5గం. ...
DIPR.No. 10789/CL/Advt/1/1/2022-23 తేది: 01.09.2023

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.24/VMC/CDB/2023-24, Dt.01-09-2023
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in
Sd/-
For COMMISSIONER

వార్త

పాలు విరిగితే ఎంత చిలికినా వెన్నరాదు. అలాగే, మనసు విరిగిన మిత్రులలో ప్రేమ జనించదు.

-రహీమ్‌ఖాన్

# మాదకద్రవ్యాల ముప్పు!

మాదకద్రవ్యాల వ్యసనం వినాశనానికి దారితీస్తుందని, దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతోకాలంగా ప్రపంచవ్యాప్తంగా దేశాధినేతలు పదేపదే చెబుతున్నారు. కానీ అంతకు రెట్టింపుస్థాయిలో యేడాదియేడాదికి విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. ముఖ్యంగా ఈ వ్యసనం పదిహేనేళ్ల నుంచి ఇరవైఐదేళ్లలోపు యువతీ యువకులపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. మరోవైపు నేరాల సంఖ్య అదుపులేకుండా పెరిగిపోతున్నది. మాదకద్రవ్యాల మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియని పరిస్థితిలో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతూ అవి కప్పిపుచ్చుకోవడానికి, హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. మహిళలపై నేరాలకు పాల్పడుతున్న నిందితుల్లో అధికశాతం మద్యం మత్తులోనో, లేక ఈ మాదకద్రవ్యాల మత్తులో ఉన్నవారేననే విషయం పోలీసుల దర్యాప్తులో బయటపడింది. 2004లో భారత్‌లో కోటి డెబ్బైలక్షల మందికిపైగా మత్తుమందుల వాడకందార్లు ఉండగా 2015నాటికి అది ఏడు కోట్లకు చేరుకొని ప్రస్తుతం దాదాపు పదిహేను కోట్ల వరకు ఉండవచ్చునని అనధికార అంచనాలను బట్టితెలుస్తున్నది. మత్తుమందుల వాడకంలో పంజాబ్ దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నట్లు సర్వేలో బయటపడింది. ఆ రాష్ట్రంలో యేటా దాదాపు పదివేల కోట్ల రూపాయలకుపైగా ఈ మత్తుమందులపై వెచ్చిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు కూడా మత్తుమందుల వినియోగంలో రికార్డుస్థాయిలో ఉన్నట్లు సమాచారం. ఇక తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి ఆందోళనక రంగా తయారైంది. నిత్యం ఏదోఒక చోట లక్షలాది విలువ చేసే మత్తుమందులు పట్టుబడుతున్నాయి. కేసు లు పెడుతున్నారు. అరెస్టులు చేస్తున్నారు. జైళ్లకు పంపు తున్నారు. అయినా వీటి వినియోగం, వ్యాపారం ఆగడం లేదు. అయితే పట్టుబడుతున్నది పదోవంతు కూడా లేదనే వాదన తోసిపుచ్చలేం. అన్నిటికంటే అత్యంత లాభదాయకం కావడం వల్ల ప్రపంచవ్యాప్తంగా పెద్దపెద్ద నేరముఠాలు మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణాను వ్యాపారంగా మల్చుకున్నారు. అంతెందుకు ఉగ్రవాద సంస్థలు సైతం మాదకద్రవ్యాల వ్యాపారం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నాయంటే పరిస్థితి ఏస్థాయికి ఎదిగిందో అర్థం చేసుకోవచ్చు. మత్తుముఠాలు సొంతంగా ఒక పెద్ద నెట్‌వర్క్ ఏర్పాటు చేసుకున్నాయి. మారుమూల ప్రాంతాలకు రవాణా చేయగలిగిన రకరకాల మార్గాలను ఏర్పర్చుకున్నాయి. లాటిన్ అమెరికాలో తయారవుతున్న మత్తుమందులు ప్రపంచ నలుమూలలా విస్తరించడంతోపాటు రసాయనికాలు తయారు చేసి యాంఫటమైన్‌టైప్ సిస్టమ్‌లెన్స్ ఎక్కడికక్కడ తయారవుతున్నాయి. భారత్‌లో ఈ తరహా మత్తుమందులు పెద్ద మొత్తంలో ఉత్పత్తి అవుతున్నట్లు ఎగుమతి స్థాయికి చేరుకున్నట్లు సమాచారం. అందుబాటులోకి వచ్చినా, వస్తున్న ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ మత్తుమందుల వ్యాపారులు ఉపయోగించుకుంటున్నారు. బ్యాంకులు, ఇతర సంస్థలతో సంబంధం లేకుండా సరాసరి ఒకరి ఖాతా నుంచి మరొకరి ఖాతాకు బదలీ చేయించగలిగే 'క్రిప్టో' కరెన్సీ వాడకం సైతం పెరగడంతో లావాదేవీలకు అదుపు లేకుండాపోయింది. మెక్సికో కేంద్రంగా రకరకాల మార్గాల్లో అన్ని దేశాలకు ప్రవేశిస్తున్నది. యేటా కొకైన్, బ్రౌన్‌షుగర్ లాంటి మాదకద్రవ్యాలు దాదాపు రెండువేల టన్నుల వరకు సరఫరా అవుతున్నట్లు అనధికార అంచనాలను బట్టి తెలుస్తున్నది. లక్షలాది కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నది. పట్టుబడిన కేసుల్లో పటిష్టంగా వ్యవహరించకపోవడం వల్లనో, కఠిన శిక్షలు వేయించలేకపోవడంతో చట్టంలో ఉన్న లొసుగులను ఆసరా చేసుకొని బయటపడగలుగుతున్నారు. తాజాగా హైదరాబాద్ నగరంలో బెంగళూరు నుంచి మాదకద్రవ్యాలను తీసుకొచ్చి రేవ్‌పార్టీలను నిర్వహిస్తున్న ఒక ముఠాలోని ముగ్గురు సభ్యులను నార్కోటిక్స్ బ్యూరో, పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వారివద్ద నుంచి దాదాపు ముప్పైమూడు లక్షల రూపాయల విలువైన కొకైన్, ఎల్ఎస్‌డి బ్లాట్లు, గంజాయితోపాటు డెబ్బైరెండు వేల నగదు, రెండు కార్లు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొన్నారు. వీరు పలువురు సినీప్రముఖులకు సరఫరా చేస్తున్నట్లు దర్యాప్తుఅధికారులు అనుమానిస్తున్నారు. చిత్ర పరిశ్రమ డ్రగ్స్ ఆరోపణలు ఎదుర్కోవడం ఇది మొదటి సారికాదు. గతంలో రెండు, మూడుసార్లు పట్టుబడిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఏకంగా అప్పటి కమిషనర్ విలేకరుల సమావేశం పెట్టి డ్రగ్స్ సరఫరా, వినియోగంలో కొందరు ప్రముఖుల పేర్లు ఉన్నాయని దర్యాప్తు జరుగుతుందని ఆధారాలు లభిస్తే ఎంతటి పెద్దలు అయినా వదిలే ప్రసక్తే లేదని ప్రకటించారు. అప్పుడు చాలామంది రాజకీయ నాయకుల పుత్రరత్నాల పేర్లు, సినీప్రముఖుల వారి సన్నిహితుల పేర్లు కూడా ప్రచారంలోకి వచ్చాయి. ఆ తర్వాత ఆ కేసు ఏమైందో, ఎవరిపైన చర్యలు తీసుకున్నారో తెలియదు. మళ్లీ ఒకసారి ఎక్సైజ్ అధికారుల దాడుల్లో అనేక విషయాలు వెలుగుచూశాయి. కొందరు సినిమా ప్రముఖులను పిలిపించి విచారణ చేశారు. కానీ ఆ కేసు కూడా ప్రశ్నార్థకంగానే మారింది. నైజీరియన్లు పట్టుబడుతున్నారు. శిక్షలు అనుభవించి వచ్చి మళ్లీ అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. ఈ రక్కసి సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. పాఠశాలలకు కూడా విస్తరిస్తుందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ దుస్సంస్కృతి జాతి భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేస్తున్నది. ఇంత ప్రమాదకరంగా మారుతున్న మాదకద్రవ్యాల విస్తరణను అడ్డుకొని యువతను కాపాడాల్సిన గురుతర బాధ్యత పాలకులపై ఉంది.

ఆశ ఉత్తర ధృవం, విధి దక్షిణ ధృవం ఈ రెండింటి మధ్య ఎగిరిపడే ప్రహసనమే మానవుడు.



బాలగంగాధర్ తిలక్

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించనివాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



పింక్రో

## ప్రజావాక్కు

### మితిమీరిన మందుబాబుల ఆగడాలు

**మద్యపానంతో** ప్రభుత్వానికి ఆదాయం ప్రతి సంవత్సరం ఊహించిన దాని కంటే ఎక్కువ రావడం, మద్యం విచ్చలవిడిగా లభించడంతో మందుబాబులు తనివితీరా తాగడం వల్ల వారి ఆగడాలు సమాజంలో పెరిగిపోతున్నాయి. ప్రతిరోజూ ముఖ్యంగా సెలవురోజుల్లో, మద్యందుకాణాలు, పక్కనే తాగేందుకుఉత్సాహం చూపడంతో కిటకిటలాడుతాయి. అంతేకాకుండా రోడ్డుపక్కన, పార్కుల్లో, విశాల ప్రదేశాల్లో, నిర్మాణదశలో ఉన్న పెద్ద భవనాల్లో యువకులు మద్యంసీసాలతో మధ్యరాత్రి వరకు గడుపుతారు. ఫిర్యాదు చేస్తే ఆ రాత్రివరకు పోలీసులు వారిని వారిస్తారు. తరువాతి చర్యలుఉండవు. కుటుంబ సభ్యులు ఈ మందుబాబులను ఎందుకు వారించరో అర్థం కాదు. ఏదో అప్పుడప్పుడు కుటుంబ సభ్యులతో ఇంట్లో తీసుకుంటే ఎవరికి అభ్యంతరం లేదు. కానీ రోడ్డుపక్కన పార్కుల్లో మొదలగు ప్రదేశాల్లో మందు కొట్టిదారినపోయే వారినిమందు మత్తులో ఇబ్బందిపెట్టడం చూస్తున్నాం. పోలీసులు కఠినచర్యలు తీసుకుంటే మద్యం అమ్ముడుపోక ప్రభుత్వానికి ఆదాయం తగ్గుతుందనే ఆలోచన వారి కున్నట్లుంది.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, రామగిరి వీధి, నల్గొండజిల్లా

### లెక్చరర్స్ నియామకంలో అక్రమాలు

**తెలంగాణ** రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో ఇంటర్మీడియేట్ స్థాయిలో వివిధసబ్జెక్టులు బోధించడానికిగాను ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. అందుకోసం నిరుద్యోగులైన డాక్టరేట్ పట్టా పొందిన వారు దరఖాస్తులు చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు అయినా కూడా సంబంధిత ప్రిన్సిపల్‌లు క్లాసులలో డెమోలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా డెమోలకు హాజరు కాని వారిని, విద్యాఅర్హతలు లేని వారిని నియమించడం జరిగింది. అట్టి ప్రిన్సిపాల్‌లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. విధుల నుండి తొలగించాలి. నిరుద్యోగ డాక్టరేట్ పట్టభద్రులకు న్యాయం చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### విద్య, వైద్యం ఉచితంగా అందించాలి

**పిల్లలు** చదువుకునేందుకు విద్యను, రోగాలబారిన పడితే ప్రజలకుఅన్నీప్రభుత్వ, కార్పొరేట్ వైద్యశాలలో ఉచితంగా వైద్యాన్ని అందించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. ఉచిత పథకాలకన్నా పెరిగిన ధరలను నియంత్రించాలి. శుద్ధిచేసిన తాగునీటిని ప్రజలందరికీ ఉచితంగా అందచేయాలి. నివాసాల వద్ద అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేసేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి.

-సంబాయపాలెం వెంకటేశ్వర్లు, నెల్లూరుజిల్లా

### బకాయిలు విడుదల చేయాలి

**తెలంగాణ** రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ ప్రభుత్వం ప్రతి యేటా స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌నూ అందచేస్తుంది. కానీ గత రెండు సంవత్సరాల నుంచి వీటి బకాయిలను విడుదల చేయలేదు. ఈ కారణంగా కళాశాలల్లో చదువు పూర్తి చేసుకుని, మళ్లీ పీజి లాంటి ఉన్నతవిద్యను అభ్యసించాలనుకుంటున్న విద్యార్థులకు, ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తోన్న వారికి నిరాశ ఎదురవుతోంది. వారు చదివిన కళాశాలల్లో ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో యాజమాన్యం వారు విద్యార్థుల సర్టిఫికెట్స్‌లను వారిదగ్గరే పెట్టుకొని ప్రభుత్వం నుంచి రావాల్సినబకాయిలను వచ్చాకే అందచేస్తామని చెప్పడంతో విద్యార్థులు తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యలను తీసుకువచ్చినా ఫలితం లేకుండాపోయింది. ఈ విషయంపై ఎటువంటి స్పందన లేదు.

-లింగనబోయిన మహేష్, జనగామ జిల్లా

### తగ్గిన వంటగ్యాస్ ధరలు

**ఎట్టకేలకు** ఎన్నికల ముందు కేంద్ర మంత్రి వర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా చాలాకాలంగా వంటగ్యాస్ ధరలతో విసిగి వేసారిపోయిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ఎలాగోలా మేల్కొని ఒక మెట్టు దిగివచ్చి మరీ వంట గ్యాస్ ధరను 200 రూపాయలు తగ్గిస్తున్నట్లు ప్రకటించడం ఎంతైనా హర్షణీయం. దీంతో ఢిల్లీలో 14.2కిలోల సిలిండర్ ధర రూ.1,103ఉండగా ఇప్పుడు రూ.900లకు లభించనుంది. అయితే రాబోయే ఎన్నికల్లో ప్రజల వద్ద నుంచి బాగా మార్కులు కొట్టేయాలనే ఏకైక అజెండాతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది అని సర్వత్రా విమర్శలు వస్తున్న నేపథ్యంలో కేంద్రం మాత్రం ఈ విమర్శల్ని కొట్టిపారేసింది. కేవలం ఓనం, రాఖీపౌర్ణమి సందర్భంగా మహిళలకు మోడీ సర్కార్ ఇస్తున్న కానుక.

-బి.మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### ఎవరికి ఏది భయం!

**తెలంగాణ** శాసనసభఎన్నికలలో కెసిఆర్ ఓటమి ఖాయమైపోయిందని ఆయన అధికారంపోవడం ఖాయమేనని మరో మూడు నెలల తర్వాత తన ఫాంహౌస్‌లో రెస్ట్ తీసుకుంటూ శేషజీవితాన్ని గడపడం కూడా ఖాయమేనని కాంగ్రెస్, బిజెపి నాయకులు అంటున్నారు. అలా అనడానికి వాళ్లెవరు? గత ఎన్నికల్లోనూ అచ్చం ఇలానే అన్నారు. చివరకు ఏమయింది? వారికే ఓటమి ఖాయమయింది. ఈ దఫా కూడా అలానే జరుగుతుందేమో ఎవరికి తెలుసు?

-ఎం. శ్రీనివాస్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజాచైతన్యమే అసలైన పరిష్కారం

**సినిమా యాక్టర్లు రాజకీయాల్లోకి రాకూడదని, రారాదని చెప్పడం లేదు. స్వతంత్ర భారతావనిలో భారత పౌరులు ఎవరైనా రాజకీయ రంగంలోకి ప్రవేశించవచ్చు. అందులోనూ కళామతల్లికి వారు చేస్తున్న సేవలను ప్రజలకు వారు అందిస్తున్న వినోద, విజ్ఞానాలను విస్మరించలేం. ఇందులో మరో అభిప్రాయానికి తావులేదు. కానీ తాము చేస్తున్న కళాసేవను ఆరాధించే తమ అనుచరుల అభిమానాన్ని ఓట్లుగా మలిచి ఫలానా పార్టీకి ఓటు వేయమని చెప్పడం ఎంతోవరకు సమంజసమో వారే విజ్ఞతతో ఆలోచించాలి.**

దామెర్ల సాయిబాబ

పాలకులు వ్యాపారులైతే ప్రజలు బికారులవుతారనే చాణక్య నీతిని విస్మరించలేం. ప్రజా సంక్షేమంపై తీవ్ర దుష్ప్రభావాలు చూపుతాయని ఆనాడే చాణక్యుడు హెచ్చరించాడు. అప్పట్లోనే రాజులు కూడా వ్యాపార రంగంలో ప్రవేశిస్తే ప్రజలకు మేలు జరుగుతుందనే ప్రతిపాదనను చాణక్యుడు పూర్తిగా వ్యతిరేకిస్తూ అదే జరిగితే అందులో జరిగే అక్రమాలకు, అవకతవకలకు ఎవరు అడ్డు పడుతారు? ఎవరు నియంత్రిస్తారు? అంటూ అదే జరిగితే ప్రజలు బికారులవుతారని చాణక్యుడు ఆనాడే తీవ్రంగా వ్యతిరేకించాడు. అది అప్పటికీ, ఇప్పటికీ అక్షర సత్యం. రాజులు పోయారు, రాజరికాలు అంతరించాయి. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులే ప్రభువులయ్యారు. ప్రజా రక్షణతోపాటు సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాలెన్నో ప్రవేశపెట్టి ప్రజా అవసరాలను తీర్చేందుకు, పర్యవేక్షించేందుకు నిబంధనలు, చట్టాలు చేసుకున్నాం. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత చాలాకాలం పాటు రాజకీయ నేతలు వ్యాపారాల్లో భాగస్వాములయ్యేవారు కాదు. కాంట్రాక్టులు, ముఖ్యంగా మద్యం వంటి వ్యాపారాలకు దూరంగా ఉండేవారు. వ్యాపారాల్లో కల్తీ, అవినీతి, అవకతవకలు జరిగితే అవి చుట్టుముట్టి తమ రాజకీయ జీవితానికి పరిసమాప్తం పలుకుతాయని భయం ఉండేది. అంతేకాదు, చట్టపరంగా కూడా రాజ్యాంగంలో కొన్ని నిబంధనలు విధించారు మన రాజ్యాంగ నిర్మాతలు. కానీ పరిస్థితులు మారిపోయాయి. అధికారంలో వున్న ఒక మంత్రో, మరొక నేతనో తన పేరుతోనే, తమ కుటుంబ సభ్యుల పేరుతోనో వ్యాపారం ప్రారంభిస్తే అందులో ఏమైనా అక్రమాలు, అవకతవకలు జరిగితే అధికారులు చర్యలు తీసుకునే సాహసం చేస్తారా? చర్యలు తీసుకొని ఆ ప్రాంతంలో ఉద్యోగ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించగలరా? తెలుగు రాష్ట్రాల్లో కానీ, దేశంలో కానీ పెరుగుతున్న అవినీతికి ప్రధాన కారణాల్లో ఇది కూడా ఒకటి. ఏ కుంభకోణాన్ని అయినా తీసుకోండి. పరోక్షంగానో, ప్రత్యక్షంగానో ఏదోఒక రాజకీయ నాయకుడికి సంబంధం ఉంటుంది. అందులో కొన్ని మాత్రమే బయటికి వస్తున్నాయి. వెలుగు చూసిన కుంభకోణాల్లో కోట్లాది రూపాయలు ప్రజాధనం కొల్లగొట్టినట్లు బయట పడినా, కేసులు పెట్టినా ఆ డబ్బును తిరిగి రాబట్టుకోలేకపోతున్నారు. వేలాది కోట్ల రూపాయలు దగా చేసిన పెద్దలందరూ హాయిగా జీవించగలుగుతున్నారు. ప్రజారోగ్యంపై దాడి చేస్తున్న కల్తీభూతం గురించి అందరికీ తెలిసిందే. పెట్రోలునే తీసుకుందాం. ఎంత పెద్ద ఎత్తున కల్తీ జరుగుతున్నదో జగమెరిగిన సత్యం. పెట్రోలులో కల్తీ వల్ల వినియోగదారుడికి జరుగుతున్న నష్టం గురించి అటుంచితే కాలుష్యం ఎంతగా వెదజల్లుతున్నదో ఎన్ని కోట్లమంది ప్రజల ఆరోగ్యాన్ని బలి తీసుకుంటున్నదో అంచనాలకు అందవని వైద్య నిపుణులే అంగీకరిస్తున్నారు. ఆ పెట్రోలు బంకులు ఎవరివి? ఎవరి పేరుమీద నడుస్తున్నాయి? వెనుక వున్న పెద్దలెవరు? ఆయా ప్రాంతాల ప్రజలకు తెలియని విషయాలేమీ కాదు, బహిరంగ రహస్యమే. ఇక కాంట్రాక్టులు. కోట్లాది రూపాయల వ్యయంతో చేపడుతున్న పథకాల పనుల్లో కాంట్రాక్టరు ఎవరు? ఏ రాజకీయ నాయకుడికి ఏయే కాంట్రాక్టులు వున్నాయో తెలియని విషయాలేమీ కాదు. లాభసాటి వ్యాపారం ఏదైనా, ఎక్కడ ఉన్నా అక్కడ కొందరు రాజకీయ నాయకులు వాలిపోతున్నారు. లాభసాటిగా ఉన్న గోదాముల కేటాయింపులు చూడండి. మద్యం విషయం పరిశీలిస్తే వెనుక ఎవరున్నారో, ఎన్ని వేల కోట్ల రూపాయలు చాటుమాటుగా మారుతున్నాయో తెలియని విషయాలేమీ కాదు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో జరిగిన భాగోతంలో విస్తుపోయే విషయాలు వెలుగు చూసాయి. కోట్లాది రూపాయలు చేతులు మారినట్లు ఆరోపణలు రావడమే కాదు, కేసులు కూడా నమోదు చేశారు. మద్యంలో దేశ వ్యాప్తంగా కూడా కల్తీ విపరీతంగా పెరిగిపోతున్నది. ముఖ్యంగా చీప్‌లిక్కర్ ప్రజారోగ్యాన్ని కబళిస్తున్నది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది అనారోగ్యానికి గురై మంచానికే పరిమితమై కుంగికృశించి అసువులు బాస్తున్నారు. ఇక అన్నింటికంటె ముఖ్యంగా ఈ ప్రభావం విద్యారంగంపై పడుతుండడం ఆందోళనకరం. ఇప్పటికిప్పుడు మొదలైందని చెప్పలేం. ఏనాడో మొదలైనా ఇప్పుడు అదుపు తప్పిపోతున్నది. వారి వ్యాపారాల కోసం కొందరు నేతలు అధికారం ఎక్కడ వుంటే అక్కడ వాలిపోతారు. సిద్ధాంతాలు, నియమ నిబంధనలు, నైతిక విలువలు గాలికి వదిలి రాత్రికి రాత్రే కప్పదాట్లకు పాల్పడుతున్నారు. వారికి కావలసింది వారి వ్యాపారాల అభివృద్ధి,

### ఒక్క మాట

ఆస్తుల పరిరక్షణే ఏకైక ధ్యేయం. అందుకు అనుగుణంగానే అడుగులు వేస్తారు. పేర్లు రాసి వారిని ఇబ్బందిపెట్టడం ఎందుకు కానీ పార్టీ అధికారం కోల్పోగానే క్షణం ఆలోచించకుండా అధికారంలో ఉన్న పార్టీలోకి దూకే పెద్దలను చూస్తూనే ఉన్నాం. ఇలాంటి ఫిరాయింపు దారులను నియోరిచ్ కుబేరులను, వ్యాపారులను పార్టీలు కూడా రెడ్ కార్పెట్ పరిచి ఆహ్వానించి అందలం ఎక్కిస్తున్నాయి. ఈ పార్టీ ఆ పార్టీ అనికాదు దాదాపు అన్ని పార్టీలది అదే పరిస్థితి. వారే కాదు, వారి కుటుంబ సభ్యులను కూడా తమ వారసులుగా రాజకీయ అరంగేట్రం చేయిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఆ పార్టీలోనే ఉండి ఏళ్లతరబడి జెండా మోస్తున్న సామాన్య కార్యకర్తల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతున్నది. కూడూ, గుడ్డ అడక్కపోతే బిడ్డను సాకినట్లు సాకుతామని అన్నట్లుగా ఉంది కార్యకర్తల పట్ల కొన్ని రాజకీయ పార్టీల నేతల వైఖరి. శిక్షణా తరగతులంటారు, రాస్తారోకోలంటారు, చలో కార్యక్రమాలు అంటారు, సమావేశాలకు సభలకు జనాన్ని తరలించాలంటారు ఇలా ఒకటేమిటి? ఎప్పుడూ ఏదో కార్యక్రమంతో నిర్విరామంగా కార్యకర్తలతో పని చేయించుకుంటుంటారు. తీరా ఎన్నికలలో, లేక ఏదైనా పదవులకు ఎంపిక కావలసిన సమయంలో ఈ ఫిరాయింపుదారులు, నియోరిచ్ కుబేరులు ప్రత్యక్షమై తన్నుకుపోతున్నారు. పైకి ఏమనలేకపోయినా జీతభత్యం లేని ఈ సేవలు ఇంకెన్నాళ్లు? అనేవారి సంఖ్య పెరిగిపోతున్నది. అందుకే కొన్ని పార్టీల్లో దిగువ స్థాయి కార్యకర్తలు తగ్గిపోతున్నారు. అయితే ఏనాటికైనా తమ సేవలను గుర్తించకపోతారా? ఏదో ఓ పదవి రాకుండా పోతుందా? అనే ఆశతో కొందరు ఈ రాజకీయ యజ్ఞంలో పోరాటం చేస్తూ ఇల్లూ, ఒళ్లూ గుల్ల చేసుకుంటున్నారు. దీనికి తోడు సినిమా గ్లామర్ కూడా తోడవుతున్నది. గతంలో లేదని కాదు, రానురాను పెరిగిపోతుండడంలో కొందరు నాయకులు సైతం అయోమయంలో పడుతున్నారు. పొరుగున వున్న తమిళనాడులో చూస్తున్నాం. తమిళనాడు రాజకీయాలన్నీ సినిమారంగం చుట్టే తిరుగుతున్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కూడా విస్తరిస్తున్నాయి. కేంద్ర పెద్దలు కూడా వారిని ఎలా ఆకట్టుకోవాలనే ప్రయత్నంలో మునిగితేలుతున్నారు. ఇక తెలుగు రాష్ట్రాలకు సంబంధించి తెలుగుదేశం పార్టీని స్థాపించి ఆనాడు అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో వున్న వ్యతిరేకతతో తన సినీ గ్లామర్‌ను కలగలిపి ప్రజాభిమానం సంపాదించి అధికారాన్ని దక్కించుకున్నారు ఎన్టీ రామారావు. అంతకుముందుగానీ, ఆ తరువాతగానీ ఎంతోమంది సినిమా రంగానికి సంబంధించినవారు రాజకీయాలకు వచ్చినా తమ తమ పరిధుల్లో వ్యవహరించేవారు. ఒంగోలు పార్లమెంటు స్థానానికి సినీ నటుడు కొంగర జగ్గయ్య 1967లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. అయితే జగ్గయ్య సినీ గ్లామర్‌ను ఉపయోగించుకుని రాజకీయాల్లోకి రాలేదు. సాహిత్యాన్ని ఒక తపస్సుగా ఆరాధించి రవీంద్రనాథ్ ఠాగూర్ 'గీతాంజలి'ని ఆయన పద్య రూపంలో రచించారు. సాహితీ రంగంలో ఆయన ప్రావీణ్యతను, విజ్ఞానాన్ని గుర్తించిన ఆనాటి కాంగ్రెస్ నేత కొత్త రఘురామయ్య అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు పరిచయం చేయడంతో ఆయన జోక్యం చేసుకుని టికెట్టు కేటాయించారు. జగ్గయ్య రాజకీయ రంగ ప్రవేశం ఆనాడు ఎలాంటి హంగామాలు జరగలేదు. అలాగే పదవీకాలం అనంతరం నిశ్శబ్దంగా రాజకీయాల నుంచి నిష్క్రమించారు. తన వారసులుగా తన కుటుంబ సభ్యులెవరినీ ఆ ప్రాంత ప్రజల నెత్తిపై పెట్టేందుకు ప్రయత్నించలేదు. తన ఎన్నికల ప్రచారం కోసం ఏ సినిమా యాక్టర్‌నూ రమ్మని కోరలేదు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. అగ్రనటుల సంగతి అటుంచి ప్రజల్లో కొద్దో గొప్పో పేరున్న చిన్నాచితక నటులను కూడా ప్రజలను ఆకర్షించడంలో ఎలా ఉపయోగించుకోవాలనే ఆరాటంలో రాజకీయ పార్టీలు పోటీ పడుతుండడం దురదృష్టకరం. సినిమా యాక్టర్లు రాజకీయాల్లోకి రాకూడదని, రారాదని చెప్పడం లేదు. స్వతంత్ర భారతావనిలో భారత పౌరులు ఎవరైనా రాజకీయ రంగంలోకి ప్రవేశించవచ్చు. అందులోనూ కళామతల్లికి వారు చేస్తున్న సేవలను ప్రజలకు వారు అందిస్తున్న వినోద, విజ్ఞానాలను విస్మరించలేం. ఇందులో మరో అభిప్రాయానికి తావులేదు. కానీ తాము చేస్తున్న కళాసేవను ఆరాధించే తమ అనుచరుల అభిమానాన్ని ఓట్లుగా మలిచి ఫలానా పార్టీకి ఓటు వేయమని చెప్పడం ఎంతోవరకు సమంజసమో వారే విజ్ఞతతో ఆలోచించాలి. మొత్తంమీద రాజకీయ రంగం రానురాను కలుషితమైపోతున్నది. గత పదేళ్లుగా రాజకీయ పరిస్థితులను పరిశీలిస్తే కప్పదాట్లు ఎందుకు ఎక్కువవుతున్నాయో మనసు పెట్టి ఆలోచిస్తే అందరికీ అర్థమవుతుంది. ప్రజల్లో చైతన్యం వస్తే తప్ప ఈ పరిస్థితుల్లో మార్పు వచ్చే అవకాశాలు లేవు. ●

# ఇంటర్నెట్ కాదు క్రీడా నెట్‌లను విస్తరింప చేయాలి

తిరుమలశెట్టి సాంబశివరావు

మన ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో ప్రైవేట్ టెలికాం సంస్థలకు పలు రాయితీలు ఇస్తుంటే ఆ సంస్థ సంఖ్య ఇబ్బడిముబ్బడిగా పెరగటమే కాక వాటి మధ్యపోటీ కూడా ఎక్కువై, మొబైల్ ఛార్జీలు విపరీతంగా తగ్గాయి. చివరికి ఒక సంస్థ కూడా నెలకు కేవలం 153 రూపాయల పథకం ప్రవేశపెట్టి మొబైల్ ఫోన్లోరోజుకి ఎంత సమయమైనా మాట్లాడే అవకాశమే గాక రోజుకి ఒక జిబి నెట్, 100 ఉచిత మెసేజ్‌ల సదుపాయం అందిస్తుంది. ఈ అపరిమిత కాల్స్ పథకాల ప్రలోభాలతో అధిక సెల్‌ఫోన్ సంభాషణలు ఆరోగ్యానికి హానికరం అనీ తెలిసి కూడా కొందరు, తెలియక మరి కొందరు గంటల కొద్దీ, అవసరాన్ని మించి మాట్లాడుతూ తమ సమయాన్నేగాక అవతలివారి విలువైన సమయాలను కూడా వృధా చేస్తున్నారు. స్మార్ట్‌ఫోన్లు, ఇంటర్నెట్‌లు చౌకగా అందరికీ అందుబాటులోకి వచ్చి కొంత ప్రయోజనం ఉన్నా వాటిలో ప్రసారమయ్యే విశృంఖల, అశ్లీల వీడియోలతో పిల్లలు, పెద్దలు కూడా పెడదారి పడుతున్నారు. సెల్‌ఫోన్‌కు యువత బానిసలుగా మారి క్రీడలకు దూరమై అనారోగ్యాల పాలైపోతున్నారు. ఫేస్‌బుక్, ట్విట్టర్ల వంటి వాటివల్ల ఛాటింగ్‌లు, చీటింగ్‌లు యూట్యూబ్‌ల్లో అనవసర వ్యక్తిగత విషయాలు ఉన్నవీ, లేనివీ ప్రచారం చేయడం ఎక్కువైంది. మొబైల్ డేటా అతి చౌకగా ప్రజలకి అందించే అతికొద్ది దేశాల్లో మనదేశ కూడా ఉన్నదట. ఒకనాడు నిమిషానికి పది రూపాయలకుపైగా ఉన్న సెల్‌ఫోన్ ఛార్జీలు నేడు కొద్ది పైసలకే తగ్గించారు. ఇది బియ్యం, గోధుమలు, పప్పుదినుసులు, గ్యాస్ వంటి చౌకగా అందించాల్సిన నిత్యావసర సరుకు కాదు. ఈ చౌకమొబైల్ పథకాల వలన కొన్ని టెలికాం సంస్థలు నష్టాల పాలై ప్రభుత్వానికి చెల్లించాల్సిన వేల కోట్ల రూపాయలు బకాయిపడుతున్నాయి. కనుక సెల్‌ఫోన్ల అతి వినియోగం, దుర్వినియోగం నియంత్రణకు అన్ని పథకాలకు పరిమిత కాల్స్ పెట్టి ఆ తర్వాత నిమిషానికి కనీసం ఇరవై పైసలైనా వసూలు చేస్తే టెలికాం సంస్థలకు కూడా నష్టాలు తగ్గి, ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ఇక క్రీడా నెట్ విషయానికి వస్తే యువత తీరిక వేళల్లో క్రీడా మైదానాలు, క్రీడా సౌకర్యాలు లేక మత్తుమందులా స్మార్ట్‌ఫోన్లకి బానిసలవుతున్నారు. జనాభాపరంగా ప్రపంచంలోనే అగ్రస్థానానికి చేరిన మనదేశం క్రీడారంగంలో చైనా, జపాన్ వంటి పొరుగుదేశాల కంటే కూడా చాలా వెనుకబడి ఉంది. గతంలో హైస్కూల్, కాలేజీల్లో విశాలమైన క్రీడా మైదానాలు ఉండేవి. పాతతరం వారు నిత్యం ఆటలాడుకోవటం, విద్యాలయాలకు నడిచివెళ్లడం జరిగేది. అందుకే షుగర్, బిపి వంటి జబ్బులకు దూరంగా ఉన్నారు. నేటి చదువులేమోబండెడు సిలబస్, అపార్ట్‌మెంట్లు, ఇరుకు సందుల్లో విద్యాలయాలు, పట్టణాల్లో ఎక్కడో ఒక స్టేడియం, అందరికీ అందుబాటులోఉండదు. నేడు మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు దేశ ఆర్థికాభివృద్ధి, జిఎస్టీ వంటి పన్నులవల్ల ఆదాయం విపరీతంగా పెరిగిపోతోంది. కనుక ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి అక్కడ క్రీడా మైదానాలను ఏర్పాటు చేస్తే యువత తీరిక వేళల్లో ఆటలాడుకునే సౌకర్యం కలగటమేకాక ప్రభుత్వ భూములు కబ్జాలకు గురికాకుండా ఉంటాయి. కండగలవాడే మనిషోయ్ అని మన గురజాడ వారు చెప్పినట్లు యువత ఆరోగ్యవంతంగా తయారై క్రీడా రంగంలో కూడా వృద్ధి చెందితే అగ్రరాజ్యాలతో పోటీపడుతుంది. ●

# నాణ్యమైన విద్య అందరికి అందించలేమా?

జి.వెంకటేశ్వరరావు

వేద కాలంలో రాచరిక పాలనలో కొందరికే పరిమితమైన విద్య ప్రజాస్వామ్యం సార్వత్రీకరించి అందరికీ విద్యఅనేది ఆధునిక ప్రజాస్వామ్య దేశాల లక్షణమైంది. ప్రపంచాన్ని మార్చడానికి అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య అని హక్కుల సూర్యుడు నెల్సన్ మండేలా అంటారు. తమ పౌరులందరికీ విద్యను అందించడం ద్వారా నాణ్యమైన జీవితం గడిపేలా చేయడం రాజ్యం బాధ్యత అని ప్రముఖ గ్రీకుతత్వవేత్త ప్లేటో ప్రవచించారు. భారతదేశం 75 సంవత్సరాల అమృత ఉత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో కూడా వందశాతం అక్షరాస్యతను సాధించడానికి ఆమడదూరంలో ఆగిపోయింది. ఆరు నుండి 14 సంవత్సరాలలోపు గల అందరికీ ఉచిత సార్వత్రిక విద్యను రాజ్యాంగం అమల్లోకి వచ్చిన పది సంవత్సరాలలోపు అందించాలని రాజ్యాంగ నిర్మాతలు ఆశించి ఆర్టికల్ 45ద్వారా ఆదేశ సూత్రాలలో పొందుపరిచారు. యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ 1959 నవంబరు 20న ఆర్టికల్ 29 ద్వారా ఆరు నుండి 14 సంవత్సరాలలోపు అందరికీ విద్య హక్కుగా అందించాలని సూచించింది. భారతదేశంలో అర్థశతాబ్దంపాటు అనేక మంది విద్యావేత్తలు, సామాజికవేత్తలు కృషి ఫలితంగా 2002లో 86వ రాజ్యాంగ సవరణ ద్వారా 21ఏ ఆర్టికల్ చేర్చడంతో విద్యాహక్కును ఈ దేశ పౌరులు పొందగలిగారు. కానీ నేటికీ ఆరు నుండి 14 సంవత్సరాలోపు పిల్లలు 13మిలియన్ల మంది బడిముఖం చూడని వారు ఉన్నారనే వాస్తవం దేశం రాజ్యాంగ లక్ష్యాలను సాధించడంలో తడబాటును తెలియచేస్తుంది. విద్యాహక్కు చట్టం చేసి 13 సంవత్సరాలు గడిచినప్పటికీ విద్యాహక్కును పొందలేని అభాగ్యులు దేశంలో నేటికీ ఉన్నారు. వీరిలో కూడా ఎస్సీ, ఎస్టీలు ఆ తర్వాత బిసిలు అధికశాతంగా ఉండడం శోచనీయం. బడిలో చేరిన పిల్లలు కూడా పదవ తరగతిలోపే 12.6శాతం మంది, ఎనిమిదో తరగతిలోపు మూడు శాతం మంది, ఐదో తరగతి లోపు రెండు శాతం మంది యుడిఐఎస్‌ఇ 2021-22 ప్రకారం పాఠశాల వదిలి బాల కార్మికులుగా మారుతున్నారు. మన రాష్ట్రంలో ఇది మరింత ఎక్కువగా పదో తరగతిలోపు 16.7 శాతం మంది బడి మానేస్తున్నారు. పాఠశాలలో చేరిన పిల్లలకు కూడా నాణ్యమైన విద్య అనేది ఎండమావిగానే మారింది అని ఎఎస్ఇఆర్ రిపోర్టు 2022 ద్వారా స్పష్టం అవుతుంది. రెండవ తరగతి పాఠ్యపుస్తకాన్ని చదవగలిగిన మూడవ తరగతి పిల్లలు 20.5 శాతం, ఐదవ తరగతి పిల్లలు 43.8 శాతం మంది మాత్రమే ఉన్నారు. 69.6శాతం మంది ఎనిమిదవ తరగతి పిల్లలు మాత్రమే చాలా సాధారణమైన టెక్స్ట్‌ని చదవగలుగుతున్నారు. మూడో తరగతిపిల్లల్లో తీసివేతలు చేయగలిగిన వారు 25.9శాతం ఐదోవ తరగతి పిల్లల్లో భాగాహారం చేయగలిగిన వారు 25.6 శాతం, ఎనిమిదో తరగతి పిల్లల్లో భాగాహారం చేయగలిగినవారు 44.7 శాతం మాత్రమే ఉన్నారు అని ఎఎస్ఇఆర్ రిపోర్టు తెలియచేస్తుం



ది. ఈ రిపోర్టులోనే అంకెలు నాణ్యమైన విద్య అందించడంలో ప్రభుత్వాల బాధ్యతను స్పష్టంగా తెలియచేస్తుంది. ఉపాధ్యాయుల కొరత, అదేవిధంగా 65.5శాతం పాఠశాలలో రెండు లేదా అంతకంటే ఎక్కువ తరగతులు ఒకే తరగతి గదిలో బోధించడం అనేది విద్య నాణ్యతలో లోపాలకి కారణాలు. ప్రపంచంలోనే అత్యధికంగా పేదలు 228.9 మిలియన్లమంది ఉన్న దేశం భారతదేశం ఆక్స్‌ఫామ్ నివేదిక 2022 తెలియచేస్తుంది. ఈ కేంద్ర ప్రభుత్వకాలంలో సంపద పంపిణీలో తీవ్ర అసమానతలు విద్యాభివృద్ధికి తీవ్ర ఆటంకంగా ఉన్నాయి. నివేదిక ప్రకారం దిగువ నుంచి 50శాతం ప్రజల వద్ద దేశ సంపదలోమూడుశాతం ఉంటే, మొదటి 30శాతం మంది వద్ద సంపదలో 90శాతం పోగుబడి ఉంది. అంతేకాక మొదటి పదిశాతం మందివద్ద 80శాతం సంపద పోగుపడిందంటే అసమానతలు ఎంత తీవ్రస్థాయిలో ఉన్నాయో అర్థం అవుతుంది. మొదటి ఒక శాతంమంది వద్ద 45.6 శాతం దేశసంపద కేంద్రీకృతమైంది. పిల్లలందరినీ పాఠశాలలో చేర్చడానికి అవసరమైన 1.4 లక్షల కోట్ల నిధిని మొదటి వంద మంది బిలియనీర్లపై 2.5 శాతం టాక్స్ వసూలు చేయడం లేదా మొదటి పది మంది బిలియనీర్ల వద్ద ఐదుశాతం చొప్పున పన్నువిధించడం ద్వారా రాబట్టవచ్చు. కానీ కేంద్ర ప్రభుత్వ పన్నుల విధానం, అసమానతలు మరింత పెంచేవిధంగా ఉన్నాయి. కొఠారి కమిషన్ సార్వత్రిక విద్యను సాధించడం కోసం జిడిపిలో ఆరుశాతం నిధులు కేటాయించాలని సూచించింది. కానీ ఇప్పటివరకు జిడిపిలో మూడుశాతానికి మించి నిధులను కేటాయించకపోవడం పాలకులకు రాజ్యాంగ లక్ష్యాల సాధనలో చిత్తశుద్ధిని తెలియచేస్తుంది. బడ్జెట్లో అత్యధిక నిధులను కేటాయిస్తున్న కేరళ ప్రభుత్వం దేశంలోనే సార్వత్రిక ప్రాథమిక విద్యను సాధించిన మొదటి రాష్ట్రంగా ప్రకటించింది. 1990 నూతన ఆర్థిక సంస్కరణలు ప్రారంభమైన తర్వాత ప్రభుత్వం తనబాధ్యత నుండి తప్పుకుని విద్యారంగాల్లో ప్రైవేటీకరణ విధానాలు ప్రవేశపెట్టడంతో దేశంలోనే కుటుంబ ఆదాయంలో అధికశాతం విద్యకు ఖర్చు చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. అంతేకాక ఈ ప్రైవేటీకరణ వలన సమానత్వాన్ని సాధించడానికి బదులు విద్యలోఅసమానతలు ఆర్థిక అసమానతలకు కారణంగా మారింది. రాష్ట్రంలోజీవో 117 పేరుతో పాఠశాలలో విలీనం, ఉపాధ్యాయుల పోస్టులు కుదింపు దీనిలో భాగంగానే చూడాలి. భారతదేశంలో సామాజికంగా బాలికలకు విద్యను అందించడంలో తల్లిదండ్రుల అభిప్రాయాలు బాలికల విద్యకు ఆటంకంగా ఉన్నాయి. పాఠశాల స్థాయిలో బాలికలు బడి మానేయడానికి పాఠశాలలో టాయిలెట్ల సౌకర్యం లేకపోవడం పాఠశాల అనంతరం ఇంటి పనులు చేయవలసి రావడం, బాలికల రక్షణకు సంబంధించిన ఆందోళన వంటి కారణాలు చదువుకు ఆటంకంగా ఉన్నాయి. ఆధునిక డిజిటల్ యుగంలో విద్యార్థుల మధ్య డిజిటల్ విభజన కూడా విద్యా అసమానతలకు కారణం అవుతుంది. మానవాభివృద్ధి సూచీలో 191 దేశాల్లో 132వస్థానానికి భారతదేశం పడిపోవడం అనేది దేశఅభివృద్ధిలోని డొల్లతనాన్ని తెలియచేస్తుంది. దేశ అక్షరాస్యతను 100 శాతం పెంచడానికి, అందరికీ విద్య నుండి అందరికీ నాణ్యమైన విద్య దిశగా పయనించడానికి ప్రధాన అవరోధాలుగా ఉన్నసంపద పంపిణీని సరిచేయడం, విద్యారంగానికి జిడిపిలో ఆరు శాతం నిధులు కేటాయించడం, లింగ వివక్షతరూపుమాపడం, పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలు పూరించడం, టాయిలెట్ల వంటి ప్రాథమిక సౌకర్యాలను పెంచడం ద్వారా మాత్రమే భారతదేశం నిజమైన అభివృద్ధిని సాధించగలదు. ●

# అవగాహన...లో రక్షాబంధన్ దినోత్సవం

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : రక్షాబంధన్ దినోత్సవం రోజున కట్టే రాఖీ పరమార్థం ఏకష్టం వచ్చినా రక్షణగా నిలిచేందుకు నేనున్నానని సోదరికీ ధైర్యం చెప్పటం,ప్రతిన చేయడం రక్షాబందన్ అని అవగాహన మనమూ పాడుదాం రండి బృందసభ్యులు అభిప్రాయపడ్డారు.సంస్థ కార్యాలయంలో మహిళా సభ్యులు హాజరైన సభ్యులకు రాఖీలు కట్టి తమ సోదరభావాన్ని చాటి చెప్పారు.గాయకుడు బి.పోతురాజు మాట్లాడుతూ స్త్రీశక్తి స్వరూపిణి,ఆశక్తిని ఆరాదిస్తే ఆ తల్లిమనకు కూడా శక్తిని ఇస్తుందనేది నమ్మకమని ఆక్రమంలో వచ్చిందే రాఖీపండుగ అన్నారు.రచయిత్రి ఎవికే సుజాత మాట్లాడుతూ మహిళలు ఏమతానికి,వర్గానికి చెందినవారైనా వారంతా తమ తోబుట్టువులే అన్న భావం వ్యాప్తికోసం రక్షాబంధన్ దినోత్సవాన్ని నిర్వహిస్తుంటారన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ రక్షాబందన్ అంటే ఖరీదైన రాఖీ కట్టడం,బహుమతులు ఇవ్వటం కాదని స్త్రీ పురుషులు ఏ ఆపదవచ్చినా అండగా నిలబడి సహకరించుకోవాలన్న పరమార్థాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమ ంలో అన్నా చెల్లెళ్ళ అనురాగానికి సంబంధించిన పాటలను భాగ్యలక్ష్మి,వెంకట్రావు,నారాయణలు ఆలాపించారు.

గుంటూరు వార్త

వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో




# జెమిలి ఎలక్షన్లు వస్తే ఎవరైనా ఎదుర్కోవాల్సిందే

### బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

**తెనాలి, సెప్టెంబర్ 1, ప్రభాత వార్త :** నాలుగురోజుల పాటు పార్లమెంట్ సెషన్స్ జరగబోతున్నాయని ఈ అంశంలో జెమిలీ ఎలక్షన్స్ అనే ప్రచారం జోరుగా జరుగుతుందని జెమిలీ ఎలక్షన్స్ వస్తే ఎవరైనా ఎదుర్కోవాల్సిందేనని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి అన్నారు. ఎక్ భారత్ శ్రేష్ఠ భారత్ నినాదంతో ప్రధాని



నరేంద్రమోదీ చేపట్టిన అమృత ఉత్సవాల్లో భాగంగా దేశ నలుమూలల నుండి మట్టి సేకరణ కార్యక్రమం కొనసాగుతున్న నేపథ్యంలో శుక్రవారం తెనాలి మండలం కొలకలూరు గ్రామంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి మట్టి సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కొలకలూరు గ్రామానికి పర్యటన నిమిత్తం వచ్చిన పురందేశ్వరికి నందివెలుగు అడ్డ రోడ్డు నుండి కొలకలూరు గ్రామం వరకు బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. జిల్లా పార్టీ అధ్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ నాయకత్వంలో కార్యకర్తలు సమక్షంలో ముందుగా గ్రామంలో బిజెపి పార్టీ జెండాను ఆవిష్కరించి పురందేశ్వరి అనంతరం గ్రామంలో ప్రతి ఇంటి వద్ద, అదే విధంగా కళాశాలలో మట్టి సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ రాజకీయాలకు తావులేకుండా దేశంలోని ప్రతి ఇంటి వద్ద నుండి మట్టిని సేకరిస్తున్నామన్నారు. ఈనెల 15వరకు మట్టి సేకరణ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. పార్లమెంట్ సెషన్స్ ఈనెల 18నుండి నిర్వహించనున్న నేపథ్యంలో జెమిలీ ఎలక్షన్ల ప్రచారం జరుగుతుందని, జెమిలీ ఎలక్షన్లు వస్తే ఎవరైనా ఎదుర్కోవాల్సిందేనన్నారు. ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ నినాదంతో దేశంలో నలుమూలల నుండి మట్టి సేకరించి ఢిల్లీల్లో ఓ ప్రాంతంలో ఆ మట్టిని ఉంచడం జరుగుతుందని ఆ ప్రాంతంలో మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. యావత్తు ప్రజానీకం ఈ కార్యక్రమానికి సహకరించాలని జయప్రదం చేయాలన్నారు. ఆమె వెంట బిజెపి నాయకులు చందు సాంబశివరావు, బిట్రా శివన్నారాయణ, తులసీరామచంద్రప్రభు, జయప్రకాష్ నారాయణ, సాధినేని యామిని, మాగంటి సుధాకర్ యాదవ్, మైలా హరికృష్ణ, బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు వంశీ, వనమా నరేంద్ర, భాస్కర్, కె.భావన్నారాయణ, కె.రమేష్, మంచాల రత్నరాజు, నన్నపనేని హరీష్ పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం విషేశంగా కృషి చేస్తుంది

**బాపట్ల, సెప్టెంబంర్, 1, ప్రభాతవార్త :** రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం విషేశంగా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష అన్నారు.వైఎస్ఆర్ రైతుభరోసా పిఎం కిసాన్ 5వ ఏడాది తొలి విడుత పెట్టుబడి నిధి మే నుంచి ఆగస్టు నెల వరకు కురిసిన అధికవర్షాలకు నష్టపోయిన పంటలకు ఇన్‌పుట్ సబ్సీడీ పంపిణి కార్యక్రమాన్ని శుక్రవారం తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుంచి వైఎస్ జగన్ వర్చువల్ విధానంలో బటన్ నోక్కి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా తొడుగా ప్రభుత్వం నిలుస్తుందన్నారు. జిల్లాలో వరుసగా ఐదవ సంవత్సరం మొదటి విడత కింద రూ.1లక్షా70వేల 965 మంది రైతులకు రూ.94.03 కోట్లను విడుదల చేసిందన్నారు. అదే విధంగా 16వేల 393 మంది కౌలు రైతులకు ఐదవ సంవత్సరం వైఎస్ఆర్ రైతు భరోసా మొదటి విడతగా రూ.12.29 కోట్ల నగదును నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసిందన్నారు. వైఎస్ఆర్ రైతు భరోసా ,పిఎం కిసాన్ పదకం ద్వారా ప్రతి రైతు కుటుంబానికి సాగు పెట్టుబడి నిది రూ.13500 చోప్పున ప్రభుత్వం పంపిణి చేసిందన్నారు. అదే విధంగా ఎస్సీ,ఎస్టీ బీసి మైనార్టీ కౌలు రైతులు అర్ఓఎఫ్ఆర్ పట్టాలు పొందిన రైతులకు కూడా ప్రభుత్వం నిధులు ఇచ్చిందన్నారు. రైతుల పక్షపాతి ప్రభుత్వంగా పాలన సాగుతుందని ఎమెమ్మెల్సీ పోతుల సునీత తెలిపారు.రైతులకు వ్యవసాయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారన్నారు.వివిధ రాయితీలను అందిస్తూ వ్యవసాయ రంగానకి ఎంతగానో ప్రోత్సహిస్తు




లబ్ధిదారులకు రైతు భరోసా నగదు చెక్కును పంపిణి చేస్తున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష,ఎమ్మెల్యే కోనా,ఎమ్మెల్సీ పోతుల సునీత

న్నారన్నారు. వ్యవసాయ రంగంలో రైతులుకు అన్ని విధాలుగా ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని శాసన సభ్యులు కోనా రఘుపతి తెలిపారు. కౌలు రైతులకు మేలు చేయాలనే లక్ష్యంతో అనేక పదకాలను ప్రవేశపెట్టారన్నారు. సాగు చేస్తున్న ప్రతి రైతుకు అధిక లబ్ది చేకూర్చేలా పాలన సాగిస్తున్నారన్నారు. ఆగస్టు మాసంలో వర్షాలు తక్కువగా ఉన్నందున నీటి వినియోగంలో అశ్రద్ధ వహించవద్దని రైతులకు చూసించారు. నీటి విడుదల తక్కువగా ఉన ్నందున సాగర్‌ఆయకట్టు చివరి భూములకు నీరు అందించేలా వారబంది విదానం అమలు కానుందన్నారు. ఎత్తిపోతల పథకాలతో నీటి విడుదలకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. 40 టిఎంసీల నీరు సాగర్‌నుంచి విడుదల కావల్సి ఉండగా కేవలం 20 టిఎంసిల నీరు వచ్చే పరిస్థితి ఉందన్నారు. పోలవరం పట్టిసీమ నుంచి ప్రత్యేక మోటార్ల ద్వారా నీరు తెచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. సెప్టెంబర్ మాసంలో వర్షాలు కురిసేఅ వకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహామండలి చైర్మన్ దశరద మహారాజు,వ్యావాసాయశాఖ అధికారి షేక్ అబ్దుల్ సత్తార్,ఉద్యాన వనశాఖ ఏడి జనమ్మ, ఎపిఎం ఐపి పిడి రమణ,రైతులు పాల్గొన్నారు.













# రోల్‌బాల్ క్రీడల్లో అంతర్జాతీయ పోటీల్లో మరిన్న పతకాలు సాధించాలి

**గుంటూరు స్పోర్ట్స్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** రోల్‌బాల్ క్రీడల్లో జాతీయ,అంతర్జాతీయ పతకాలు సాధించాలని చీఫ కోచ్ వెంకటేశ్వరరావు ఆకాంక్షించారు.రోల్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో అండర్-17,అండర్ 14సౌత్‌జోన్ పోటీల్లో పాల్గొంటున్న సందర్భంగా క్రీడాకారులను స్థానిక బిఆర్ స్టేడియంలో ఆయన అభినందించారు.ఈ సందర భంగా ఆయన మాట్లాడుతూ పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను అన్ని విధాలుగా సహాకారం అందిస్తామని హామీ ఇచ్చారు.అసోసియేషన్ కార్యదర్శి అనిల్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 2,3తేదీల్లో కర్ణాటక,శివగంగ స్టేడియంలో జరుగుతున్న సౌత్‌జోన్ పోటీల్లో అండర్ 17బాల బాలికల జట్టు పాల్గొంటారని అలాగే సెప్టెంబర్ 16న తమిళనాడులో జరిగే పోటీల్లో అండర్ 14జట్లు పాల్గొంటుందని వివరించారు.ఆగస్టు 6న బిఆర్ స్టేడియంలో ఎంపికల కార్యక్రమం జరిగిందని ఆ జట్టును పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.సౌత్‌జోన్ పోటీల్లో ప్రతిభ చూపిన వారిని జాతీయ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.అసోసియేషన్ చైర్మన్ చంద్రమౌళి ఆధ్వర్యంలో ఎంపికలు జరిగాయని తెలిపారు.కార్యక్రమంలో బి.ఆర్.స్టేడియం అండర్ 17 కోచ్ అబ్దుల్ కలాం,మేనేజర్ లలిత ప్రియ,క్రీడాకారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యార్డుకు 15వేలకు పైగా మిర్చిబస్తాల రాక

**గుంటూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 15,010 బస్తాల మిర్చి శుక్రవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 17,251 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 9,797 బస్తాల మిర్చి నిల్వ ఉంది. కామన్ వెరైటీ 334 రకం రూ.10,000నుంచి 22,000వరకు,ఐదవ నంబర్ రకం రూ.9,000నుంచి 21,500 వరకు, 273 నంబర్ రకం రూ.10,000 నుంచి రూ.19,000 వరకు, 341 నంబర్ రకం రూ.10,500 నుంచి 22,000 వరకు, తేజ రకం రూ.9,500నుంచి రూ.24,200 వరకు, బాడిగి రూ.12,500 నుంచి 25,000వరకు, తాలురకం రూ.6,000 నుంచి రూ.14,000 వరకు ధరపలికింది.




# విఆర్ఏలకు డిఏ మంజూరుపై హర్షం

**గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** ఏపి డైరెక్టు రిక్రూట్‌మెంట్ విఆర్ఎ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బుర్రి సుధాకర్ సారధ్యంలో విఆర్ఎలకు డిఏ రూ.500లు మంజూరు చేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నిర్ణయం తీసుకున్నందుకు తన హర్షం తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంలో జీఓ రావడానికి కృషిచేసిన ఏపిజిఇఎఫ్ చైర్మన్ కాకర ్ల వెంకటరామిరెడ్డి ని కలసి పుష్పగుచా ్ఛన్ని అందించి కృతజ్ఞతలు తెలిపారు.ఇలాంటి మేలు చేసిన ముఖ్యమంత్రి నిండూ నూరేళ్ళు దేవుడు దీవించాలన్నారు.ఇదే సమయంలో అర్హత కలిగిన విఆర్ఎలకు 104జిఓ ప్రకారం పదోన్నతులు కల్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో పి.జోసఫ్,ఎం ఆనంద్,ఎం.విక్రాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్విరాన్‌మెంటల్ టెక్నాలజీపై అంతర్జాతీయ సదస్సు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబరు1, ప్రభాతవార్త:** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎంఎస్ఎంఇ) హైద్రాబాద్, ఏఎన్‌యు ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ విభాగాలు సంయుక్తంగా అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు సదస్సు ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ పి.బ్రహ్మాజీరావు తెలిపారు. ఈసదస్సుకు సంబందించిన బ్రోచర్‌ను శుక్రవారం వీసి ఆచార్య పి.రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్రహ్మాజీరావు మాట్లాడుతూ ఈనెల 14,



15 తేదీల్లో గుంటూరులో జరిగే ఈ సదస్సుకు భారతప్రభుత్వ ఎంఎస్ఎంఇ మంత్రిత్వ శాఖ ఇంటర్నేషనల్ కార్పొరేషన్ స్కీమ్ సహకారం అందిస్తుందన్నారు. సదస్సు ఎస్ఎంఇ ఎన్విరాన్‌మెంట్ టెక్నాలజీకి సంబందించిన పాలసీలపై చర్చలు జరుగుతాయన్నారు. ఇన్నోవేషన్, క్లీన్ టెక్నాలజీ, ఆర్థికాభివృద్ధి, సస్టెనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ వంటి 7 ముఖ్యఅంశాలపై సదస్సు జరుగుతుందన్నారు. సదస్సులో పరిశోధన పత్రాలు సమర్పించేవారు ఈనెల 10వ తేదీలోగా సమర్పించాలన్నారు. ఈ సందర్భంలో విభాగం అధ్యాపకులు ఆచార్య ఎవివిఎస్. స్వామి, అతిధి అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు.

# జిల్లా అథ్లెటిక్స్ ఎంపికలకు విశేష స్పందన

**గుంటూరు స్పోర్ట్స్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో బి.ఆర్.స్టేడియంలో జరిగిన జిల్లా అథ్లెటిక్ ఎంపికలకు జిల్లా వ్యాప్తంగా విశేష స్పందన లభించింది.ఈ ఎంపికలు అండర్-14,16,18,20బాలబాలికల విభాగాల్లో నిర్వహించినట్లు జిల్లా అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి



జివిఎస్ ప్రసాద్ తెలిపారు.ఈ ఎంపికల నుంచి జిల్లా అథ్లెటిక్స్ జట్టుకు ఎంపికచేసి సెప్టెంబర్ 20నుంచి ఏలూరులో జరిగే ఏపి స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్‌లో పాల్గొంటారని తెలిపారు.ఈ ఎంపికల్లో గత సంవత్సరం జరిగిన రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ పోటీలో ్ల 4స్థానం రికార్డును పరిగణనలో తీసుకొని ఎంపిక విధానం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఈ ఎంపికల్లో వివిధ పాఠశాలలకు చెందిన పిఈటీలు శరత్‌బాబు,కె.రాజు, సిహెచ్‌వి రాజు,కోచ్‌లు కె.రవి,జి.జె.కిషోర్,మోహన్, మీరావలి,తదితరులు పాల్గొన్నారు.







వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో







# రోడ్డు ప్రమాదాల నివారణకు రిఫ్లక్టర్స్ వాడాలి

**నరసరావుపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాల నివారణకు రిప్లక్టర్స్ వాడాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంక ర్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో రోడ్డు సేఫ్టీ ఎన్‌జిఓ అధ్యక్షులు ఆర్.కె.దుర్గపద్మజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు పలు సూచనలు చేశారు. కళాశాలల్లో రోడ్డు సేఫ్టీపై అవగాహన కల్పించాలన్నారు. వాహనదారులు తప్పని సరిగా రిప్లక్టర్స్ వాడాలన్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధికారులు రాజా నాయక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.





## రీ సర్వేపై రైతులు అవగాహన పెంచుకోవాలి

- తహశీల్దార్ శ్రీకాంత్ కేదార్‌నాథ్



**పొన్నూరు, సెప్టెంబర్ 1,ప్రభాత వార్త:** రైతులు రీ సర్వేపై అవగాహన పెంచుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ కోరారు. మండల పరిధిలోని ఉప్పరపాలెం గ్రామంలో రీ సర్వేపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ సుమారు 115ఏళ్ళ తర్వాత రీ సర్వే జరుగుతుందన్నారు. బ్రిటీష్ కాలంలో జరిగిన సర్వే ప్రకారమే ఇప్పటి వరకు మన సర్వే నెంబర్లు, తదితర రికార్డులు ఉన్నాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రీ సర్వే చేసి భూ సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో డ్రోన్ ద్వారా ఛాయా చిత్రాలను తీయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రధాన్యతా క్రమంలో ఛాయా చిత్రాలను తీసుకొని క్షేత్రస్థాయిలో రైతుల సమక్షంలో హద్దులు నిర్వహించేందుకు అధికారులు గ్రామాల్లో పర్యటిస్తున్నారన్నారు. వారికి రైతులు సహకరించి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. సభలో మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, విఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

## భారత్ - యూకే సంబంధాలు మరింత బలోపేతం!!

- బ్రిటీష్ డిప్యూటీ హైకమీషనర్ గారెత్ విన్ ఓవెన్



**పొన్నూరు, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:** భారత్ దేశం వేదికగా జరగబోయే జీ20 సదస్సు ద్వారా భారత్-యూకేల మధ్య సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయని ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల బ్రిటీష్ డెప్యూటీ హైకమీషనర్ గారెత్ విన్ ఓవెన్ శుక్రవారం అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఆఫీస్ ఆఫ్ డీన్ ప్రమోషన్స్ కొలాబరేషన్స్ అండ్ ఫ్యాకల్టీ అఫైర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గారెత్ విన్ ఓవెన్ మాట్లాడుతూ విద్య, పరిశోధనలతో పాటు సాంస్కృతిక మార్పిడి, పరస్పర సహకార అవకాశాల అన్వేషణ వంటి అంశాల గురించి చర్చించామన్నారు. ఉమ్మడిగా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ఇరువురి మధ్య భాగస్వామ్యం పటిష్టమవడంతోపాటు విద్యాపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చున్నారు. దీని ద్వారా విద్యార్థులకు, అధ్యాపక సిబ్బందికి అపారమైన ప్రయోజనాలు చేకూరుతాయని వెల్లడించారు. అనంతరం ముఖ్య అతిథిని విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ ఛైర్మన్, నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, వీసి పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, వివిధ విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

## మిత్ర, శత్రు పురుగుల నిష్పత్తిని గుర్తించాలి

- మండల వ్యవసాయాధికారి డేగల వెంకట్రామయ్య



**పొన్నూరు, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:** రైతులు వరిపైరులో మిత్ర, శత్రు పురుగుల నిష్పత్తిని గుర్తించి సస్యరక్షణా చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి డేగల వెంకట్రామయ్య సూచించారు. మండల పరిధిలోని ఉప్పరపాలెం గ్రామంలో డాక్టర్ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. వరిలో ఆకుల కత్తిరింపు అనే రెండు ప్రయోగాలను రైతులకు వివరించారు. వేప గింజల కషాయం తయారీ విధానాన్ని చూపించారు. ఐదుశాతం వేప గింజల కషాయాన్ని పైరుపై పిచికారి చేస్తే చీడల, గుడ్ల సముదాయాలను నివారించుకోవచ్చున్నారు. ఈ కార్య క్రమంలో రైతులు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## గొయ్యి పూడ్చండి సారూ!!!

**పొన్నూరు, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:** మునిసిపల్ పరిధి నిడుబ్రోలు తెలుగు బాప్టిస్టు చర్చి సమీపంలో పొన్నూరు నుంచి రేపల్లె వెళ్ళే రోడ్డులో పెద్ద గొయ్యి పడడంతో పాదచారులు, వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురి అవుతున్నారు. రేపల్లె, ఇంటూరు, చెరుకుపల్లి వెళ్ళే ప్రధాన రహదారిపై ఈ గొయ్యి ఉండడంతో దగ్గరకు వచ్చే వరకు కనపడక ప్రమాదాలకు గురి అవుతున్నారు. గొయ్యి ఉందని తెలియజేసే సూచికలను సంబంధిత అధికారులు ఏర్పాటు చేయకపోవడాన్ని కూడా ప్రజలు తప్పుపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గొయ్యిని పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.

## అగ్నిప్రమాదంలో రూ.5లక్షల ఆస్తి నష్టం

**పొన్నూరు, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:** అగ్ని ప్రమాదంలో చావిడి, గేదెలు దగ్ధమైన సంఘటన. పాతపొన్నూరుకు చెందిన దాసరి శివ గోపికృష్ణకు చెందిన రెండు నిట్టాడుల గేదెల చావిడి, అందులోని గేదెలు, తదితర వస్తువులు ప్రమాదంలో దగ్ధమయ్యాయి. చావిడిలోని ట్రైరు, మూడు గేదెలు, రెండు దూడలు ఆహుతయ్యాయి. చావిడి పక్కనే ఉన్న ఐదెకరాల గడ్డివామి ప్రమాదంలో బూడిదయింది. పశుపోషణే జీవనాధారంగా జీవిస్తున్న శివ గోపికృష్ణ ప్రమాద ఘటనకు కన్నీరు మున్నీరు అయ్యారు. ప్రమాదంలో సుమారు రూ.5లక్షలు నష్టం జరిగిందని గోపి చెప్తున్నారు. అగ్నిమాపక శాఖాధికారులు హుటాహుటిన సంఘటనా స్థలానికి వచ్చి మంటలను అదుపు చేశారు. దీంతో చుట్టుపక్కలవారు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటనపై అర్బన్ పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశారు.

## రైతుల సంక్షేమమే సంగం ధ్యేయం

- సంగం డైరెక్టర్ బొర్రు రామారావు



**పొన్నూరు, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:** పాల ఉత్పత్తిదారుల, రైతుల సంక్షేమమే ధ్యేయంగా సంగం డెయిరీ పనిచేస్తోందని డెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు అన్నారు. మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు, గోళ్ళమూడి పాడు గ్రామాల్లో 2022-23ఆర్థిక సంవత్సరానికి రైతులకు బోనస్‌ను పంపిణీ చేశారు. మొత్త 165మంది రైతులకు ధరల వ్యత్యాసం కింద, బోనస్ రూపంలో రూ.5.44లక్షలు చెల్లించడం జరిగిందన్నారు. పాల ఉత్పత్తిదారులు సంగం డెయిరీ అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డెయిరీ సీనియర్ మేనేజర్ పాతూరి ఆదినారాయణ, వేజండ్ల డెయిరీ ఇన్‌చార్జి బండ్లమూడి శ్రీకాంత్, సందీప్ కృష్ణ, బ్రహ్మారెడ్డి, ఉప్పల శివ పాల్గొన్నారు.

## వివాదంలో గాయపడిన కార్యకర్తలకు నాయకులు పరామర్శ

**పొన్నూరు, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో ప్లెక్సీల ఏర్పాటు విషయంలో జరిగిన వివాదంలో వైకాపాకు చెందిన కార్యకర్తలకు పలువురికి గాయాలు అయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం నిడుబ్రోలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యశాలలో క్షతగాత్రులు చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకొన్న వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయశాఖ సలహా మండలి ఛైర్మన్ లంకపోతు పిచ్చిరెడ్డి, మైనార్టీ కమీషన్ రాష్ట్ర సభ్యుడు షేక్ సైఫుల్లా, దండమూడి గ్రామ సర్పంచి భవనం వంశీరెడ్డి, జెసిఎస్ పట్టణ కన్వీనర్ అమిరినేనే సాంబశివరావు వైద్యశాలకు వచ్చి గాయపడిన కార్యకర్తలను పరామర్శించారు. సంఘటనకు గల కారణాలను పూర్తిగా తెలుసుకొన్నారు.



**కార్యకర్తలను పరామర్శించిన అసమ్మతి నాయకులు:** మామిళ్ళపల్లి గ్రామంలో ప్లెక్సీల విషయంలో టిడిపి, వైసీపి వర్గీయుల గొడవలో గాయపడిన పఠాన్ జహీర్‌చ, ఫాతిమాలను వైకాపాకు చెందిన ఎమ్మెల్యే అసమ్మతి నాయకులు పరామర్శించారు. సంఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. పరామర్శించిన వారిలో జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య, ఎఎంసి మాజీ డైరెక్టర్ చింతలపూడి మురళీకృష్ణ ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో టిడిపి మనుగడ కోసమే వైకాపా కార్యకర్తలపై దాడులు చేస్తుందని ఆరోపించారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## మహాలక్ష్మీ అమ్మవారి ప్రత్యేక పూజలు



**తెనాలి, సెప్టెంబర్ 1, ప్రభాత వార్త :** మండలంలోని అంగలకుదురు గ్రామంలో వేంచేసియున్న శ్రీమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శివకుమార్ పాల్గొన్నారు. రథం ఊరేగింపు మహోత్సవంలో పాల్గొని శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు భక్తులు ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే శివకుమార్ సాధర స్వాగతం పలికారు.

# మిస్సింగ్ కేసుల విచారణ వేగవంతం చేయాలి

**- నిందితులు తప్పించుకోకుండా సమర్ధవంతంగా కోర్టు మానిటరింగ్ చేయాలి -జాతీయ మెగాలోక్ అధాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి**

**బాపట్లరూరల్,సెప్టెంబర్,1,ప్రభాతవార్త :** నిందితులు చట్టం నుంచి తప్పించుకోకుండా సమర్ధవంతంగా కోర్టు ట్రయిల్ మానిటరింగ్ నిర్వహించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో శుక్రవారం జిల్లా పోలీస్ అధికారులతో వర్చువల్ విధంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మిస్సింగ్ కేసులలో విచారణ వేగవంతంగా చెపట్టాలన్నారు. మిస్సింగ్ కేసుల విషయంలో జాప్యం జరిగే కొద్ది సాక్షాదారాలు కనుమరుగయ్యే అవకాశం ఉందన్నారు. సరైన సాక్షాదారాలు లేకపోవడంవలన కేసును చేదించటం కష్ట తరమవుతుందన్నారు. మిస్సింగ్ కేసు నమోదు అయిన వెంటనే ప్రత్యక్ష సాక్షులు చెప్పి వాగ్మూలం అధారంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినయోగించుకుని దర్యాప్తు చేసి కేసును చేధించాలన్నారు.సెప్టెంబర్ 9న జరగనున్న జాతీయ మెగా లోక్అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించాలన్నారు.రాజీ చేయదగిన కేసులల్లోని ఇరుపక్షాల వారికి నోటీసులు జారీ చేసి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి లోక్ అధాలత్ యొక్క ఉద్ధేశ్యాన్ని వివరించి ఇరుపక్షాల మద్య ఉన్నసమస్యను పరిష్కరించాలన్నారు. కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని ధనాన్ని వృద్దా చేసుకోకుండా లోక్ అధాలత్‌లో వారిసమస్యలను రాజీ మార్గం ద్వారా పరిష్కారం చేసుకుంటే ఇరువురి మద్య స్నేహాపూర్వక వాతావరణం ఏర్పడుతుందనే విషయాన్ని వారికి వివరించాలన్నారు. మహిళలై జరిగే నేరాల పట్ల కఠినంగా వ్యవహారించాలన్నారు. హాత్య, రేప్, ఫోక్సో కేసులలో విచారణ వేగవంతంగా జరగాలన్నారు. కేసుల దర్యాప్తులో ఒక క్రమపద్దదిలో బౌతిక సాక్షాధారాలను సేకరించాలన్నారు. ప్రత్యక్ష సాక్షులు చెప్పిన వాగూ ్మలం,నిపుణల నివేదికను ఒకదానికి ఒకటి క్రోడీకరించి నిర్ధిష్ట కాల వ్యవదిలో కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేసి సీసి,పిఆర్‌సి,ఎస్సీనెంబర్‌లను పోందాలన్నారు. కేసులు కోర్టులో విచారణ జరిగే సమయంలో బాదితులకు ,సాక్షులను ముద్దాయిలు,ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉందన్నారు. అందువలన వారికి తగిన భరోసా కల్పిస్తూ కోర్టులో వాస్తవాన్ని చెప్పె విధంగా తర్ఫీదు ఇవ్వాలన్నారు. లైంగిక వేదింపులు అత్యాచారాలు, అఘాయిత్యా ్యలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లో చట్టం నుంచి తప్పించుకునే వీలు లేకుండా కఠిన శిక్షలు పడే విధంగా కృషి చేయాన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్,బాపట్ల ,చీరాల,రేపల్లె డిఎస్పీలు వెంకటేశ్వర్లు,ప్రసాదరావు,మురళీకృష్ణ, డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్ బాల మురళీకృష్ణ,ఇన్స్‌పెక్టర్‌లు ,ఎస్‌హెచ్‌వోలు తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ అధకారులతో వర్చువల్ విధానంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలిగా యాతం సౌజన్య ఎంపిక

**బాపట్ల,సెప్టెంబర్,1,ప్రభాతవార్త :**



రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలిగా బాపట్ల మండలం వృక్షనగర్ ఎంపిపి పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు యాతం సౌజన్య ఎంపికయ్యారు. వృత్తి దర్మాన్ని అంకిత భావంతో నిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్ ఉన్నతంగా ఉండాలనే తలంపుతో నిరంతరం కృషి చేస్తూ పలువురు ఉపాధ్యాయులకు మార్గదర్శకులుగా నిలిచారు. ఉపాధ్యాయురాలుయాతం సౌజన్య గతంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలోనూ. నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలోనూ రెండు పర్యాయాలు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికై అవార్డులు పొందారు. అదే విధంగా పలు స్వచ్ఛంద సంస్థలు అందించిన సుమారు 25కు పైగా అవార్డులను స్వతం చేసుకున్నారు. విద్యార్థులకు విద్యను అందించటంతో పాటు ,పలు సేవా కార్యక్రమాలు కూడా అమె నిర్వహిస్తూ పలువురి మన్నలను పొందారు ,ప్రభుత్వ పాఠశాలలకు సంబందించ స్పోకెన్ ఇంగ్లీష్,మాడ్యూల్,కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ ,వాలంటరీ,మాన్యువల్ వంటి మాడ్యూస్ వ్రాసారు.వీటితోపాటు నేషనల్ టాయ్‌ఫెయిర్‌లో టీచింగ్ మెటీరియల్‌ను తయారు చేసి అందరి మన్నలను పోందారు.కరోనా సమయంలో కూడా విద్యార్థులకు వర్క్‌షీట్లు తయారు చేసి అన్‌లైన్ పద్ధతిలో బోధించి గృహ సందర్శనలు చేసి ఇచ్చిన వర్క్ షీట్‌ను పరిశీలించి బోధనలు చేశారు. ఆమె చేసిన బోధనలకు గానూ అనేక వార్తా పత్రికలు శీర్షికలు ప్రచురించాయి.కోవిడ్ సమయంలో వేతనాలు లేక ఇబ్బ ందులు పడుతున్న ప్రవేటు పాఠశాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు తమ వంతు సహాయంగా నాణ్యతతో కూడిన నిత్యవసర వస్తువులను అందించారు. అదే విధంగా పేద విద్యార్థులకు కూడా నిత్యవసర వస్తువులను పంపిణి చేశారు.ముఖ్యంగా కోవిడ్ సమయంలో బాపట్ల పట్టణప్రజలకు వారి ప్రాణాలను కాపాడే క్రమంలో బాగంగా తన వంతు సహాయంగా తన స్వంత నిధులతో రూ.1లక్ష విలువ చేసే అక్సిజన్ కాన్సింట్రేటేట్‌ను శాసన సభ్యులు కోనా రఘుపతి చేతులు మీదుగా ఉచితంగా ప్రజలకు అందించారు. ఆంగ్ల బాషలో ఇంటర్‌నేషనల్ స్దాయిలో పలు రకాల సర్టిఫికెట్‌లను పొందారు. ఉపాధ్యాయులకు సింగపూర్ చెల్సియా అకాడమి వారిచే ఎస్‌ఎస్‌సి ఈఆర్‌టి వారి అధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యాయులకు శిక్షణను ఇప్పించారు.యూట్యూబ్‌లో ఉపాద్యాయులకు గణితం పై శిక్షణ కూడా అందించారు.విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కోసం సౌజన్య టిఎల్‌ఎం యూట్యూబ్ చానల్‌ను ప్రారంబించి విద్యార్థులకు సులభతరంలో అత్యంత అశక్తి కరంగా విద్యాభోధనను అటపాటలతో అందించారు.రెండు లక్షల మందికి పైగా దేశ విదేశాల నుంచి 10 మిలియన్‌ల మంది ఈ చానల్‌ను వీక్షిస్తున్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ అభివృద్ధే లక్ష్యంగా బావిస్తూ విద్యార్థులకు బోధనను అందిస్తున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహిత యాతం సౌజన్య మాట్లాడుతూ తన జీవితం విద్యార్థులు విద్యాభివృద్ధికే అంకితమన్నారు.రాష్ట్ర ఉపాధ్యాయురాలు అవార్డును సాధించటం చాలా సంతోషంగా ఉందన్నారు.,

## పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తు మృతి చెందిన కుటుంబాలకు అండగా ఉంటాం

**బాపట్లరూరల్,సెప్టెంబర్,1,ప్రభాతవార్త :**



పోలీస్ శాఖలో విదులు నిర్వహిస్తూ మృతి చెందిన పోలీస్ సిబ్బ ంది కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్ధానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తు మృతి చెందిన కుటుంబ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగాఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో అంకిత బావంతో విదులు నిర్వహించే సిబ్బ ంది మరణించటం బాధాకరమన్నారు. విది నిర్వహాణలో మరణించిన సిబ్బ ంది కుట్టుంబాలకు పోలీస్ శాఖ అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం తరుపున,పోలీస్ శాఖ నుంచి రావల్సిన ప్రయోజనాలను త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. కారుణ్య నియామకాలు పొందని కుటుంబ సభ్ య్యల వివరాలు తెలుసుకుని వారికి త్వరిత గతిన కారుణ్య నియామకం పోందే విధంగా చూస్తామన్నారు. ఏదైనా ఇబ్బ ందులు,సమస్యలు ఉంటే నేరుగా తనను కలవచ్చునని తప్పకుండా వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించిన కానిస్టేబుల్ చలపతిరావు సతీమణి శ్రావణీకి రూ.25వేల ప్లాగ్ పండ్,రూ.50వేల విడో ఫండ్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్,ఎఓఎం రెహామాన్,ఎఆర్‌డిఎస్పీ ప్రమ్‌కుమార్,వేల్పేర్ ఆర్ఐ శ్రీకాంత్‌నాయక్,డిపివో అధికారులు సిబ్బ ంది,తదితరులు పాల్గొన్నారు.

## అధికారం వున్నా...లేకున్నా ప్రజాపక్షమే

- జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు

**పొన్నూరు, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:** అధికారం వున్నా...లేకున్నా జనసేన పార్టీ ప్రజాపక్షమేనని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పురపాలక సంఘంలో కార్మికులు గా పని చేస్తున్న వారికి రెయిన్ కోట్లు అందజేశారు. ఎండనక, వాననక పారిశుద్ధ్య కార్మికులు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతారని అలాంటి వారికి తోడ్పాటు అందించాలన్న ఉద్దేశంతోనే ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. జనసేన పార్టీ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ కీలక భూమిక పోషించబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండలాధ్యక్షులు షేక్ కరీముల్లా, నాగిశెట్టి సుబ్బారావు, పట్టణ ఉపాధ్యక్షుడు యరసాని నాగభూషణం, నాయకులు మల్లెపోయిన గోపి, శ్రీకాంత్, చంద్రకాంత్, పాపన నాగరాజు, అశోక్, మహేష్‌బాబు, సిహెచ్ పున్నారావు, సూర్య, వెంకటేశ్వరరావు, వసంత్ తదితరులు పాల్గొన్నారు.



## కొలకలూరులో కొనసాగుతున్న గడప గడపకు మన ప్రభుత్వం

**తెనాలి, సెప్టెంబర్ 1, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో స్థానిక శాసన సభ్యులు ఆయా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పదకాల తీరు తెన్నులు తెలుసుకునేందుకు ఏర్పాటు చేసిన గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం తెనాలి నియోజకవర్గంలో మండలంలోని కొలకలూరు గ్రామంలో 9వ రోజుగా శుక్రవారం కొనసాగింది. గ్రామంలోని మెయిన్ రోడ్డులో గల అంబేద్కర్ సెంటర్ నందు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, మండల వైస్‌ఎంపిపి కోడూరి స్వప్నరమేష్, గ్రామ ఎంపిటిసి 1 దోయపాటి నాగేదవిక, ఎంపిసి 2కాళిశెట్టి ఫణికుమార్, ఎంపిటిసి 4 చక్కా సీతమ్మ పలువురు వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు వెంట రాగా ప్రతి ఇంటికి వెళ్ళి ఆ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమం గురించి ఎమ్మెల్యే శివకుమార్ ఆరాతీశారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా ఎన్ని అవాంతరాలు ఏర్పడినా ఎదుర్కొంటూ సంక్షేమానికి పెద్ద పీఠ వేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అని ఆయన నాయకత్వాన్ని మరోసారి బలపరచాల్సిన అవసరాన్ని శివకుమార్ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఫేస్‌బుక్ ఫేక్ ఎకౌంట్స్ ద్వారా మైనార్టీలకు కించపరచడం సరికాదు



**తెనాలి, సెప్టెంబర్ 1, ప్రభాత వార్త :** తెలుగుదేశం పార్టీలోని కొందరు ఫేస్‌బుక్ ఫేక్ ఎకౌంట్స్ ద్వారా వైఎస్ఆర్‌సిపిలోని మైనార్టీ వర్గాలను కించపరిచే విధంగా పోస్టులు పెడుతున్నారని వారు ఎవరో గుర్తించి తగు చర్యలు తీసుకోవాలంటూ త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం వైఎస్ఆర్‌సిపి మైనార్టీ సెల్ నాయకులు ఫిర్యాదు చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆదేశాల ద్వారా ఫేస్‌బుక్‌లో ఫేక్ ఎకౌంట్స్ ద్వారా అసభ్య పదజాలలతో మైనార్టీల మనోభావాలను గాయపరిచే విధంగా ఇస్లాం మతాన్ని కించపరుస్తూ సంభాషణలు పెట్టడం జరుగుతుందని, తమ మతాన్ని కించపరుస్తూ మైనార్టీల మనోభావాలను గాయపరుస్తున్న ఫేక్ ఎకౌంట్లను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో వైఎస్ఆర్‌సిపి మైనార్టీ నాయకులు షేక్ గౌస్, షేక్ సుభాని, సలీమ్, అహ్మద్, అన్సరి, జమీర్,తదితరులు ఉన్నారు.

## నేడు ఆర్టీసీ డిపోలో డయల్ యువర్ డిఎం కార్యక్రమం

**తెనాలి, సెప్టెంబర్ 1, ప్రభాత వార్త :**

తెనాలి ఆర్టీసి డిపోలో ఈనెల 2వ తేది ఉదయం 11గంటల నుండి 12గంటలకు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శుక్రవారం ఆర్టీసి డిఎం రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. డిపో పరిధిలో గల గ్రామస్తులకు ఎటువంటి సమస్యలున్నా డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో తెలియపరిస్తే సమస్యల పరిష్కారానికి రవాణాశాఖ పరంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు. డయల్ చేయాల్సిన నెం.9959225422కు సంప్రదించవచ్చునన్నారు.

## పంచాయితీ చెరువుకు 5న వేలం పాటలు

**పొన్నూరు, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:** మండల పరిధిలోని గాయంవారిపాలెం గ్రామ పంచాయితీ చెరువు లీజుకు ఈ నెల 5వ తేదీన వేలం పాట నిర్వహిస్తున్నట్లు పంచాయితీ కార్యదర్శి జి.నాగమల్లేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో పాల్గొనేవారు రూ.వెయ్యి డిపాజిట్ చెల్లించాలన్నారు. పూర్తి వివరాలకు గ్రామ పంచాయితీ కార్యాలయ అధికారులను సంప్రదించాలని కోరారు. పాట షరతులకు లోబడి ఉంటుందన్నారు.

## నిజాయితీతో కూడిన రాజకీయాలు జనసేన పార్టీ లక్ష్యం

**మంగళగిరి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** నిజాయితీతో కూడిన రాజకీయాలు అందించేందుకు పవన్ కల్యాణ్ జనసేన పార్టీని స్థాపించారన్నారు.జనసేన అధినేత పవన్‌కళా ్యణ్ ముందస్తు జన్మదిన వేడుకలు మంగళగిరి మండలం కాజలో ఆపార్టీ నాయకుడు కంకణాల శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.జనసేన పార్టీ నాయకుడు ఆమంచి స్వాములు కేక్ కట్ చేశారు.స్వాములు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అరాచకాలు సృష్టిస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలన అంతరించి సుపరిపాలన తేవాలంటే వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీని గెలిపించి పవన్‌కల్యాణ్‌ను సీఎంగా చేయాల్సిన బాద్యత మనందరిపైనా ఉందన్నారు.జనసేన కార్యకర్తలందరూ పవన్ కల్యాణ్ స్ఫూర్తితో అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు.తొలుత అనారోగ్యంతో బాధపడుతున్న కంకణాల శంకర్ తండ్రి సాంబశివరావును ఆమంచి స్వాములు పరామర్శించారు.కార్యక్రమంలో గుంటూరు జిల్లా సీనియర్ నాయకుడు రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షులు కంకణాల శంకర్,బాపట్ల జిల్లా జనసేన నాయకులు నవబోతు తేజ,మంగళగిరి కాపు నాయకులు తిరుమలశెట్టి కొండలరావు,మంగళగిరి చిరంజీవి యువత నీలాద్రి వంశీ సాయి,కె.తేజ సుధా పాల్గొన్నారు.



## గణపవరంలో పోలేరమ్మతల్లి ఆలయంలో కుంకుమపూజలు నిర్వహించిన మహిళలు

**నాదెండ్ల, సెప్టెంబర్1,(ప్రభాతవార్త):** మండలంలోని గణపవరం గ్రామంలో శ్రావణ 3వ శుక్రవారం సందర్భంగా పోలేరమ్మతల్లి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేకంగా కుంకుమపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన 100మంది మహిళలు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. భారీసంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.



# పల్నాడు జిల్లా వార్త

పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి.

## రాడాన్ స్కానింగ్ డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభం

**నరసరావుపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రాడాన్ స్కానింగ్ డయాగ్నోస్టిక్ సెంటర్‌ను శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ ఎ.రామలింగారెడ్డిలు ప్రారంభించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ జహీర్ అబ్బాస్ ఆధ్వర్యంలో పనసతోటలో ఈ సెంటర్‌ను ఏర్పాటు చేయడం సంతోషమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. పట్టణంలో మెరుగైన వైద్యసేవలను అందిస్తూ డాక్టర్ అబ్బాస్ మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు. అదే విధంగా డయాగ్నోస్టిక్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ షాహీన్ ఆధ్వర్యంలో వైద్యసేవలు అందించబడుతున్నట్లు తెలిపారు. మంచి రేడియాలజిస్ట్‌గా వారు పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ జహీర్ అబ్బాస్ మాట్లాడుతూ అత్యాధునిక పరికరాలు, ఆధునిక వసతులతో సెంటర్‌ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. తమను ప్రోత్సహించేందుకు హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ రామలింగారెడ్డి, డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి తదితరులకు ఈ సందర్భంగా డాక్టర్ అబ్బాస్ కృతజ్ఞతలు తెలియజేశారు.



# జగన్ నిరంకుశత్వానికి నిదర్శనం అయ్యన్న అరెస్ట్

**చిలకలూరిపేట, సెప్టెంబర్1,(ప్రభాతవార్త):** జగన్ నిరంకుశత్వం పరాకాష్టకు చేరిందని, రేపు అధికారం కోల్పోతే తన పరిస్థితి ఏంటోకూడా జగన్ ఆలోచించుకోవాలనిమాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, ఉభయగోదావరి జిల్లాల టిడిపి ఇన్‌ఛార్జ్ ప్రత్తిపాటి పుల్లారావు హెచ్చరించారు. శు క్రవారం కాకినాడ రూరల్, తిమ్మాపురం పంచాయితీ, అచ్చంపేట కూడలిలోని మీసాలరాజు ప్రాంగణంలో సెప్టెంబర్2వ చంద్రబాబు ఆధ్వర్యంలో జరగనున్న టిడిపి జోన్2 సమావేశం ఏర్పాట్లను టిడిపి నేతలు బందారు సత్యనారాయణ, జ్యోతుల నవీన్‌తో కలసి ప్రత్తిపాటి పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బలహీనవర్గాలకు చెందిన అయ్యన్నపాత్రుడిని విశాఖలో అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. పోలీసుల తీరుపై తీవ్ర విమర్శలు రావడంతోనే 41ఎ నోటీసు ఇచ్చి విడుదల చేశారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని ఎవరు విమర్శించినా అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని, భయాన్ని సృష్టించేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. వైసిపి మంత్రులు, ఎమ్మెల్యేలు మాట్లాడలేని, పలకలేని భాష మాట్లాడుతున్నారని కొడాలి నాని, వల్లభనేని వంశీ, జోగిరమేష్, అంబటి రాంబాబుతో సహ వైసిపి నేతలంతా ఇష్టానుసారం మాట్లాడుతున్నా వారిపై ఏ మాత్రం చర్యల్లేవని, ఇలాంటి వాటికి సిఎం జగన్ సిగ్గుపడాలన్నారు. జంగారెడ్డి గూడెంలో లోకేష్ దిష్టిబొమ్మను ఊరేగించడం ఏంటని, జగన్ దిష్టిబొమ్మలను టిడిపి నేతలు ఊరేగించలేరా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. అధికారం ఎవరికి శాశ్వతంకాదన్న విషయం జగన్ గుర్తుంచుకోవాలన్నారు. వైసిపి ప్రభుత్వ తరిమికొట్టేటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ప్రత్తిపాటి తెలిపారు. జగన్ మాట్లాడిన దానికి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి ప్రత్తిపాటి

మించి టిడిపి నేతలు ఎవరూ మాట్లాడలేదని, జగన్ కూడా ఆత్మవిమర్శ చేసుకోవాలని అన్నారు. ఈ రోజు జగన్ ఏం చేస్తున్నారో అధికారం కోల్పోయిన మరుక్షణం జగన్‌రెడ్డికి అదే జరుగుతుందని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. సిఎంజగన్ ప్రభుత్వం చివరి దశకు చేరుకుందని ఇప్పటికైనా దుర్మార్గపు ఆలోచనలు మానేయాలని, చంద్రబాబు, లోకేష్‌కు ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారని, అది చూసైనా జగన్ తన దుర్బుద్ధి, దుర్మార్గపు ఆలోచనలు మార్చుకోవాలని సూచించారు. అతి తక్కువ సమయంలోనే ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన ముఖ్య మంత్రులలో జగన్ ఉండబోతున్నారని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. అత్యంత ప్రజాదరణ కలిగిన నేతల్లో లోకేష్ ముందు వరుసలో ఉండబోతున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఇప్పటికైనా జగన్ తీరు మార్చుకోవాలని లేకపోతే ప్రజలే తరిమికొడతారని ప్రత్తిపాటి హెచ్చరించారు. చంద్రబాబు రెండో విడత పర్యటనలో భాగంగా తొలుత జోన్2 సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జోన్2 పరిధిలోని 36 అసెంబ్లీ స్థానాలనుంచి నాయకులు హాజరవుతారని, ఒక్కో నియోజకవర్గంనుంచి 70నుండి 100మంది హాజరయ్యే అవకాశం ఉందన్నారు. బాబుష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లే విషయమై చంద్రబాబు అవగాహన కల్పిస్తారని తెలిపారు. క్లస్టర్ యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు, సాధికార సారధులకు చంద్రబాబు దశా దిశా నిర్దేశం చేస్తారన్నారు. ఓటరు జాబితా పరిశీలన, హౌస్ మ్యాపింగ్, ఇప్పటివరకు చేసిన కార్యక్రమాలపైకూడా చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తారని ప్రత్తిపాటి తెలిపారు. వైసిపి ప్రభుత్వ అక్రమాలతో పాటు నాలుగున్నరేళ్లలో టిడిపి శ్రేణులపై పెట్టిన కేసులపై కూడా చర్చిస్తామని తెలిపారు.

## అమ్మవారి దేవాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతం

**నరసరావుపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా సామూహిక ఉచిత వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో 135 మంది మహిళామణులు పాల్గొన్నారు. గణపతి పూజ, అమ్మవారికి అష్టోత్తర కుంకుమార్చన, వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. దేవస్థానం తరపున ఉచితంగా పూజా ద్రవ్యాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలు, పూల దండలు అందజేసినట్లు ఆలయ ఈవో టి.సుధాకరరెడ్డి తెలియజేశారు.

## సరస్వతీ శిశుమందిర్‌కు రూ.10,116లు విరాళం

**నరసరావుపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ నరసరావుపేట అసెంబ్లీ కన్వీనర్ రంగిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. తన జన్మదినాన్ని పురస్కరించుకొని బరంపేటలోని సరస్వతీ శిశుమందిర్ పాఠశాల అభివృద్ధికి ఆయన రూ.10,116ల చెక్కును అందజేశారు. పాఠశాల అధ్యక్షులు నాగప్రసాద్‌కు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తున్న రంగిశెట్టి రామకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమ్మ జిలానీ తదితరులు పాల్గొన్నారు.



## అథ్లెటిక్స్‌లో కృష్ణవేణి విద్యార్థులకు పతకాలు

**నరసరావుపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఉమ్మడి గుంటూరు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో పది పతకాలు లభించాయి. వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు శుక్రవారం జరిగిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో వివరించారు. షాట్‌పుట్‌లో ఎం.త్రివేణి, వంద మీటర్ల పరుగు పందెంలో హేమలత, 200 మీటర్ల విభాగంలో ఎం.శిరీష పతకాలు సాధించారు. అండర్-20 విభాగంలో రమ్య, అలేఖ్య, కావేరిలు పరుగుపందెంలో పతకాలు సాధించారు. కె.వినోదిని మరో విభాగంలో పతకాలు సాధించారు. విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లుతో పాటు డైరెక్టర్ నాసరయ్య, పి.డి.ఆదిబాబు, పిఈటి మహ్మద్ పాల్గొన్నారు.



## సిపిఎస్ రద్దుకై ఎస్‌టియు నిరసన-అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పణ

**చిలకలూరిపేట, సెప్టెంబర్1,ప్రభాతవార్త:** సిపిఎస్ రద్దుపై ఎస్‌టియు ఆధ్వర్యంలో పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) రద్దుచేసి, పాత పెన్షన్ విధానం కొనసాగించాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకోసం ఎన్నో సంవత్సరాలుగా ఉద్యమాలు చేస్తున్నామని, ఇప్పటికే ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్దకూడా నిరసన, ఆందోళన చేయటం జరిగిందన్నారు. ఈనెల 13వతేదీన తిరిగి ఢిల్లీలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. సిపిఎస్ రద్దు అయ్యేంతవరకు ఎస్‌టియు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు నాయకులు వినుకొండ అక్కయ్య, మేకల కోటేశ్వరరావు, ఎన్ కాలేషా, సయ్యద్ షబ్బీర్, వి జయప్రకాస్, అట్లూరి శ్రీనివాసరావు, సోమ్లానాయక్, సుమలత, టి కుమారి, హసీనా తదితరులు పాల్గొన్నారు.




## జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం


**చిలకలూరిపేటటౌన్, సెప్టెంబర్1,ప్రభాతవార్త:** జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ 52వ పుట్టినరోజు సందర్భంగా ఉమ్మడి గుంటూరుజిల్లా కార్యదర్శి తోట రాజారమేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని మెడికల్‌హాల్‌నందు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో తొలుతగా తోట రాజారమేష్ రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం 94మంది జనసేన పార్టీ కార్యకర్తలు రక్తదానం చేశారు. వీరందరికి రాజారమేష్ జనసేన పార్టీ తరుపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని, మండల అధ్యక్షుడు పఠాన్ ఖాదర్‌భాష, గల్లా వెంకట్రావు, నియోజకవర్గ నాయకులు షేక్ మునీర్‌హసన్,రహంతుల్లా, లీలాకిషోర్, సాంబ, వెంకటస్వామి, జానీభాష, ఎస్ఆర్ శ్రీను, పసుపులేటి సాయి, సూర్య, వెంకటేష్, మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అధికారపార్టీ, ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్ల వాగ్వివాదాలతో దద్దరిల్లిన కౌన్సిల్ సమావేశం

**మున్సిపాలిటీలో అవినీతి తాండవిస్తుందని ప్రతిపక్ష కౌన్సిలర్లు ఆరోపణ - చైర్మన్ వివరణ - చైర్మన్ పోడియం వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన టిడిపి కౌన్సిలర్లు**

**చిలకలూరిపేట, సెప్టెంబర్1,ప్రభాతవార్త:** అధికారపార్టీ, ప్రతిపక్షపార్టీ కౌన్సిలర్ల వాగ్వివాదాలతో కౌన్సిల్ సమావేశం దద్దరిల్లిపోయింది. సమావేశానికి మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత వహించారు. సమావేశంలో ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్లు నల్లకండువాలు వేసుకొని పాల్గొన్నారు. ఎజెండాలోని అంశాలు చదువుతుండగా టిడిపి కౌన్సిలర్ కొత్తకుమారి లేచి మాట్లాడుతూ అంశాల మొత్తం చదువుకుంటాపోవటం కాదని, ఒక్కొక్క అంశం చదివి దానిపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నాయా అని అడిగి లేని పక్షంలో తరువాత అంశం చదవాలని కోరారు. దీనికి అధికారపార్టీ కౌన్సిలర్లు, మున్సిపల్ వైస్‌చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అంశాల మొత్తం చదువుతారని, వాటిలో మీకు ఏదైనా అభ్యంతరం ఉంటేనే ఆ అంశం గురించి అడగాలని, లేనిపక్షంలో అంశాలన్ని వరుసగా చదువుతారని అన్నారు. దీనిపై కొంచెంసేపు అధికార,ప్రతిపక్ష కౌన్సిలర్లు తీవ్రస్థాయిలో వాగ్వివాదాలు చేసుకున్నారు. ఆ దశలో మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు, టిడిపి కౌన్సిలర్లు గ్రూప్‌గా మాట్లాడుతూ తప్పనిసరిగా ప్రతి అంశాన్ని చర్చించినతరువాతనే తదుపరి అంశం చదవాలని పట్టుబట్టారు. దీనిపై సభలో గందరగోళం జరిగింది. ప్రతిపక్ష కౌన్సిలర్లను అధికారపక్ష కౌన్సిలర్లు తీవ్రస్థాయిలోమాట్లాడకుండా ఎదుర్కొంటున్న దశలో టిడిపి కౌన్సిలర్లంతా చైర్మన్ పోడియం వద్దకు వెళ్లి మాకు సమాధానం మీరుకానీ, కమీషనర్లు మాత్రమే చెప్పాలని వైసిపి కౌన్సిలర్లుఅడ్డుపడవద్దని, వారు చెప్పేది మేము వినము అని, మీరుమాత్రమే చెప్పాలని డిమాండ్‌చేశారు. ఆ దశలో చైర్మన్ కలుగచేసుకొని అదేవిధంగా చేస్తాము మీరంతా వెళ్లి మీ సీటులలో కూర్చోండి అని టిడిపి కౌన్సిలర్లకు తెలియచెప్పారు. దానితో వారు వెళ్లి వారి స్థానాలలో కూర్చొనడం జరిగింది. ఎజెండా చదవడం పూర్తయిన తరువాత అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు ఎవరైనా మీకు ఉన్న సమస్యలను చెప్పుకోవచ్చునని చైర్మన్ రఫాని ఇరుపక్షాలకు



టిడిపి కౌన్సిలర్లకు పోటీగా నినాదాలు చేస్తున్న అధికారపార్టీ వైసిపి కౌన్సిలర్లు

తెలియచేశారు. అనంతరం ఎజెండాలోని 58 అంశాలను చదివి వినిపించారు. వాటిని ఆమోదిస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. అనంతరం టిడిపి కౌన్సిలర్ కొత్తకుమారి లేచి మాట్లాడుతూ మున్సిపాలిటీలోని అన్నీ విభాగాలలో అవినీతి రాజ్యమేలుతోందని, ఇది చాలా బాధాకరమైన విషయం అని, ఈ కౌన్సిల్‌లో ఒక సభ్యురాలిగా ఆవేదన చెందుతున్నానని తెలిపారు. ముఖ్యంగా మెప్మావిభాగంలో గ్రూపులలో సభ్యులను ఆర్‌పిలు వేదించుకుతింటున్నారని, ప్రతీపనికి రూ1500నుండి రూ 2వేలు లంచం అడుగుతున్నారని వివరించారు. అదేవిధంగా మొత్తం 40 గ్రూపులు ఉన్నాయని, గ్రూపులలో ఉన్న సభ్యులనుంచి ప్రతినెల ఒక్కొక్క సభ్యురాలినుంచి తప్పనిసరిగా రూ300 చెల్లించాలని ఆర్‌పిలు డిమాండ్‌చేస్తున్నారని ఆరోపించారు. మెప్మాలోని ఆర్‌పిల వలన, వారి చేస్తున్న చేష్టలవల్ల మున్సిపాలిటి మొత్తానికి చెడ్డపేరు వస్తుందని వారిపై చర్యలు తీసుకోవాలని చైర్మన్‌ను కోరారు. చైర్మన్ రఫాని మాట్లాడుతూ ఈ విషయం కూడా నా దృష్టికి వచ్చిందని, ఇటీవల నిర్వహించిన సమావేశంలో వారిని తీవ్రస్థాయిలో మందలించామని, మరొకసారి సమావేశం ఏర్పాటుచేసి అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని తెలియచేశారు. సమావేశంలో అధికారపార్టీ 11వ వార్డు కౌన్సిలర్ మాధవీలతారెడ్డి మాట్లాడుతూ తాను అధికారపార్టీ సభ్యురాలినా, కాదా అని ప్రశ్నించారు. తాను ఆ వార్డులో గెలిచి అధికారపార్టీ కౌన్సిలర్‌గా ఉండగా వేరేవారిని ఇన్‌చార్జిగా తన వార్డులో వేయడం ఏమిటని ప్రశ్నించారు. తాను సమావేశంలో ఉండాలా, వెళ్లాలా అని చైర్మన్‌ను ప్రశ్నించి సమావేశం నుంచి లేచి బైటకు వెళ్లబోయారు. చైర్మన్ కలుగచేసుకొని బైటికి వెళ్లవద్దు, సమస్యలు ఉంటే అన్నింటిన పరిష్కారం చేస్తానని తెలియచెప్పారు. దానితో ఆమె బయటకు వెళ్లే ప్రయత్నాన్ని విరమించుకున్నారు.



కౌన్సిల్ సమావేశానికి అధ్యక్షత వహించిన చైర్మన్ షేక్ రఫాని

**మున్సిపాలిటీలో ఇటీవల అమ్మిన పాత ఇనుము అమ్మకంలో రూ80లక్షలు వసూలు : ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు ఆరోపణ**

మున్సిపాలిటీలో గత కొన్ని సంవత్సరాలుగా నిలిచిపోయిన పాతవాహనాలు, పాతవస్తువులు అమ్మకంలో రూ80లక్షలు చేతుల మారాయని మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు సమావేశంలో మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సరైన సమాధానం చెప్పాలని కోరారు. మున్సిపల్ కమీషనర్ సమాధానం చెప్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్క్రాఫ్‌ను, పాత వాహనాలను ప్రభుత్వ ఆనుమతితో వేలం వేయటం జరిగిందన్నారు. మున్సిపల్ ట్యాంకుల వద్ద నిల్వఉంచిన పాడుబడిన 2 ట్రాక్టర్లు, 2 గూడ్స్ వెహికల్స్, ఇతర సామాగ్రిని వేలం వేయగా రూ2,98,046లు వచ్చినవని వాటిని వెంటనే ఖాజానాకు జమచేయటం జరిగిందని వివరించారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఇంత దారుణంగా ఆరోపణలు చేస్తారా కేవలం అన్నీ సామాన్లు కలిపి రూ3లక్షలకు అమ్మితే దానిలో 80లక్షలు చేతుల మారాయని ఆరోపించడం సమంజసం కాదని దీనిలో ఏ మాత్రం నిజం లేదని, ఉన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నామని, కావాలంటే దానికి సంబందించిన పేపర్లనను చూసుకోవచ్చునని వివరించారు.

**మున్సిపల్ రూమ్‌ల అద్దెలు, టాక్స్‌లు కట్టించుకొనేదానిలో రూ 60లక్షలు అవినీతి జరిగింది : గంగా శ్రీనివాసరావు**

మున్సిపాలిటీలో ప్రతినెలా మున్సిపాలిటి పరిధిలో ఉన్న రూమ్‌ల అద్దెలు, ట్యాక్స్‌లు కట్టించుకునే ఉద్యోగి రూ60లక్షలు ప్రజలు కట్టినడబ్బులకు సరైన లెక్కలు లేవని, దానికి సంబందించిన ఉద్యోగి మానివేసిందని, దీనిపై వివరణ ఇవ్వాలని మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు ప్రశ్నించారు. కమీషనర్ సమాధానం చెప్తూ, కమీషనర్ డిజిటల్ సంతకం కీ ఉంటుందని, అది తనదగ్గరే ఉంటుందని, నా సంతకాన్ని ఎవరూ ఫోర్జరీ చేయలేదని వివరించారు. అంతేకాక అద్దెలు, ట్యాక్స్‌లు తీసుకొనే ఔట్‌సోర్సింగ్‌ఉద్యోగస్తురాలు గంగాభవాని వచ్చిన రసీదులు, జమలలో తేడా ఉన్నట్లు గమనించడం జరిగిందన్నారు. మొత్తం 13 రసీదులకు సంబందించి మోసం జరిగినట్లు గుర్తించామన్నారు.ఆ 13 రసీదులలో రూ2,29,659లు ఆఉద్యోగస్తురాలు తీసుకున్నట్లు తేలిందన్నారు. ఆమెనుంచి ఆమొత్తాన్ని రికవరీచేసి మున్సిపల్‌ఖాతాకు జమచేసినట్లు తెలియచేశారు. మున్సిపల్ కమీషనర్ గోవిందరావును ప్రతిపక్ష కౌన్సిలర్ గంగా శ్రీనివాసరావు ప్రశ్నిస్తూ మీరు కమీషనర్‌గా మే నెలలో ఇక్కడనుంచి బదిలీ అయినట్లు, మీ స్థానంలో శేఖర్ అనే కమీషనర్‌ను ఇక్కడకు వేసినా మీరు ఇక్కడే



సమావేశంలో తీవ్రస్థాయిలో వాగ్వివాదం చేసుకుంటున్న వైస్ చైర్మన్ వలేటి, ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు

ఎందుకు పనిచేస్తున్నారని ప్రశ్నించారు. దానికి కమీషనర్ సమాధానం చెప్తూ బదిలీచేసినమాట నిజమేనని, అయితే నా స్థానంలో ఇక్కడకు వేసిన శేఖర్ అనే కమీషనర్ చేరకపోవడంతో నేను రిలీవ్‌కాలేకపోయానని వివరించారు. కాగా ఈ నెల 23వతేదీన డిఎంఎ నుంచి తనను ఇక్కడే కమీషనర్‌గా తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు కొనసాగమని ఆదేశాలు వచ్చాయని, ఆ ఆదేశాలను వచ్చిన ఆర్డర్‌ను సభలో చదివి వినిపించారు. చివరగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపాలిటీపై జరుగుతున్న అవినీతి ఆరోపణలు చాలా బారీస్థాయిలో ప్రతిపక్ష నాయకులు చేయడం దారుణమన్నారు. కొంత జరిగితే దానికి కొండంతగా మాట్లాడటం తగదన్నారు. ట్యాక్స్‌ల విభాగంలో జరిగినదానికి సభదృష్టికి వివరించడం జరిగిందన్నారు. అదేవిధంగా మెప్మావిభాగంలో జరుగుతున్న అవినీతి ఆరోపణలపై కూడా విచారణ జరిపి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు వలేటి వెంకటేశ్వరరావు, కొలిశెట్టి శ్రీనివాసరావు, మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, మున్సిపల్ మేనేజర్ నగీనా సుల్తానాబేగం, పారిశుధ్య అధికారులు శ్రీనివాసరావు, ఇస్మాయిల్, టౌన్‌ప్లానింగ్ అధికారి కె సునీత, మున్సిపల్ ఎఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు

**నరసరావుపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు మొదటి సంవత్సరం బిటెక్ విద్యార్థులకు అవగాహన సదస్సును శుక్రవారం కళాశాలలో నిర్వహించారు. సమావేశానికి ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ అధ్యక్షత వహించారు. ఛైర్మన్ బొల్లా బ్రహ్మానాయుడు, కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ నల్లబోతుల వెంకట్రావులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి విద్యార్థి మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా క్రమశిక్షణతో తమ విజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. కళాశాలలో సౌకర్యాలు, ప్రయోగశాలలు, సాఫ్ట్‌స్కిల్స్ పొందేందుకు డిజిటల్ క్లాసులు, ఇతర సౌకర్యాలను విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలియజేశారు. విద్యార్థుల ప్రయోజనం కొరకు, వారి భవిష్యత్తు కొరకు నూరుశాతం ప్లేస్‌మెంట్స్‌ను కల్పిస్తున్నట్లు తెలియజేశారు. క్రమశిక్షణతో విజ్ఞానాన్ని పెంపొందించుకొని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఛైర్మన్ బొల్లా బ్రహ్మానాయుడుతో పాటు కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ సూచించారు.



## ఏషియన్ హాస్పటల్‌లో సంతాన సాఫల్యత క్యాంప్

**నరసరావుపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** పట్టణంలోని వినుకొండరోడ్డులో ఉన్న ఏషియన్ ఐవిఎఫ్ సెంటర్‌లో సంతాన సాఫల్యత క్యాంప్‌ను నిర్వహిస్తున్నట్లు డాక్టర్ త్రివేణి కొండారెడ్డి శుక్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా వైద్యశాలలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. సెప్టెంబర్ 1 నుండి 15వతేదీ వరకు ఈ క్యాంప్ జరుగుతుందన్నారు. ఉచిత ఓపి, ఉచిత స్కానింగ్, ఉచిత వీర్య పరీక్షలు జరుగుతాయని డాక్టర్ త్రివేణి తెలియజేశారు. అదే విధంగా ఐయుఐ, ఐవిఎఫ్ చికిత్సలపై 50 శాతం రాయితీని ప్రత్యేక క్యాంప్‌లో అందించడం జరుగుతుందన్నారు. దీర్ఘకాలంగా సంతాపం పొందలేని వారు, వయస్సు 40 సంవత్సరాలు దాటిన వారు, ట్యూబ్స్ మూసుకుపోయినవారు, తరచూ గర్భస్రావం అయ్యేవారు, వీర్యకణాల లోపం ఉన్నవారు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకొని మరలా గర్భం కొరకు ప్రయత్నించేవారు తమను సంప్రదించాలని, క్యాంప్‌ను సెప్టెంబర్ 1 నుండి 15 వరకు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ త్రివేణి కొండారెడ్డి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.



## టౌన్‌హాల్లో ఉచిత నాటక ప్రదర్శనలు

నరసరావుపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : వైఎస్సార్ కళా పరిషత్ ఆధ్వర్యంలో ఉచిత నాటక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వంకాయల అంజిరెడ్డి, కనకా పుల్లారెడ్డి, జె.లక్ష్మీనారాయణ తదితరులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం రాత్రి గయోపాఖ్యానం (యుద్ధ సీను) గయోపాఖ్యానంలో భీముడుగా అట్లా రామిరెడ్డి, శ్రీకృష్ణుడుగా వి.శ్రీనివాసరావు, అర్జునుడుగా టి.రామారావు నటిస్తారన్నారు. అదే విధంగా భవానీ సీన్‌లో భవానిగా ఎస్.కె.మహబూబ్, దేవనర్తకిగా జి.రత్నకుమారి, శ్రీకృష్ణరాయభారంలో (పడక సీను), శ్రీకృష్ణుడుగా వంకాయల అంజిరెడ్డి, అర్జునుడిగా జి.భాస్కరరావు, దుర్యోధనిగా ఈవూరి వెంకటరెడ్డి నటిస్తారని పేర్కొన్నారు. వీటితో పాటు సత్యహరిశ్చంద్రలో (వారనాసి సీను), హరిశ్చంద్రునిగా కె.రామ్‌కుమార్, నక్షత్రకునిగా సి.హెచ్.కోటేశ్వరరావు, చంద్రమతిగా జి.రత్నకుమారి, వీరబాహుగా టి.కోటేశ్వరరావులు కాటి సీనులో హరిశ్చంద్రునిగా పి.శ్రీనివాసరెడ్డి, చంద్రమతిగా జి.రత్నకుమారి నటిస్తారని తెలిపారు.

**శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి మరియు శ్రీవీరాంజనేయ స్వామి వార్ల దేవస్థానము**
**పొన్నూరు, పొన్నూరు మండలం, గుంటూరు జిల్లా(ఆం.ప్ర.) ఫోన్:08643-247099**

**టెండరు ప్రకటన**

గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణము నందు గల శ్రీసహస్రలింగేశ్వరస్వామి మరియు శ్రీ వీరాంజనేయ స్వామివార్ల దేవస్థానమునకు చెందిన ఈ క్రింద తెలిపిన పనులకు గాను రిజిష్టరు కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు పనులకు గాను టెండరు షెడ్యూల్సును ది.02-9-2023 నుండి 18-9-2023 సాయంత్రం 4గం॥లు వరకు శ్రీ స్వామి వారి దేవాలయము నందు పొందవచ్చును. టెండరు దరఖాస్తుతో పాటు టెండరు ధరావత్తు పైకము డి.డి.గాని నగదు గాని చెల్లించి రసీదును పొంది ఇందులో జతపరచవలెను. పూర్తి చేసిన టెండర్లు ది. 20-9-2023 ఉదయం 11:30 గం॥లు వరకు స్వీకరించబడి అదే రోజు సాయంత్రం 4 గం॥లుకు సీల్డు టెండర్లును దేవాలయ కార్యనిర్వహణాధికారి వారిచే తెరువబడును. పూర్తి వివరముల కొరకు శ్రీ స్వామివారి దేవాలయము నందు పని దినములలో సంప్రదించగలరు.

| పనిపేరు | అంచనా విలువ | టెండరు ధరావత్తు | టెండరు షెడ్యూలు ఖరీదు | పనిపూర్తి చేయు కాలము |
|---|---|---|---|---|
| 1.రెండు గాలిగోపురముల మధ్య ఇంప్రూవ్‌మెంట్ వర్క్ | రూ.4,06,464/- | రూ.5,000/- | రూ.1000/- | 6నెలలు |
| 2. దేవాలయం ముందు ఇంప్రూవ్‌మెంట్ పనులు | రూ.2,61,147/- | రూ.2,000/- | రూ.500/- | 3నెలలు |

పొన్నూరు
తేది : 01-9-2023

తుల్లిమిల్లి శ్రీనివాస్
కార్యనిర్వహణాధికారి

# దూర విద్య లక్ష్యాలకు అనుగుణంగా కృషి చేయాలి

**జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ కల్పశ్రీ**

**మాచర్ల, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** దూర విద్య లక్ష్యాలకు అనుగుణంగా గ్రామ స్థాయిలో వెల్ఫేర్ అసిస్టెంట్లు కృషి చేయాలని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ కల్పశ్రీ అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో హెచ్ఎం రామారావు అధ్యక్షతన నిర్వహించిన దూరవిద్య అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. దూర విద్య ద్వారా అందించే సర్టిఫికెట్లు నియత విద్య సర్టిఫికెట్లకు సమానమన్నారు. వీటి ద్వారా ప్రభుత్వ పథకాలు, ఉద్యోగాలు పొందవచ్చన్నారు. పదిహేను సంవత్సరాలు పైబడి నియత విద్యకు దూరమైన వారికి విద్యనందించేందుకు దూరవిద్య తోడ్పడుతుందన్నారు. అందరం సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆమెను దుశ్శాలువలతో సన్మానించారు. అనంతరం పాఠశాలలోని తరగతులు, పరిసరాలను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ అక్బర్, హుస్సేన్, నియోజకవర్గ పరిధిలోని ఎంఈవోలు పాల్గొన్నారు.




# కన్యకా పరమేశ్వరి అమ్మవారికి కుంకుమ పూజలు

**మాచర్ల, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:**
మాచర్ల పట్టణంలో వేంచేసియున్న శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి శుక్రవారం కుంకుమ పూజలు జరిపారు. శ్రావణ శుక్రవారంను పురస్కరించుకొని అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తమను చల్లగా చూసి కరుణించి కాపాడాలని వేడుకున్నారు.



# వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం షెడ్యూల్

**మాచర్ల, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలో శనివారం నిర్వహించనున్న దివంగత వైఎస్ఆర్ వర్ధంతిలో ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల యూత్ జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు పాల్గొననున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను వైసీపీ కార్యాలయం శుక్రవారం విడుదల చేసింది. ఉదయం 10 గంటలకు పట్టణంలోని బస్టాండ్ వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి పిన్నెల్లి సోదరులు నివాళులర్పించనున్నారు. 10:30 గంటలకు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేయనున్నారు. 11 గంటలకు రింగురోడ్డు సెంటర్, 11:30 గంటలకు రైల్వే స్టేషన్ రోడ్డులో ఏర్పాటు చేయనున్న వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొంటారు. 12 గంటలకు దుర్గి మండలం ఆత్మకూరు జంక్షన్లో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు.

# ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన అంకాళమ్మ అమ్మవారు

**కారంపూడి, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:**
కారంపూడి పట్టణంలో వేంచేసియున్న శ్రీఅంకాళమ్మ అమ్మవారు శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకుడు వలివేటి శ్రీనివాసశర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. ముదిరాజు సామాజిక వర్గీయులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో తులతూగాలని అమ్మవారిని వేడుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# గురజాలలో పౌష్టికాహార మాసోత్సవాల ర్యాలీ

**గురజాల, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** గురజాల పట్టణంలో శుక్రవారం పౌష్టికాహార మాసోత్సవాల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీవో రుక్సానా సుల్తానా మాట్లాడుతూ రక్తహీనతకు గురి కాకుండా గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాల న్నారు. తక్కువ ఖర్చుతో పోషకాహారం తయారు చేసుకునే విధానాన్ని వివరించారు. కాయకూరలు, ఆకుకూరలు, రాగి, జొన్న పిండి, చపాతి వంటి వంటకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.



# జెండాదిమ్మె ధ్వంసం

**దుర్గి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** అడిగొప్పల బస్టాండ్‌సెంటర్‌లో కార్మిక, రైతుకూలీసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండాదిమ్మెను ధ్వంసం చేశారు. గ్రామానికి చెందిన వ్యక్తి వ్యాపారం చేసుకునేందుకు ఆ ప్రాంతంలో బొంకును ఏర్పాటు చేసేందుకు జెండాదిమ్మెను పగలకొట్టినట్లు సమాచారం. గతంలో అడిగొప్పల గ్రామం పీపుల్స్‌వార్ పార్టీ ప్రభావిత గ్రామం కావటం సుమారు 15 సంవత్సరాల క్రితం మేడే సందర్భంగా రైతుకూలీ, కార్మిక సంఘాలు జెండాదిమ్మెను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ప్రశాంతంగా ఉన్న ఆ గ్రామంలో జెండాదిమ్మెను ధ్వంసం చేయటంతో ఎటువంటి పరిస్థితులకు దారితీస్తుందోనని గ్రామస్తులు ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు.




# గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

**విజయపురిసౌత్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**
మాచర్ల మండలం చింతలతండా గ్రామంపై తండాలో నివాసం ఉంటున్న కేతావత్ శంకర్‌నాయక్ (45) తండ్రి డాక్యా కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. గురువారం అర్ధరాత్రి ఇంటి వద్ద నుండి బయలుదేరి సాగర్ వెళ్ళే రహదారిలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి వెళ్ళిపోయింది. శంకర్‌నాయక్ అక్కడికక్కడే మరణించాడు. దారి వెంట వెళ్ళే కొంత మంది వ్యక్తులు చూసి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. మృతునికి ఇద్దరు మగ పిల్లలు, ఒక అమ్మాయి ఉన్నారు. మృతదేహాన్ని మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. విజయపురిసౌత్ ఎస్.ఐ. పి.అనీల్‌కుమార్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రీ సర్వేపై జాయింట్ కలెక్టర్ సమీక్ష

**పెదకూరపాడు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**
శాశ్వత హక్కు కల్పించేందుకే రిసర్వ్ జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ రైతుల భూములకు శాశ్వత హక్కు కల్పించేందుకు రీ సర్వే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో విఆర్ఓలతో, తహాశీల్దార్‌తో రీ సర్వే పై సమీక్ష నిర్వహించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నామని, కొన్ని గ్రామాల్లో రీ అలాగనే జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 113 గ్రామాలలో రీ సర్వే జరుగుతుందన్నారు. జనవరి 30వతేదీ నాటికి రీ సర్వే కార్యక్రమం పూర్తవుతుందన్నారు గ్రామాలలోని రైతులు రెవిన్యూ అధికారులకు సహకరించాలన్నారు. రైతులు గ్రామాల్లో అందుబాటులో ఉండి సర్వేను పూర్తి చేసుకోవాలన్నారు. ముఖ్యంగా జగనన్న పాల వెల్లువ జిల్లాలో 273 గ్రామాలలో ప్రారంభించినట్లు, ప్రతి రోజు 13 వేల లీటర్లు నుంచి సేకరిస్తున్నామన్నారు. పాడి రైతులు సంక్షేమం కోసం రూ.1.60 లక్షల వరకు 7 శాతం రుణాలు అందిస్తున్నామన్నారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ షమారాణి, డి.టి.నిర్మలకృష్ణ, విఆర్ఓ నాగరాజు, ప్రసాద్, పాల్, సైదా, జోజి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి కుంకుమ పూజలు

**సత్తెనపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** శ్రావణమాసం మూడవ శుక్రవారాన్ని పురస్కరించుకొని పట్టణంలోని కన్యకా పరమేశ్వరి అమ్మవారికి, అష్టలక్ష్మి అమ్మవార్లకు కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి విశేష అలంకరణలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు.

# హ్యాపీ రిసార్ట్స్‌లో బిసివై పార్టీ ఉద్యోగాల సంబరం

**--మంగళగిరిలోనే బిసివై పార్టీ ప్రధాన కార్యాలయం --బిసివై పార్టీ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్**

**మంగళగిరి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** రాష్ట్రంలో గతంలో ఎన్నడూలేని విధంగా ఒకేరోజు దాదాపు 500కంపెనీల్లో 50వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు రామచంద్రయాదవ్ తెలిపారు. ఈనెల 2,3తేదీలు శని,ఆదివారాల్లో మంగళగిరి హ్యాపీ రిసార్ట్స్‌లో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని బిసివై పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ప్రకటించారు. శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ అధ్యక్షులు రామచంద్రయాదవ్ రెండు రోజులపాటు జరగనున్న జాబ్ మేళాకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సుమారు 500కంపెనీల నుండి ప్రతినిధులు హాజరు కాబోతున్నారని తెలిపారు. ఇప్పటికే సుమారు 50వేల మందికి పైగా ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకున్నారని మిగిలిన వారు నేరుగా వచ్చి ఈ జాబ్ మేళాలో పాల్గొంటారని చెప్పారు. జాబ్‌మేళాకు హాజరయ్యే అభ్యర్థులకు అన్ని రకాల సదుపాయాలను హ్యాపీ క్లబ్‌లో ఏర్పాటు చేశారన్నారు. పార్టీ ఆవిర్భావ సభలో ప్రకటించిన విధంగా తొలి కార్యక్రమంగా యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు కల్పించే కార్యక్రమం తొలిగా చేపట్టామని తెలిపారు. అలాగే రానున్న రోజుల్లో మరికొన్ని చోట్ల యువతీ యువకులకు ఉద్యోగ సంబరాల కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక లో సంబంధించిన సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటాయిని తెలిపారు. అర్హత కలిగినవారు డైరెక్టుగా బైపాస్ రోడ్డులోని హ్యాపీ క్లబ్‌లో జరిగే జాబ్ మేళాలో పాల్గొనవచ్చున్నారు. వైసీపీ ప్రభుత్వం యువతకు ఉద్యోగ అవకాశాలన కల్పించడంలో పూర్తిగా వెనుకబడి పోయిందని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ దారుణంగా ఓటమి పాలవ్వడం ఖాయం అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈమధ్య జోకులు మీద జోకులు వేస్తున్నారని ఇందులో భాగంగానే రాష్ట్రంలో 175కు 175స్థానాల విజయం సాధిస్తామని చెప్పడం ఈ ఏడాది పెద్ద జోక్ అని ఎద్దేవ చేశారు. ప్రస్తుతం పార్టీ నిర్మాణ పనులపై దృష్టి పెట్టడం జరిగిందని, త్వరలోనే తమ పార్టీకి ఎన్నికల సంఘం గుర్తు కేటాయించడం జరుగుతుందని చెప్పారు. మంగళగిరిలోనే రాష్ట్ర ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మరికొద్ది రోజుల్లో పార్టీ రాష్ట్ర జిల్లా మండల స్థాయి కమిటీలను ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించారు. శని, ఆదివారం మంగళగిరి హ్యాపీ రిసార్ట్స్‌లో జరగనున్న ఉద్యోగ సంబరాల్లో యువతీ యువకులు భారీ స్థాయిలో పాల్గొని తమ భవిష్యత్తును బంగారు మయం చేసుకోవాలని సూచించారు.



# తెనాలిలో నాదెండ్ల ఈసారైనా గట్టెకేనా?

**అయినా పొత్తులో భాగంగా గెలుస్తాననే దీమా**

**తెనాలి, సెప్టెంబర్ 1, ప్రభాత వార్త :** ఉభయ రాష్ట్రాల చివరి సభాపతిగా పని చేసిన నాదెండ్ల మనోహర్ జనసేన పార్టీలో అధ్యక్షుడికి తలలో నాలుకుగా ఉంటూ రాష్ట్ర వ్యాప్తంగా చక్రం తిప్పుతున్నారు. జనసేనాని రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని సీట్లను ఇటీవల ప్రకటించిన నేపధ్యంలో తెనాలి కూడా ప్రకటించారు. తెనాలి నుండి నాదెండ్ల మనోహర్ పేరును ఖరారు చేశారు. అయితే 2019 ఎన్నికల్లో ఇక్కడ నుండి పోటీ చేసి పరాజయం పాలైన నాదెండ్ల ప్రస్తుతం రాజకీయ పరిణామాల పొత్తుల నేపధ్యంలో తన గెలుపు నల్లేరు మీద నడకలాగానే ఉంటుందని భావించి ఉండవచ్చు కాని కాపు సామాజిక వర్గాలతో సన్నిహితంగా ఉంటూ సొంత సామాజిక వర్గాలను, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీలను పట్టించుకోవడం లేదనే విమర్శలు ఎక్కువగా వినపడుతున్నాయి. రాష్ట్రంలో జరుగుతున్న అంశాలపై ప్రెస్‌మీట్లు పెట్టి వెళ్ళడమే తప్ప గ్రామాల్లో పర్యటించిన దాఖలాలు కనిపించడం లేదు. పట్టణ సమీపంలోని ఖాజీపేట, నందివెలుగు, అత్తోట, చక్రాయపాలెం వంటి గ్రామాల్లో జనసైనికులను కలిసి వెళుతున్నారే తప్ప మిగితా వర్గాలకు అందుబాటులో ఉండటం లేదని ప్రజల్లో విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. తన సొంత సామాజిక వర్గం నియోజకవర్గంలో ఎంతో బలంగా ఉన్నప్పటికి వారితో మమేకం అవ్వడంలో నాదెండ్ల వెనుకబడిపోయాడని విమర్శ ఉంది. టిడిపి, జనసేన పొత్తు తనను గట్టెకిస్తుందని భావిస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. అయినప్పటికి పొత్తులో ఉన్న సామాజిక వర్గాలను కూడా కలుపుకుపోయినప్పుడే గెలుపు సాధ్యమవుతంది తప్ప ఒకే సామాజిక వర్గం వెనుక తిరగడంలో ఆంతర్యం ఏమిటని ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు. అధికార పార్టీ నేతలు ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వారికి అందుబాటులో ఉంటుంటే నాదెండ్ల తనకు ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నాడని జనసైనికులు కొంత మంది వాపోతున్నారు. ఒకే సామాజిక వర్గానికి నమ్ముకుని ఏ పార్టీ గెలిచిన దాఖలాలు చరిత్రలో లేవన్న సంగతి గుర్తుంచుకోవాలని ప్రజలు అనుకుంటున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజలందరిని సామాజిక వర్గాలతో పని లేకుండా కలుపుకుపోయినప్పడే గెలుపు సాధ్యమవుతుందన్న విషయాన్ని నాదెండ్ల మనోహర్ వంటి సీనియర్ రాజకీయ నాయకుడిగా చెప్పాల్సిన అవసరం లేదని సందర్భం వచ్చినప్పుడు ఆయన రాజకీయ చతురత ఉపయోగించి గెలిచేందుకు ప్రయత్నం చేస్తాడని ఓ వర్గం అంటుంది. ఇప్పటికైనా నాదెండ్ల మనోహర్ తన సొంత నియోజకవర్గంలోని ప్రజలందరితో మమేకమై పార్టీ సిద్ధాంతాలను వారికి చేరువ చేస్తేనే జనసేన నాయకుడిగా గెలుపు సులభంగా దొరుకుతుందని తెలుసుకోవాలని ప్రజలు భావిస్తున్నారు.

# ఖాతాదారులు భయపడవల్సిన అవసరం లేదు

**: జోనల్ అధికారి శంకరరావు**

**యడ్లపాడు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** యూనియన్ బ్యాంకులో ఉన్న ఖాతాదారులు భయపడవల్సిన అవసరం లేదని, మీరు బ్యాంకులో కుదవ పెట్టిన బంగారం భద్రంగా బ్యాంకులోనే ఉన్నదని, కావున మీరు ఎటువంటి అందోళన చెందకుండా ఉండాలని, త్వరలో మీరు అడిగిన పిదప మీ బంగారాన్ని మీకు చూపటం జరుగుతుందని నర్సరావుపేట జోనల్ అధికారి శంకరరావు పేర్కొన్నారు. బ్యాంకులో ఉన్న అప్రైజర్ అనే వ్యక్తి హరీష్ 2012వ సంవత్సరం నుండి విధులు నిర్వహించుతున్నాడని, ఇతను స్టేట్‌బ్యాంకులో నూ విధులు నిర్వహించుతున్నాడని, ఇప్పటి వరకు అతనిలో ఎటువంటి మార్పుకనపడలేదని, బుధవారం బంగారం అప్పగించకుండా కనిపించకుండా పోవటంతో అనుమానం రావటం జరిగిందని తెలిపారు. కుటుంబ సభ్యులను విచారించినా వారికి ఏమీతెలియదని తెలిపారన్నారు. వెంటనే నలుగురు అప్రైజర్స్‌ను రప్పించి బ్యాంకులో ఉన్న 1886ఖాతాదారుల వివరాలు క్షుణంగా పరిశీలించామన్నారు. ఇప్పటి వరకు 1400ఖాతాలు తనిఖీచేయగా అందులో 54నకిలీ ఖాతాలను గుర్తించామని, వీటి విలువ సుమారు 99లక్షల వరకు ఉంటుందన్నారు. ఇందులో బ్యాంకు లాసుపోయిందికాని, ఖాతాదారులకు ఎక్కడా లాసులేదని, వారి బంగారం భద్రంగానే ఉందన్నారు. ఇతను గత మూడు సంవత్సరాల నుండి ఇటువంటి వ్యవహారానికి పాల్పడినట్లు తెలుస్తుంది. గతంలో బ్యాంకులో విధులలో చేరేసమయంలో 8సెంట్లు స్థలం, పది లక్షల షూరిటీ, హౌసింగ్ లోన్ వంటివి ఉన్నాయన్నారు. హరిష్ అనే వ్యక్తి వారి భార్య, స్నేహితులు వంటి వారిపైర్లపై నకిలీ బంగారాన్ని పెట్టి నగదు తీసుకోవటం జరిగిందన్నారు. ఇతనికి ఎటువంటి అలవాట్లు లేవని, కానీ ఇప్పుడు తెలుస్తున్న వివరాల ప్రకారం అన్‌లైన్ వ్యాపారం కమోడిటీ ట్రేడింగ్‌లో పెడుతున్నట్లు తెలుస్తుందని, వీటిని అన్నింటిని స్టేషన్‌లో ఫిర్యాదుచేయటం జరిగిందన్నారు.



# స్టేట్ బ్యాంకు ఖాతాదారులకు ఎక్కడా సమస్య లేదు

**: మేనేజర్ అనిల్‌కుమార్**

**యడ్లపాడు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** స్టేట్ బ్యాంకులో ఉన్న ఖాతాదారులకు ఎటువంటి సమస్యలేదని, ఇక్కడకూడా హరీష్‌అనే వ్యక్తి అప్రైజర్‌గా గత మూడు సంవత్సరల నుండి ఉన్నాడని, ఇతనితోపాటు మరో వ్యక్తి కూడా ఉంటాడని, వీరి పరిశీలన పూర్తి అయిన తదుపరి మా బ్యాంకు గోల్డు అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించిన పిదపనే వాటిని అమోదించటం జరుగుతుందని యడ్లపాడు స్టేట్ బ్యాంకు మేనేజర్ పి అనిల్‌కుమార్ పేర్కొన్నారు. యూనియన్ బ్యాంకులో అప్రైజర్‌గా ఉన్న వ్యక్తి అక్కడ మోసం చేసివెళ్ళిపోవటం జరిగిన విషయం తెల్సిన విషయమే. అయితే దీనికి అయన స్పందిస్తూ బ్యాంకులో సుమారు 2వేల వరకు గోల్డు ఖాతాదారులు ఉన్నారని, ప్రతి మూడు మాసాలకు ఒకసారి ఉన్నతాధికారులు పంపిన అప్రైజర్స్ వచ్చి క్షుణంగా పరిశీలించి వెళతారని, గత మాసంలోనే పరిశీలనకూడా పూర్తి అయ్యిందన్నారు. మరలా ఉన్నతాధికారులు పరిశీలన చేస్తున్నారని, ఇప్పుడు కొత్త ఖాతాదారులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు నూతనంగా అప్రైజర్‌ను నియమించటం జరిగిందన్నారు. కావున మాబ్యాంకులో ఎటువంటి సమస్య లేదని తెలిపారు. అదేవిధంగా ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలందించే దిశగా బోయపాలెం, ఎన్ఎస్ఎల్, వసంతా నూలు మిల్లు వద్ద నూతన ఎటిఎమ్, సిడిఎమ్, ఎస్‌డికె మిషన్‌లు ఏర్పాటుకు ఉన్నతాధికారుల అనుమతులకు పంపటం జరిగిందని, అవి త్వరలోనే వచ్చిన వెంటనే అయా ప్రాంతాలలో మిషన్‌లు ఏర్పాటుచేయటం జరుగుతుందన్నారు. ఈయనతోపాటు బ్యాంకు సేల్స్ సర్వీసెస్ అధికారి జేమ్స్ పాల్గొన్నారు.



# అమాయకుడిని మోసం చేసి నకిలీ ఏటిఎం కార్డు చేతిలోపెట్టిన అగంతకుడు

**యడ్లపాడు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :**
మోస పోయే అంతకాలం మోస గించే వాడు ఉంటూనే ఉంటాడు అనటానికి నిదర్శం ఇది. మండల పరిధిలోని చెంఘీస్కాన్‌పేట గ్రామానికి చెందిన గంధం రాంబాబు ఇతను వ్యవసాయ కూలిపనులు చేసుకుంటూ ఉంటాడు. ఇతనికి స్టేట్ బ్యాంకులో ఎకౌంటు ఉంది. అయితే అతని ఖాతాలోనుంచి ఏటిఎమ్‌లో డబ్బులు తీసుకుందామని, తన గ్రామం నుండి బోయపాలెం గ్రామంకు చేరుకొని అక్కడ ఉన్న ఏటిఎమ్‌లో తన కార్డు ద్వారా నగదు తీస్తున్న తరుణంలో ఎక్కడి నుంచి వచ్చాడో ఒక వ్యక్తి వచ్చి పక్కనుండి అతనికి నగదు డ్రాచేయకుండా మినీ స్టేట్ మెంట్ తీసి అందులో నగదును పరిశీలించి అతని ఏటిఎమ్ ఇవ్వకుండా దాని బదులు మోసగాడివద్ద నున్న నకిలీ ఎటిఎమ్ ఇచ్చి పంపించాడు. తీరా ఇంటికి వెళ్లేసరికి మెసేజులు రావటం ప్రారంభించాయి. ఇదేమిఅని గమనించగా అప్పటికే అగంతకుడు ఖాతాలో ఉన్న 25వేల రూపాయలను స్వాహాచేయటం జరిగింది. మరుసటి రోజు బ్యాంకుకు వెళ్లి ఏటీఎమ్ బ్లాక్‌చేయించటం జరిగిందని, వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశామన్నారు. అగంతకుడి వద్ద చేతిలో దాదాపు పది వరకు ఏటీఎమ్ కార్డులు ఉన్నాయని తెలిపాడు. కాయ కష్టం చేసుకొని జీవించే తనని మోసం చేసిన వ్యక్తిని పట్టుకొని తనకు న్యాయం చేయాలని పోలీసును కోరటం జరిగిందన్నాడు.

# రెండు ద్విచక్రవాహనా ఢీకున్న సంఘటనలో వ్యక్తి తీవ్రగాయాలు

**యడ్లపాడు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :**
మండల కేంద్రం యడ్లపాడు గ్రామ సమీపంలోని ఎర్ర కొండ వద్ద గురువారం రాత్రి సమయంలో రెండు ద్విచక్రవాహనాలు ఢీకున్న సంఘటనలో వ్యక్తికి తీవ్రగాయాలు అయ్యాయి. సంఘటనకు సంబధించి ఎస్సై సురేష్‌కుమార్ వివరిస్తే పల్సర్ బైక్‌పై మైదవోలు గ్రామానికి చెందిన పాలతోటి కిషోర్, శ్యామ్‌సుందర్ అనే వారు యడ్లపాడు నుండి సర్వీస్ రోడ్డులో గుంటూరు వైపు వెళుతున్నారని, అయితే వెనుక నుండి యడ్లపాడు గ్రామానికి చెందిన కుంచాల సాయిబాబు, పల్లపు వీరాంజి అనే ఇరువురు బులెట్ బండిపై వేగంగా వచ్చి వెనుక నుండి పల్సర్ బైక్‌ను ఢీకొనటం జరిగిందని, ఈ ప్రమాదంలో కుంచాల సాయిబాబు ప్రస్తుతం అపస్మారక స్తితిలో ఉన్నాడని, మిగిలిన వారు గాయాల పాలవ్వగా వారు చికిత్స పొందుతున్నారని తెలిపారు.

# ఈ క్రాప్ బుకింగ్‌ను ఇచ్చిన సమయంలో పూర్తి చేయాలి

**పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళి**

**దాచేపల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** ఈ క్రాప్ బుకింగ్ ను ఇచ్చిన సమయంలో పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయాధికిరి ఐ.మురళి అన్నారు. గురువారం మండలంలోని పొందుగల గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని ఆయన సందర్శించి ప్రస్తుతం ఈ క్రాప్ బుకింగ్‌ను, ఎరువుల అమ్మవాలను పరిశీలించి తగిన సూచనలు ఇస్తూ ఈ క్రాప్ బుకింగ్‌ను ఇచ్చిన సమయంలో కంప్లీట్ చేయాలని సూచించారు. అదేవిధంగా రైతులందరూ వాణిజ్య పంటలే కాకుండా ప్రస్తుత వాతావరణ పరిస్థితులను బట్టి ప్రత్యామ్నయంగా కంది పంట వేసుకోవచ్చునని రైతులకు తెలియజేసారు. ఈ కార్యాక్రమంలో మండల వ్యవసాయాధికిరిణి డి.పాపకుమారి, విఏఏ వాణి రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రామాపురం గ్రామాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్

**దాచేపల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** మండలంలోని రామాపురం గ్రామాన్ని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర శ్యాంప్రసాద్ గురువారం సందర్శించడం జరిగింది. గ్రామంలోని సచివాలయంలో పిఎం కిసాన్ ల్యాండ లింకేజీ కి సంబంధించిన పెండింగ ఉన్న వాటిని పరిశీలించారు. పెండింగ్ ఉన్నటువంటి వాటిని వెంటనే క్లియర్ చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యాక్రమంలో మండల తహాశీల్దార బి.వెంకటేశ్వర్లు నాయక్, మండల వ్యవసాయాధికారిణి డి,పాపకుమారి, గ్రామ విహెచ్ఏ గాలిబ్సా తదితర రైతులు పాల్గొన్నారు.



# పొందుగలలో "బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యాక్రమం

**దాచేపల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యాక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని పొందుగల గ్రామంలో కార్యాక్రమాన్ని గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళ, రైతు, వెనుకబడిన తరగతుల సాధికారత బోపేతంతోపాడు ఇతర సంక్షేమ అభివృద్ది కార్యక్రమాలో పేదలను ధనికులుగా తీర్చిదిద్దడానికి భవిష్యత్తు గ్యారెంటీ మ్యానిఫెస్టో గురించి ప్రజలకు తెలియపరచడానికి ప్రజలను చైతన్యవంతం చేసి 2024లో టిడిపి అధికారంలోకి వచ్చాక భవిష్యత్తు గ్యారెంటీ లోని వాగ్దానాలను ఎటువంటి వివక్ష లేకుండా నిబంధనలు విధించకుండా అమలు చేయడంతో పాటు మన రాష్ట్ర అధివృద్ధికి పాటు పడడానికి చంద్రబాబు నాయుడు కృషి చేస్తారని ప్రతి ఒక్కరూ భవిష్యత్తుకు గ్యారెంటీ ఇది బాబు ష్యూరిటి కార్యక్రమంలో భాగస్వాములు కావాలంటే నమోదు చేయించుకోవాలని ఆయన అన్నారు. అనంరతం ఇంటిటికి తిరిగి భవిష్యత్తు గ్యారెంటీ మ్యానిపెస్టో ప్రతి ఒక్కరికి వివరించడం జరిగింది. భవిష్యత్తు గ్యారెంటీ లోని సంక్షేమ పధకాల ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి ఎంత ఆదాయం అందబోతుందో ప్రతి ఒక్కరిక ఇవివరించి భవిష్యత్తుకు గ్యారెంటీ-ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమంలో నమోదు చేయించి గ్యారెంటీ కార్డును ఆయా కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొందుగల గ్రామానికి చెందిన కార్యకర్తలు నాయకులు దాచేపల్లి మండలంలోని రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, టౌన్, వార్డు స్దాయిల్లో వివిధ హోదాల్లో ఉన్నటువంటి నాయకుఉల మహిళలు కార్యకర్తలు ,యువకులు తదితరులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**సత్తెనపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** భవన నిర్మాణ కార్మికుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం కార్మికులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ రెండు నెలల్లో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అసెంబ్లీలో, మంత్రి వర్గ సమావేశాలలో తమ సమస్యల గురించి ప్రస్తావించాలని డిమాండ్ చేశారు. అనంతరం మంత్రి రాంబాబుకు వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్ళారు. అయితే రాంబాబు అందుబాటులో లేకపోవడంతో ఆయన కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు.

**జనసేన మద్దతు...** భవన నిర్మాణ కార్మికుల నిరసనకు జనసేన పార్టీ తరపున మద్దతు తెలుపుతున్నట్లు ఆ పార్టీ నాయకులు బొర్రా వెంకట అప్పారావు, కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావులు అన్నారు. కార్మికుల ర్యాలీలో మద్దతుగా జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక పుతుంబాక వెంకటపతి భవన్‌లో ఏర్పాటు చేసిన సహపంక్తి భోజనాల కార్యక్రమంలో కార్మికులతో కలిసి జనసేన పార్టీ నాయకులు భోజనాలు చేశారు.



# ఇడి,ఐటి దాడులు మరింత పెరుగుతాయ్..జాగ్రత్త

## ఇండియా కూటమి సమావేశం తర్వాత మల్లికార్జున్‌ఖర్గే




**ముంబయి, సెప్టెంబరు 1:** ప్రతిపక్షాల మహాకూటమి ఇండియా రెండు సమావేశాలు విజయవంతం కావడంతో బిజెపి, ఎన్డీయే కూటమిలో గుబులు బయలుదేరిందని, ప్రధానిమోడీచేస్తున్న ప్రసంగాలే ఇందుకు ఉదాహరణఅని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సిబిఐ, ఇడి, ఆదాయపు పన్నుశాఖ దాడులు మరిన్ని పెరుగుతాయని, ఇండియా కూటమి నేతలందరూ సిద్ధంగా ఉండాలని సవాళ్లకు ఎదురీదే శక్తితో ముందుకు పోవాలని ఖర్గే పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ ఇటీవలిప్రసంగాల్లో ఇండియా కూటమిని విమర్శించారని, అంతేకాకుండా పవిత్ర భారత దేశం పేరును ఒక ఉగ్రవాద సంస్థతోను,బానిసత్వానికి గుర్తుగాను పోల్చారని ధ్వజమెత్తారు. ప్రతిపక్ష నాయకులపై ఇడి,ఐటి దాడులు కొత్తకాదని పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, రాజస్థాన్‌ల జరుగుతున్నాయని, గతవారంలో జార్ఖండ్, ఛత్తీస్‌ఘర్‌లలోకూడా జరిగిన అంశాన్ని ఖర్గే గుర్తుచేసారు. సమాజంలోని ప్రతి వర్గం అంటే రైతులు, యువత, మహిళలు, సామాన్యమధ్యతరగతి ప్రజలు, మేధావులు,ఎన్జీవోలు, జర్నలిస్టులు అందరూ కూడా బిజెపి అధికార దుర్వినియోగం ఎదుర్కొంటున్నారని, 140 కోట్ల భారతీయులు ఇపుడు తమతమ సమస్యలనుంచి అధిగమించేందుకు ప్రత్యామ్నాయం బలంగా కోరుతున్నారన్నారు. విషపూరిత మతవిధానం బిజెపి ఆర్‌ఎస్‌ఎస్‌లు పెంచిపోషించాయని, తొమ్మిదేళ్లుగా దేశంలో విస్తృత వ్యాప్తిచేసాయని ఆయన ఆరోపించారు. విద్వేషనేరాలు కూడా అమాయక రైలు ప్రయాణీకులపైనా, అమాయకులైన పాఠశాల విద్యార్థులపైనా నమోదుచేస్తున్నారన్నారు. అత్యంత దారుణంగా సామూహిక అత్యాచారాలుచేసిననిందితులు విడుదలయితే వారిని సత్కరించి గౌరవిస్తున్నారని, దేశంలో అత్యంత కీలక రాష్ట్రంలో ఇవి చోటుచేసుకున్నాయని, దీన్నిబట్టిచూస్తే మహిళలను నగ్నంగా ఊరేగించినా కేసులు ఉండటంలేదని మోడీజీ భారతావనిలో కార్గిల్ హీరో భార్యను కూడా విడిచిపెట్టలేదని ఆరోపించారు. దళితులు, గిరిజనులపైనా మూత్రం పోసిన నాయకులున్న దేశం మనది అని విదేశాలు విమర్శిస్తున్నాయని, నిందిఉతులు స్వేచ్ఛగా తిరిగేందుకు బిజెపి ప్రభుత్వం అనుమతిస్తోందన్నారు. రాష్ట్రాలకు పన్నులవాటా అందడంలేదని, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో ఎంఎన్‌రేగా నిధులు అందడంలేదన్నారు. ప్రత్యేకగ్రాంట్లు, నిర్దిష్టపథకాల గ్రాంటులు కూడా విపక్ష పాలిత రాష్ట్రాలకు లేవని, ఆర్థికసంఘం సూచనలు విస్మరించారన్నారు. పెట్టుబడిదారులు తమతమ పెట్టుబడులు, ప్రాజెక్టులను విపక్ష పాలిత రాష్ట్రాలనుంచి తరలివెళ్లేవిధంగా బిజెపి ఒత్తిడితెస్తోందని, విధిలేక వారందరూ బిజెపి పాలిత రాష్ట్రాలకు వెళుతున్నారన్నారు. మొత్తం వ్యవస్థలను తన గుప్పిట్లో ఉంచుకోవాలని బిజెపి చూస్తోందని, ఈడీ చీఫ్ నియామకం, సిబిఐ డైరెక్టర్ల నియామకాలనుంచి ఎన్నికల సంఘం కమిషనర్లు, చివరకు ఉన్నతన్యాయస్థానాల్లో జడ్జిల నియామకాలు కూడా తమ కనుసన్నల్లో జరగాలనే కోరుతోందని ఖర్గే ఆరోపించారు. పార్లమెంటులోప్రతిపక్ష నేతల ప్రసంగాలను సంసద్ టివి సెన్సార్‌చేస్తోందని, ఇపుడు ఇండియా బలం చూసి బిజెపి, ఎన్డీయేలకు వణుకుపుడుతోందన్నారు.

## ఇండియా కూటమిలో అనుకోని అతిథి

### విస్తుపోయిన కాంగ్రెస్ నాయకులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** ముంబైలో రెండు రోజులపాటు నిర్వహిస్తోన్న ఇండియా కూటమి సమావేశానికి రాజ్యసభ సభ్యుడు కపిల్‌సిబాల్ హాజరవడం కాంగ్రెస్ నాయకులను ఒకింత గందరగోళానికి గురి చేసింది. కపిల్ సిబాల్ దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. గత ఏడాది ఆ పార్టీని వీడి సమాజ్‌వాది పార్టీ మద్దతుతో రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఈ క్రమంలో సిబాల్ రాక కాంగ్రెస్ నేతలను ఆశ్చర్యానికి గురిచేసినట్లుగాసంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ కూటమి సమావేశానికి కపిల్ సిబాల్‌కు ఆహ్వానం లేదు. ఆహ్వానంలేని కపిల్ సిబాల్ ఈ భేటీకి హాజరుకావడంపై కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరే దృష్టికి తీసుకువెళ్లారు. అయితే సిబాల్ రాకపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాత్రం అభ్యంతరం లేదని చెప్పినట్లుగా తెలుస్తోంది. కాగా సమావేశం అనంతరం కాంగ్రెస్‌పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీలకు దూరంగా ఇతర కూటమి నేతలతో కలిసి కపిల్ సిబాల్‌కనిపించడం గమనార్హం. పంజాబ్‌ముఖ్యమంత్రి భగవంత్ మాన్, సేన ఎంపి సంజయ్‌రౌత్ తదితరులతో కలిసి మాట్లాడారు. వేణుగోపాల్ అభ్యంతరాలపై సేన ఎంపి సంజయ్‌రౌత్ ఆయనకు సరి చెప్పారు. ప్రస్తుతం ఆయన స్వతంత్ర ఎంపి అయినందున ఆయన ఎక్కడికయినా రావచ్చని ఆయన చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

## రష్యాకు రామస్వామి ఆఫర్!



**మాస్కో, సెప్టెంబరు 1:** రిపబ్లికన్ పార్టీ తరపున అమెరికా అధ్యక్ష పదవి రేసులో నిలిచేందుకు పోటీ పడుతున్న భారత సంతతికి చెందిన వివేక్ రామస్వామి రష్యా విషయంలో విభిన్న వైఖరిని ప్రకటించారు. అమెరికాకు ప్రధాన అడ్డంకిగా మారిన చైనాను ఎదుర్కొనే సమయంలో రష్యా చాలా కీలకమైందని ఆయన అభిప్రాయపడ్డారు. మాస్కోను ఎట్టి పరిస్థితుల్లో బీజింగ్ పక్షాన చేరనీయకూడదన్నారు., తాను ఎన్నికల్లో గెలిచి శ్వేత సౌధంలో అడుగుపెడితే ఈ లక్ష్యాన్ని సాధించేందుకు రష్యాకు మంచి డీల్‌ను ఆఫర్ చేస్తామని ప్రకటించారు. రామస్వామి మీడియా సంస్థతో మాట్లాడుతూ తాను అధ్యక్షుడినైతే, ప్రస్తుతం ఉక్రెయిన్-రష్యా మధ్య ఉన్న సరిహద్దులను యధాతథంగా ఉంచేసేలా చేయడంతో పాటు, నాటోలో ఉక్రెయిన్‌కు స్థానం ఇవ్వకపోవడం, ఆంక్షల తొలగింపు వంటి నిర్ణయాలు తీసుకొంటారని వెల్లడించారు. దీనికి ప్రతిగా రష్యా కూడా చైనాతో సైనిక బంధం నుంచి వైదొలగాల్సి ఉంటుందన్నారు.' స్పష్టమైన దార్శనికతతో ఉన్నాను. పుతిన్ అంగీకరించేలా ఓ ఒప్పందం చేసుకొంటాను, అది అమెరికన్ల ప్రయోజనాలను కూడా కాపాడుతుంది. అదేంటంటే, ప్రసుత్తం రష్యా- ఉక్రెయిన్ మధ్య నియంత్రణ రేఖలను యధాతథంగా ఉంచేస్తాను. కీవ్‌కు నాటోలో స్థానం ఇవ్వం. పుతిన్ ఒప్పందాన్ని అంగీకరించేందుకు ఇవి చాలు. ఇందుకు ప్రతిగా మెరుగైన ఆఫర్లు కూడా అమెరికాకు లభించాలి. చైనాతో సైనిక బంధం నుంచి వైదొలగాలి. వాస్తవానికి ఈ బంధం నేడు అమెరికా ఎదుట ఉన్న అతిపెద్ద ముప్పు. 1972లో నిక్సన్ చేసిన దానికి పూర్తిగా రివర్స్‌లో చేస్తాను' అని వివరించారు. పశ్చిమార్ధ గోళం నుంచి రష్యా సైనిక బలగాలు తగ్గించుకొనేలా చేస్తానని రామస్వామి పేర్కొన్నారు. మాస్కోతో ఆర్థికసంబంధాలను పునరుద్ధరిస్తానన్నారు. అప్పుడు చైనాతో అవసరం మాస్కోకు తగ్గిపోతుందని వివరించారు. ప్రస్తుతం తాము రష్యాతో సంబంధాలు తెంచుకోవడం వల్లే చైనా పశ్చిమ దేశాలకు విలువైనదిగా మారిందన్నారు.

## ఏడాది మొత్తం విభిన్న తరహా రాకెట్ ప్రయోగాలు

### ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్



**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** ఆదిత్య ఎల్1 ఉపగ్రహ ప్రయోగం తర్వాత ఈ ఏడాది మొత్తం విభిన్న తరహా రాకెట్లను శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన రాకెట్ ప్రయోగానికి ముందు ఆనవాయితీగా సమీపంలోని సూళ్లూరుపేటలో వెలసిన శ్రీచెంగాళమాతా పరమేశ్వరిదేవిని దర్శించుకొని పూజలు చేశారు. ఇటీవల సైన్స్ కార్యక్రమాలలో దైవ పూజలు ఎందుకన్న విమర్శలు వినిపిస్తున్నప్పటికీ సోమనాథ్ తన నమ్మకాన్ని మరోసారి స్పష్టం చేశారు. చెంగాళమ్మ ఆలయంలో పూజల అనంతరం స్థానికులు సోమనాథ్‌కు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆదిత్య ఎల్1 ఉపగ్రహ ప్రయోగం విజయవంతం కావాలని అమ్మవారిని దర్శించి మొక్కుకున్నట్లు చెప్పారు. శనివారం జరిగే ఈ ప్రయోగ విజయంపై తమకు ఎంతో నమ్మకం ఉందన్నారు. చంద్రయాన్-3 సక్సెస్‌తో తమ బాధ్యత మరింత పెరిగిందని, ప్రస్తుతం జాబిల్లిపై ప్రజ్ఞాన్ రోవర్ బుడిబుడి అడుగుల సన్నివేశాలను మీరంతా చూస్తున్నారు కదా అని నవ్వుతూ మాట్లాడారు. భవిష్యత్తులో జరిగే ప్రయోగాల గురించి ఆయన చెప్తూ అక్టోబర్‌లో గగన్‌యాన్‌కు సంబంధించిన ముందస్తు ప్రయోగం ఉంటుందన్నారు. మానవ రహిత గగన్‌యాన్‌ను ఖచ్చితంగా ప్రయోగిస్తామని చెప్పారు. అనంతరం జిఎస్‌ఎల్‌వి మార్క్2 రాకెట్ ద్వారా ఇన్‌శాట్ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తామని సోమనాథ్ చెప్పారు. స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో మూడవ ప్రయోగం కూడా త్వరలోనే జరుగుతుందన్నారు. ఆ తర్వాత మరొక పిఎస్‌ఎల్‌వి, వీలయితే ఎల్‌విఎం3 ప్రయోగాలు కూడా ఇదే ఏడాది నిర్వహిస్తామని చెప్పారు. ఆదిత్య ఎల్1ను గురించి ఆయన మాట్లాడుతూ తాము ఎల్1 పాయింట్‌కి ఉపగ్రహాన్ని చేర్చడం కోసం 125 రోజుల సమయం పడుతుందని చెప్పారు. రాకెట్ ప్రయోగం తర్వాత ఎన్నిమార్లు భూకేంద్రాల నుంచి దాన్ని నియంత్రిస్తామన్నది చెబుతామని పేర్కొన్నారు. ఛైర్మన్ వెంట షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, గ్రూప్ డైరెక్టర్ పి.గోపీకృష్ణ తదితరులు ఉన్నారు.

## కేంద్రమంత్రి కౌశల్ కిషోర్ ఇంట్లో యువకుడు దారుణ హత్య

**లక్నో, సెప్టెంబరు 1:** ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో దారుణం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున కేంద్రమంత్రి కౌశల్ కిషోర్ నివాసంలో ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. కాగా మంత్రి ఇంట్లో మృతి చెందిన యువకుడు కేంద్రమంత్రి కౌశల్ కిషోర్ కొడుకు వికాశ్ కిషోర్ స్నేహితుడిగా పోలీసులు గుర్తించారు. మృతుడి పేరు వినయ్ శ్రీవాస్తవగా పోలీసులు నిర్ధారించారు. సోమవారం తెల్లవారుజాము 4.15 గంటలకు ఈ ఘటన జరిగినట్లు తెలిపారు. ఘటనాస్థలి నుంచి మంత్రి కుమారుడి పేరుతో ఉన్న లైసెన్స్డ్ పిస్టల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసునమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా ఈ ఘటనపై కేంద్రమంత్రి కౌశల్ కిషోర్ స్పందించారు. తన నివాసంలో యువకుడి హత్య జరిగిన సమయంలో తన కొడుకు ఇంట్లో లేడని కేంద్ర మంత్రి తెలిపారు. కాగా కౌశల్ కిషోర్ ప్రస్తుతం కేంద్ర గృహనిర్మాణం, పట్టణాభివృద్ధి శాఖ సహాయశాఖ మంత్రిగా ఉన్నారు. స్వయంగా కేంద్ర మంత్రి ఇంట్లోనే యువకుడు దారుణ హత్యకు గురికావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## చెస్ చిచ్చరపిడుగు ప్రజ్ఞానంద కుటుంబంతో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** గతవారం చెస్ ప్రపంచకప్‌లో రజత పతకం సాధించి చరిత్ర సృష్టించిన తమిళనాడు చెస్ చిచ్చరపిడుగు ప్రజ్ఞానందను ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ అభినందించారు. ప్రజ్ఞా, అతని తల్లి దండ్రులను ప్రధాని నిన్న ఆయన నివాసానికి పిలిపించుకున్నారు. చెస్ మేధావిని అభినందించిన ప్రధాని అతని తల్లిదండ్రులతో ఆప్యాయంగా మాట్లాడారు.

వారితో ఫొటోలు దిగారు. వీటిని సోషల్ మీడియాలో షేర్ చేసిన మోడీ తన ఇంటికి విశిష్ట అతిథులు వచ్చారని ట్వీట్ చేశారు. ప్రజ్ఞానందను అతని కుటుంబంతో సహా కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది. పట్టుదల, తపనకు నిదర్శనం ప్రజ్ఞానంద, నిన్ను చూసి గర్విస్తున్నా అని పేర్కొన్నారు. మరోవైపు ప్రజ్ఞానందపై ప్రశంసలు, ప్రోత్సాహకాల వర్షం కురుస్తోంది.

తమిళనాడు సిఎం స్టాలిన్ ప్రోత్సాహక బహుమతి కింద రూ.30 లక్షల నజరానా అందించారు. వ్యాపార దిగ్గజం ఆనంద్ మహీంద్రా అతని తల్లిదండ్రులకు ఎక్స్ యూవీ 400 ఎలక్ట్రిక్ కారును బహుమతిగా ఇస్తానని ప్రకటించారు.

## 12 యేళ్లలో 42.5 కోట్లకు విమానప్రయాణికులు

### దేశీయంగా పెరుగుతున్న ఎయిర్‌ట్రాఫిక్

### కేంద్ర పౌరవిమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** భారత్‌లో విమాన యానం చేసే ప్రయాణీకుల సంఖ్య 2035 నాటికి 42.5 కోట్లకు చేరుతుందని పౌరవిమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వెల్లడించారు. దేశీయ ఎయిర్‌ట్రాఫిక్‌లో 25శాతంపెరిగి 1.21 కోట్లమందికి ప్రయాణీకులు పెరిగారని, అంతకుముందు ఏడాదితోపోలిస్తే 25శాతంపెరిగినట్లు తేలిందన్నారు. ప్రస్తుతం 14.5 కోట్లమంది విమానాల్లోప్రయాణిస్తున్నారని, రానురాను ఈసంఖ్య 42.5 కోట్లకు చేరుతుందని అన్నారు. దేశంలోని పౌరవిమానయాన రంగం అంతర్జాతీయ సంస్థలను కూడా ఆహ్వానిస్తోందని, భారత్‌లో అవకాశాలు అందిపుచ్చుకోవాలని ప్రోత్సహిస్తోందన్నారు. గ్వాలియర్‌లో జరిగిన అంతర్జాతీయ ఏరోస్పేస్ కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ పౌరవిమానయానరంగంలో ప్రాంతీయ ఎయిర్ కనెక్టివిటీని పెంచామని, దీనివల్ల దేశంలో నాలుగు ప్రాంతీయ క్యారియర్లు వచ్చాయని అన్నారు. దేశంలో పౌరవిమానయాన రంగానికి మంచి భవిష్యత్తు ఉందని, అందువల్లనే ఏరోస్పేస్ కంపెనీలు తమతమ యూనిట్లను భారత్‌లో ఏర్పాటుచేయాలని మంత్రి సింధియా ఆహ్వానించారు. కేవలం సేవల పరంగానే కాకుండా,ఉత్పత్తిపరంగాకూడా భారత్‌లో వైమానిక రంగానికి అపార అవకాశాలున్నాయని అన్నారు. సమ్మిళిత అంతర్జాతీయ విలువల సమాహారంవైపు కదలిక అన్న సందేశంతో ఈ ఏరోస్పేస్ సదస్సు నిర్వహిస్తున్నట్లు సిఐఐ నిర్వాహకులు వెల్లడించారు.

## ఓవైసీ ర్యాలీలో పాక్ అనుకూల నినాదాలు, కేసు నమోదు



**రాంచీ, సెప్టెంబరు 1:** ఝార్ఖండ్‌లో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ పాల్గొన్న ఎన్నికల ప్రచార ర్యాలీలో ఓ యువకుడు పాకిస్థాన్ అనుకూల నినాదాలు చేయడంపై తాజాగా కేసు నమోదైంది. డుమరీ నియోజకవర్గ ఎమ్మెల్యే జగర్నాత్ మహాతో మృతితో ఖాళీ అయిన స్థానానికి సెప్టెంబరు 5న ఉప ఎన్నిక జరగనుంది. ఈ ఎన్నికల్లో ఎంఐఎం తరఫున అబ్దుల్ మొబిన్ రిజ్వీ పాల్గొంటున్నారు. మొబిన్‌కు మద్దతుగా మజ్లిస్ పార్టీ నేతలు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ కూడా పాల్గొన్నారు. అయితే ఓవైసీ ప్రసంగిస్తున్న సమయంలో ర్యాలీకి హాజరైన ఓ యువకుడు పాకిస్తాన్ అనుకూల నినాదాలు చేశాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో పోలీసులు యువకుడితో పాటు మజ్లిస్ అభ్యర్థి ఎండిఅబ్దుల్ మొబిన్ రిజ్వి, ర్యాలీ నిర్వాహకుడు ముజఫర్ హసన్‌నురానీ, ఇతరులపై కేసు నమోదు చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించినందుకు కేసు పెట్టారు. అయితే వైరల్ అవుతున్న వీడియో నకిలీదని, ట్యాంపరింగ్ జరిగిందని ఝార్ఖండ్ ఎంఐఎం అధ్యక్షుడు ఎం.డిషాకిర్ పేర్కొన్నారు.

## హసన్ ఎంపి ప్రజ్వాల్‌రేవన్న ఎన్నికచెల్లదు - కర్ణాటక హైకోర్టు తీర్పు



**బెంగళూరు, సెప్టెంబరు 1:** కర్ణాటకలోని హసన్ నియోజకవర్గటంనుంచి జెడిఎస్ పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయిన ప్రజ్వాల్‌రేవణ్ణ ఎన్నిక చెల్లదనికర్ణాటక హైకోర్టు శుక్రవారం తీర్పు చెప్పింది. మాజీ ప్రధాని దేవేగౌడ మనుమడు అయిన ప్రజ్వాల్ రేవణ్ణ హసన్‌నియోజకవర్గంనుంచి పోటీచేసి గెలిచారు. జస్టిస్ కె నటరాజన్ తన తీర్పులో రేవణ్ణ ఎన్నిక చెల్లదని నిర్ధారించారు. జి.వేవరాజెగౌడ అనే ఓటరు ఈనియోజకవర్గం పరిధిలోని ఓటరు ఈ కేసును దాఖలుచేసారు. బిజెపినుంచి పోటీచేసి ఓటమి చెందినఎ మంజు అనే నాయకుడు కూడా రేవన్న ఎన్నిక చెల్లందని సవాల్‌చేసారు. ఎన్నికల్లో అనేక అవకతవకలకు పాల్పడ్డారని, ఎన్నికలప్రక్రియ నియమనిబంధనలకు విరుద్ధంగా ప్రజ్వాల్‌రేవణ్ణ ఎన్నిక జరిగిందని వారు వాదించారు. 2019 పార్లమెంటు ఎన్నికల్లో ప్రజ్వాల్‌రేవన్న ఒక్కరు మాత్రమే జెడిఎస్‌నుంచి ఎన్నికయ్యారు. ఆనాడు బిజెపి టికెట్‌పై పోటీచేసి ఓటమి పాలయిన మంజు ప్రస్తుతం జెడిఎస్‌లోనే చేరి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఎన్నికల్లో రేవన్న అక్రమాలకు పాల్పడ్డారని, ఆయన ఆస్తులను ఎన్నికల సంఘానికి నివేదించలేదని వాదించారు. జస్టిస్ నటరాజన్ ఈ తీర్పు వివరాలను కోర్టు హాలులో చదివి వినిపించారు. పిటిషనర్లు దాఖలుచేసిన పత్రాలను కోర్టు అనుమతించిందని, సమగ్ర వాదనల అనంతరం ప్రజ్వాల్‌రేవన్నను తిరిగి వచ్చిన అభ్యర్థిగా మాత్రమే పరిగణిస్తున్నట్లు చెపుతూ ఆయన ఎన్నిక చెల్లనిదిగా నిర్ధారిస్తున్నట్లు తెలిపారు. అయితే పిటిషనర్లు కోరినవిధంగా మంజూను విజేతగాప్రకటించాలన్న అభ్యర్థనను కొట్టివేసారు. మంజు కూడా ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడిన ఆరోపణలున్నందున విజేతగా ప్రకటించలేమని ప్రకటిం చింది. ఎన్నికల సంఘం ప్రజ్వాల్ తండ్రి హెచ్‌డి రేవన్నపై చర్యలు తీసుకోవాలని రేవన్నతోపాటు సోదరుడు ఎమ్మెల్సీ సూరజ్ రేవన్నలపైనా ఎన్నికల్లో అక్రమాలకు సంబంధించి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధ్య చట్టం కింద దాఖలయిన ఈకేసులో హెచ్‌డి రేవన్న, సూరజ్ రేవన్నలపేర్లను కూడాచేర్చారు. వీరందరికీ నోటీసులు జారీచేసి అందుకు తగిన చర్యలు తీసుకోవాలనికోరారు. ప్రధానంగాప్రజ్వాల్ తన ఆస్తుల వివరాలను వెల్లడించలేదని పిటిషనర్లు పేర్కొన్నారు. చెన్నాంబికా కన్వెన్షనల్ హాల్ కనీసం ఐదు కోట్ల విలువచేస్తుందని, కేవలం 14 లక్షలుగా మాత్రమే ప్రజ్వాల్‌చూపించారన్నారు. బ్యాంకు నిల్వలు తమ ఖాతాలో ఐదు లక్షలు ఉన్నాయని చెపా్ౖరని, కాని 48 లక్షలమేర డిపాజిట్లు ఉన్నాయని పిటిషనర్లు ఆరోపించారు. బినామీలపేరిట అనేక ఆస్తులు ఎంపికి ఉన్నాయని ఆదాయపుపన్ను శాఖపరిధిలో మోసానికి పాల్పడిన కేసులున్నాయన్నారు.

## హరిద్వార్‌లో పంజా విసురుతోన్న డెంగ్యూ - 103కి చేరిన రోగుల సంఖ్య

**హరిద్వార్, సెప్టెంబరు 1:** హరిద్వార్‌లో ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వానల కారణంగా వరదలు, కొండచరియలు విరిగిపడడంతో ఒక్క సారిగా డెంగ్యూ వ్యాపించింది. దాంతో ప్రజలు రోగాల బారిపడుతున్నారు. వీరిలో ప్రస్తుతం డెంగ్యూ సోకిన రోగుల సంఖ్య 103గా ఉంది. ఆకస్మాత్తుగా డెంగ్యూ ప్రబలడంతో జిల్లాలో భయానక వాతావరణం నెలకొంది. అయితే ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులన్నీ రోగులతో నిండి ఉన్నాయి. ఎక్కడ చూసినా చాంతాడంత క్యూలే దర్శనమిస్తున్నాయి. ఇకపోతే కంఖాల్, రుహాల్కీ, రూర్కీ ప్రాంతాల్లోని ఆస్పత్రుల్లో దుర్భరమైన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఐసోలేషన్ వార్డులను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా హరిద్వార్ జిల్లాలో డెంగ్యూ కేసుల సంఖ్య 103కు చేరిందని, అలాగే ఇలిసా పాజిటివ్ కేసులు కూడా అంతకంతకు పెరుగుతూనే ఉన్నాయని హరిద్వార్ సిఎంఒ డా. మనీష్‌దత్ తెలిపారు. సెప్టెంబరు, అక్టోబరులో కూడా ఉష్ణోగ్రతలు ఇలాగే కొనసాగితే డెంగ్యూ కేసులు అధికమయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కాగా, డెంగ్యూను నివారించడంలో భాగంగా.. ప్రభావిత ప్రాంతాల్లో ఆరోగ్య విభాగం తరుచుగా వైద్య బృందాలను పంపుతున్నది. అలాగే ప్రజలకు ముందుజాగ్రత్త చర్యగా ఇలిసా పరీక్షలు చేస్తు న్నారు. ఇందులో భాగంగా పొరుగు ప్రాంతాల నుంచి వచ్చిన వారిని సైతం తనిఖీ చేస్తున్నారు. ఇటీవల హరిద్వార్‌ను సందర్శించిన ఇద్దరు పర్యాటకులకు కూడా డెంగ్యూ సోకినట్లు నిర్ధా రించారు. ఈ ప్రాంతంలో డెంగ్యూ నిరంతరంగా వ్యాప్తి చెందడంతో మున్సిపల్ కార్పొరేషన్ వారు ఫాగింగ్ చేయడంతో విఫలమవుతున్నారనే వాదనలు వినవస్తున్నాయి.

## సేవా సంస్థనే రాజకీయ పార్టీగా మార్చబోతున్న స్టార్ హీరో విజయ్!



**చెన్నై, సెప్టెంబరు 1:** ప్రముఖ తమిళ నటుడు, దక్షిణాదిలో పాపులారిటీ ఉన్న విజయ్ జోసెఫ్ రాజకీయాల్లోకి వస్తున్న విషయం తెలిసిందే. అసెంబ్లీ కంటే ముందే ఆయన పార్లమెంట్ బరిలోకి దిగ నున్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లోపే రాజకీయ ప్రవేశానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. సమాజసేవ కోసం స్థాపించిన తన విజయ్ మక్కల్ ఇయక్కమ్ సంస్థను రాజకీయ పార్టీగా మారుస్తారని తెలుస్తోంది. ఇప్పటికే ఈ సంస్థ కార్యకలాపాలను తీవ్రతరం చేశారు. ఈ సంస్థ ద్వారా రాష్ట్రంలో పది, ఇంటర్, పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు జిల్లాలవారీగా ఉపకార వేతనాలు అందించారు. సంస్థ నిర్వాహకులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు.

## 11యేళ్ల తర్వాత ఓపిఎస్ అక్రమసంపాదన కేసు విచారణ



**చెన్నై, సెప్టెంబరు 1:** తమిళనాడు మాజీ సిఎం పనీర్ సెల్వంకు మద్రాస్ హైకోర్టు షాకిచ్చింది. అక్రమ సంపాదన కేసు పునర్విచారణను సుమోటోగా స్వీకరించింది. ఈ కేసు నుంచి పన్నీర్ సెల్వంకు విముక్తి కల్పించిన దిగువ కోర్టుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు వివరాల్లోకి వెళితే 2001, 06 మధ్య కాలంలో దివంగత జయలలిత ప్రభుత్వంలో పన్నీర్ సెల్వం రెవన్యూశాఖ మంత్రిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయన ఆదాయానికి మించి రూ.1.77 కోట్ల మేర అక్రమంగా సంపాదించారంటూ 2006లో అధికారంలోకి వచ్చిన డిఎంకె ప్రభుత్వం ఆయనపై ఎసిబి కేసు నమోదు చేసింది. ఈ కేసులో పనీర్‌తో పాటు ఆయన భార్య విజయలక్ష్మి, కుమారుడు రవీంద్రనాథ్‌లతో పాటు ఆరుగురిపై ఛార్జిషీట్లు దాఖలయ్యాయి. 2011లో అన్నాడిఎంకె మళ్లీ అధికారంలోకి రాగానే అక్రమార్జన కేసుపై విచారణ జరిపేందుకు అనుమతిని వెనక్కి తీసుకుంది. ఇదే సమయంలో నిందితులపై ఆరోపణలు రుజువు చేసేందుకు సరైన ఆధారాలు లభించలేదంటూ ఎసిబి అధికారులు కోర్టుకు నివేదికలు అందించారు. దీంతో శివగంగ కోర్టు 2012లో వీరందరినీ నిర్దోషులగా ప్రకటించింది. ఈ తీర్పు వెలువడిన 11 ఏళ్ల తర్వాత సుమోటోగా కేసుపై పునర్విచారణ జరపాలని మద్రాస్ హైకోర్టు జడ్జి జస్టిస్ ఆనంద్ వెంకటేష్ నిర్ణయించారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నేతలకు వ్యతిరేకంగా కేసులు నమోదు చేయడం, ఆ తర్వాత ప్రతిపక్షాలు అధికారంలోకి రాగానే కేసులను రద్దు చేయడం వంటివి పరిపాటిగా మారాయని జస్టిస్ ఆనంద్ అన్నారు. ఎసిబి అధికారుల వైఖరి కూడా అధికార పక్షాలకు అనుకూలంగా ఉంటోందని విమర్శించారు. దిగువ కోర్టుల తీర్పుపై 12 ఏళ్ల గడిచినా పునర్విచారణ జరిపేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని గతంలో సుప్రీంకోర్టు చేసిందని ఆ ఉత్తర్వులకు అనుగుణంగానే పనీర్ సెల్వం కేసుపై పునర్విచారణ జరుపుతామని తెలిపారు.

## మణిపూర్‌లో 'కోమ్' తెగ గిరిజనులకు రక్షణ కల్పించాలి

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు మేరీకోమ్ లేఖ



**ఇంఫాల్, సెప్టెంబరు 1:** హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లో కోమ్‌గ్రామాలకు మిలిటెంట్‌గ్రూపులు చొరబడటాన్ని అరికట్టాలని బాక్సింగ్ స్టార్ మేరీకోమ్ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు లేఖరాసింది. తక్షణమే ఈ చొరబాట్లను అరికట్టేందుకు హోంమంత్రిజోక్యంచేసుకోవాలని ఆమె కోరింది. కోమ్ తెగ దేశీయంగా గిరిజన తెగకు చెందిన ఒక విభాగమని, మైనార్టీల్లో అత్యంత చిన్న తెగ అయినందున వారిపై యుద్ధభేరి మోగిస్తున్నారని ఆమెఓ వాపోయింది. ఘర్షణలకు దిగుతున్న రెండు తెగలమధ్య తాము నలిగిపోతున్నామని, రెండువైపులా తమ కులస్తులపై దాడులుజరుగుతాయని ముందునుంచే భయాందోళనలు ఉన్నాయని, అన్ని సమస్యలకు మధ్యలో నిలుచుని ఉన్నామని, అంతర్గతంగా నిస్తేజమైన పాలనాయంత్రాంగం, దీనికితోడు చిన్నపాటి తెగ కావడం, మైనార్టీ గిరిజనులయిన తమను కాపాడాలని ఆమో కోరింది. హింసకు పాల్పడుతున్న రెండుగ్రూపులను తమ తెగ గిరిజనులపై ఎటువంటి దాడులకు పాల్పడకుండా రక్షణ కల్పించాలని పద్మవిభూషణ్‌గ్రహీత కూడా అయిన మేరికోమ్ వెల్లడించింది. రాష్ట్రంలో శాంతిసామరస్య వాతావరణం ఏర్పాటుకు కేంద్రం మరింత చొరవచూపించాలని ఆమె అభ్యర్థించింది. అన్ని తెగలు శాంతియుత సామరస్య వాతావరణంలో జీవించేందుకు అనువైన వాతావరణంకల్పించాలని మేరీకోమ్ అభ్యర్థించింది.

# నెల్లూరు జిల్లా కోవూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసిబి దాడులు

## అనధికార లే అవుట్‌కు నలభైవేల డిమాండ్

## రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసిబి


పట్టుబడిన నగదుతోపాటు సబ్‌రిజిస్ట్రార్, మరొకరు

**కోవూరు(నెల్లూరు), సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి పక్కాగా రాజ్యమేలుతున్నది. రిజిస్ట్రేషన్‌కు ఎంతమొత్తమైతే ప్రభుత్వానికి చెల్లిస్తామో దానికి సంబంధించి 10శాతం తప్పనిసరిగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. ఒక అనదికార లే అవుట్‌కు సంబంధించి బాదితుడు రాజ్‌కుమార్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించగా అందుకు ఒక్కోదానికి రూ.20వేలు అనదికారికంగా చెల్లించాలని డాక్యుమెంట్ రైటర్లు చెప్పారు. అంతమొత్తం ఇచ్చుకోలేని బాధితుడు ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్‌ను ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న నెల్లూరు ఏసీబీ అధికారులు బాధితుడితో మాట్లాడి రూ.30వేలు ఇచ్చారు. ఈ మేరకు శుక్రవారం రాజ్‌కుమార్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి కార్యాలయంలో ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న టీ. రత్నం, డాక్యుమెంట్ రైటర్ వి. రాముకు అందజేశారు. ఈ లోగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ ప్రాంగణంలో రెక్కీ నిర్వహిస్తున్న ఏసీబీ డీఎస్పీ జీఆర్ మోహన్ ఆధ్వర్యంలో సీఐలు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అనధికారికంగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులనుంచి రూ.33,500 స్వాదీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డాక్యుమెంట్ రైటర్ రామును, ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న రత్నంను క్షుణంగా విచారించారు. ఈ సందర్భంగా ఏసీబీ సీఐలు జీఎల్ శ్రీనివాసరావు, కిరణ్, ఆంజనేయరెడ్డి, ఏఎస్పై సురేష్, తదితరులు డాక్యుమెంట్ రైటర్ రాముకు సంబంధించిన కార్యాలయాన్ని సైతం నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఉద్యోగుల నుంచి పూర్తి సమాచారాన్ని ఏసీబీ అధికారులు రాబట్టారు. మొత్తంమీద గతంలో ఎన్నడూ లేని విధంగా తొలిసారిగా తాలూకా కార్యాలయ ప్రాంగణంలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ దాడులు చేయడంతో ఈ ప్రాంగణం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ మేరకు..సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాసరావు, మరో ఇద్దరిపై కేసు నమోదుచేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. అన్నీ ఉన్నా అక్రమంగా డబ్బులడిగారు.రాజ్‌కుమార్, బాధితుడు తాను చేయబోయే రిజిస్ట్రేషన్‌కు అన్నీ పత్రాలు సరిగ్గా ఉన్నా సబ్ రిజిస్ట్రార్ ఒక్కో డాక్యుమెంట్‌కు రూ.20వేలు కావాలని అడిగారని దీనికి సంబంధించి మిగతా వివరాలకొరకు డాక్యుమెంట్ రైటర్ రామును సంప్రదించాలని ఆయన చెప్పారని బాధితుడు తెలిపాడు. అంతమొత్తం ఇచ్చుకోలేక తాను ఏసీబీ అధికారులను ఆశ్రయించానని బాధితుడు ఈ సందర్భంగా తెలియజేశారు.

# యేళ్లు గడుస్తున్నా పూర్తి కాని వాహనాల మండపం

## శివరాత్రి లోగా పూర్తిచేయటానికి సన్నాహాలు

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో తేరువీధిలోని దేవాంగుల మండపం నిర్మాణం నత్తనడకను మరిపిస్తుంది.ఏళ్ళుగా సాగుతుంది. రేయింబవళ్ళు పనులు చేయాల్సిన కాంట్రాక్టర్ పట్టించుకోవటం లేదు. అధికారులు స్పందించటం లేదు.ఉత్సవాల సందర్భంగా స్వామి అమ్మవార్లను ఇతర దేవతలను ఇక్కడ చక్కగా చలువ పందిళ్ళు వేసి వాహనాల్లో ఎక్కిస్తున్నారు.చక్కటి మండపం ఉండగా దానిని కుడివైపుకు జరిపారు.రాబోవు రోజుల్లో మాస్టర్‌ప్లాన్ అమలును దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలుచేపడుతున్నారు.కాంట్రాక్టర్లు ఏమో శ్రీకాళహస్తీశ్వరాలయంలో పనులు దక్కించుకుంటే చాలు ఎంత కాలం అయినా చేయవచ్చు. పట్టించుకోరనే నిర్లక్ష్యం కాంట్రాక్టర్లలో ఉంది. ఇంజనీరింగ్ అధికారులు పరిపాలనాభవనాలకే పరిమితమౌతున్నారు.సుమారు 12 సంవత్సరాల తరువాత దేవాంగుల మండపానికి మోక్షం వస్తుందని చెప్పవచ్చు. శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ మండపాన్ని పూర్తి చేయుటకు సంబంధిత కాంట్రాక్టర్‌ను ఒప్పించారు. 2010లో శ్రీకృష్ణదేవరాయలచే నిర్మించిన రాజగోపురం కుప్ప కూలింది.ఈ రాజగోపురాన్ని నవయుగ కన్‌స్ట్రక్షన్స్ యాజమాన్యం పునర్నిర్మించింది.అయితే రాజగోపురం కూలినపుడు పునర్నిర్మాణానికి దేవాంగుల సత్రం అడ్డమని పడగొట్టారు.అదే తరహాలో మళ్ళీ నిర్మించి ఇస్తామంటూ దేవాంగుల సంఘానికి భరోసా ఇచ్చారు. ఈ మేరకు 2017లో రాజగోపురం నిర్మాణం పూర్తి అయి కుంభాభిషేకం జరుపుకుంది. అయితే దేవాంగుల సత్రం నిర్మాణానికి తెలుగుదేశం హాయాంలో ఆర్భాటంగా శంకుస్థాపన చేసారు. తీరా పనులు ప్రారంభించలేదు. తరువాత 2019లో వైకాపా అధికారంలోకి వచ్చింది. వారి హయాంలో మరో సారి ఆర్భాటంగా శంకుస్థాపన పునాది రాయి వేసారు.ఈ పనులను రూ.1.2 కోట్ల అంచనాలతో టెండర్లు పిలిచారు. 2019లో ఓపెన్ మండపం నిర్మాణానికి నిర్ణయించారు. ఈ పనులను చేపట్టుటకు చిత్తూరుకు చెందిన శ్రీధర్‌రెడ్డి అనే కాంట్రాక్టర్ అంచనా రేట్ల కన్నా 3శాతం తక్కువకు పనులు చేస్తామంటూ టెండర్ దాఖలు చేసారు. అయితే అధికారంలో ఉన్న నాయకుని వద్ద కార్యకర్తలు (దేవాంగుల సంఘం) మా మండపం పనులను మేము చేసుకుంటామని పట్టుబట్టారు. వారికే పనులు అప్పగించారు. రెండేళ్ళ తరువాత తాము చేయలేమంటూ చేతులెత్తేసారు.దాంతో మళ్ళీ


నత్తనడకన జరుగుతున్న దేవాంగుల మండప నిర్మాణం

నాయకుడు కాంట్రాక్టర్‌ను ఒప్పించారు. అయితే 2021లో దేవాదాయశాఖ క్లోజ్‌డ్ మండపం నిర్మాణానికి అనుమతించారు. అంటే పాత రాతితోనే నిర్మించాలి.కొత్త రాయి అవసరమైతే వాడుకోవచ్చునని పేర్కొన్నారు.

శివరాత్రి నాటికి పూర్తి చేస్తాం: చైర్మెన్

శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరిగే ఉత్సవాల సందర్భంగా స్వామి అమ్మవార్లను శివయ్య గోపురం నుంచి గాలిగోపురం గుండా వాహనాల మండపం వద్ద చేర్చి ఇక్కడ ప్రతిష్టించి తరువాత వాహనాల మండపంలో ప్రతిష్టించి ఊరేగింపుకు పంపుతారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది శివరాత్రి నాటికే పూర్తి చేయాలని సంకల్పించాము.కానీ వివిధ కారణాలతో పూర్తి చేయలేకపోయాం. ప్రస్తుతం కాంట్రాక్టర్‌పై వత్తిడి తెస్తున్నామన్నారు. 2024 మహాశివరాత్రి నాటికి కొత్త దేవాంగుల మండపం నిర్మాణం పూర్తి అయి స్వామి అమ్మవార్ల కార్యక్రమాలు ఇక్కడ నుంచి జరుగుతాయని వివరించారు.పట్టణంలోని నాలుగుమాడావీధుల్లో వెలసిన కృష్ణారెడ్డి మండపం, పెండ్లి మండపం, బేరివారి మండపాలకు ఆధ్యాత్మిక శోభ చేకూర్చేటట్లు తీర్చి దిద్దాలని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సూచించారని ఆయన ఆదేశాలతో దేవాంగుల మండపం నిర్మాణానికి టెండర్ వేసిన కాంట్రాక్టరే ముందుకు వచ్చారన్నారు.

# జనసేన మెగా వైద్య శిబిరం

## రెండోరోజు కొనసాగిన సేవలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అమలాపురం,సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా అమలాపురం జనసేన నాయకులు డిఎమ్మార్ శేఖర్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించారు. రాజమహేంద్రవరం జీఎస్ఎల్ హాస్పిటల్స్ సౌజన్యంతో నల్లా ఇంద్రాణి మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ మెడా మెడికల్ క్యాంప్‌ను షాదీఖానా వద్ద గురువారం ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ క్యాంప్ నందు 18 విభాగాలకు సంబంధించిన కౌంటర్లను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మెగా వైద్య శిబిరాన్ని కోనసీమ ఐఎంఏ శాఖ స్థానిక అధ్యక్షులు డాక్టర్ రోహిణీ మూర్తి, డాక్టర్ శారద ప్రారంభించగా క్యాన్సర్ స్కానింగ్ సెంటర్‌ను జనసేన నాయకులు డిఎమ్మార్ శేఖర్, ఇతర వైద్య విభాగాలను నల్లా శ్రీధర్, మునిసిపల్ ప్రతిపక్ష నేత యేడిద శ్రీను, మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ళ సతీష్, నియోజకవర్గ నేత లింగోలు పండు, కౌన్సిలర్ పడాల శ్రీదేవి, దళిత ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి, జనసేన సీనియర్ నేత ఇసుకపట్ల రఘుబాబు, సర్పంచ్ ఇసుకపట్ల జయమణి తదితరులు ప్రారంభించారు. ఈ మెగా వైద్య శిబిరానికి పార్టీలకతీతంగా నాయకులు హాజరు కావడం విశేషం. మెదటి రోజు శిబిరంలో అన్ని విభాగాల్లోనూ వందలాది మందికి పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలియజేశారు. రెండోరోజు కూడా శిబిరంలో వందలాది మందికి వైద్య సేవలు అందించగా శిబిరాన్ని బివిసి విద్యా సంస్థల అధినేత బోణం కనకయ్య తదితరులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు,

ఛాంబర్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ, బోనం సత్యవరప్రసాద్, బిజెపి రాష్ట్ర నాయకులు యాళ్ళ దొరబాబు, నాయకులు అల్లాడ స్వామి నాయుడు,జనసేన నాయకులు కంచిపల్లి అబ్బులు, పడాల నానాజీ, ఆర్డీఎస్ ప్రసాద్, బట్టు పండు, డియస్సెన్ కుమార్, అడబాల తాతకాపు, సలాది బుచ్చిరాజు, ఆకుల సూర్యనారాయణ మూర్తి, పోలిశెట్టి కన్నా, గంగాబత్తుల కిషోర్, కంకిపాటి గోపి, పాలూరి నారాయణ స్వామి, అల్లాడ రవి, కరిముల్లా బాబా, నల్లా వెంకటేశ్వరరావు, నిమ్మకాయల సాయి, నిమ్మకాయల రాజేష్, వగ్రే శేషు, సాధనాల మురళీ, కడలి ఈశ్వరి, కాట్నం విశాలి, కొప్పుల నాగమానస, తిక్కా సరస్వతి, చాట్ల మంగతాయారు, వానపల్లి దుర్గాదేవి, కర్రి లక్ష్మీ దుర్గ, కరాటం వాణి, జనసేన పార్టీ వీరమహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

# ఆర్ధిక నేరాల కథనాలపై చంద్రబాబు స్పందన ఏమిటి?

## - రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్

**జగదాంబ,సెప్టెంబర్ 1, ప్రభాతవార్త** అవినీతి చక్రవర్తి చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడు పాల్పడిన ఆర్థిక నేరాలు ఒక ఆంగ్లపత్రిక ద్వారా బహిర్గతమయ్యాయని, ఇవన్నీ తప్పని,తాను నిజాయితీపరుడనని, ఈ కథనాలురాసిన పత్రికపై కేసు వేయడానికి చంద్రబాబు లేదా లోకేస్ ముందకు వస్తారా? అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్నాథ్ ప్రశ్నించారు. శుక్రవారం ఆయన సర్క్యూట్ హౌస్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడతూ లోకేష్ తన తల్లిని తాము పల్లెత్తు మాట కూడా అనకపోయినా, తమపై కేసులు పెట్టడానికి ముందుకు వచ్చాడని, ఇప్పుడు తన తండ్రిపై వచ్చిన కథనాలుతప్పని ఆయా పత్రికలపై కేసులువేయడానికి ముందుకు వస్తాడా? లేక నా తండ్రికి నాకు ఎటువంటి సంబంధం లేదని వదిలేస్తాడా?అని ప్రశ్నించారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు చేసిన ఆర్థిక నేరాలన్నీ రుజువులతో సహా బహిర్గతమయ్యాయని ఆయన అన్నారు. చంద్రబాబు ముడుపుల వ్యవహారాలు పత్రికల్లో వచ్చాయని,వాటినిఆయన ఖండించక పోవడాన్ని బట్టిచేస్తే, అవన్నీ నిజమేనని స్పష్టమవుతుందన్నారు. గతంలో తాను అసెంబ్లీలో ఇదే అంశంప అన్ని ఆధారాలతో సుమారు 45 నిమిషాలు మాట్లాడానని అమర్నాథ్ తెలియచేసారు. చంద్రబాబు ఆస్తులపై ఇన్కమ్ టాక్స్ డిపార్ట్‌మెంట్ దాడులు నిర్వహించినప్పుడు లెక్కల్లో లేని 2000 కోట్ల రూపాయలుదొరికినట్టు ఆధారాలతో సహా సంబంధిత శాఖ బహిరగ్రతం ఏసిందని అమర్నాథ చెప్పారు. 2016 సంవత్సరానికి ముందు నుంచే కాంట్రాక్టర్ల దగ్గర కిక్ బ్యాగ్స్ తీసుకున్నాడని, అమరావతి నిర్మాణాలలో అవినీతి సొమ్మును డొల్ల కంపెనీలకు చంద్రబాబునాయుడు ఏవిదంగా బదలాయించాడో చంద్రబాబు పర్సనల్ సెక్రటరీ ద్వారా ఇన్కమ్ టాక్స్ అధికారులు తెల్సుకున్నారన్నారు. అవినీతి అంటే ఏంటో తనకి తెలియదని, అవినీతి డబ్బు తాను ఎప్పుడూ చూడలేదనిచెప్పుకునే చంద్రబాబునాయుడు పత్రికల్లో వచ్చిన కథనాలకు ఎందుకు జవాబు చెప్పలేకపోతున్నాడని ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు పూర్తిగా అవినీతి ఊబిలో కూరుకుపోయాడని, తన అవినీతి సామ్రాజ్యం కూలిపోతుందనితెలిసి చంద్రబాబునాయుడు ఢిల్లీపెద్దల కాళ్లు పట్టుకుంటున్నాడని అమర్నాథ్ ఆరోపించారు. చంద్రబాబునాయుడు ఎంత ప్రయత్నించినా శేష జీవితంలో శిక్ష అనుభవించాల్సిందేనన్నారు. చంద్రబాబు ఈ జన్మలో చేసిన పపాలు ,ఈ జన్మలోనే అనుభవిస్తాడని మంత్రి అమర్నాథ్ అన్నారు కదా చంద్రబాబునాయుడు కొత్తగా భవిష్యత్‌కిగ్యారెంటీ అంటూ కొత్త నినాదంతో ప్రజల ముందుకు వస్తున్నాడని, గత ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానమైనా నెరవేర్చాడా? అని ఆయన ప్రశ్నించారు, రైతులను, మహిళలను పూర్తిగా మోసంచేసినచంద్రబాబును ప్రజలు నమ్మవద్దని మంత్రి అమర్నాథ్ హితవు పలికారు. చంద్రబాబు త బుర్ర ఉపయోగించి ఒక కొత్త పథకాన్ని అయినా ప్రకటించగలిగాడాఅని ఆయన ప్రశ్నించారు.

# సీమలో రైల్వే వంతెన పనులు

## - రైళ్ల రాకపోకలకు అంతరాయం

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో ముంబై-చెన్నై ప్రధాన రైలు మార్గం, గుత్తి-రేణిగుంట సెక్షన్‌లో ఇంజినీరింగ్ విభాగానికి చెందిన నెంబర్ 635వ వంతెన నిర్మాణానికి సంబంధజంచిన పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నందున ఈ మార్గంలో తిరిగే పలు రైళ్ల రాకపోకలు అంతరాయం ఏర్పడింది. ఈ నెల 04, 05, 09 తేదీల్లో తిరుపతి నుంచి హుబ్లీకు బయల్దేరే నెంబర్ 07657, ఈ నెల 05, 06, 10 తేదీల్లో హుబ్లీ నుంచి తిరుపతికు బయల్దేరే నెంబర్ 07658 ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేశారు. అలాగే ఈ నెల 04, 05, 09 తేదీల్లో విశాఖపట్నం నుంచి కడపకు బయల్దేరే నెంబర్ 17488, ఈ నెల 05, 06, 10 తేదీల్లో కడప నుంచి విశాఖపట్నంకు బయల్దేరే నెంబర్ 17487 తిరుమల ఎక్స్‌ప్రెస్ రైలును తిరుపతి-కడపల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. ఈ నెల 04, 05 తేదీల్లో మచిలీపట్నం నుంచి ధర్మవరం వెళ్లే నెంబర్ 17215 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 05, 10 తేదీల్లో ధర్మవరం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17216 ఎక్స్‌ప్రెస్ రైళ్లను నంద్యాల, ద్రోణాచలం, గుత్తిల మీదుగా మళ్లించారు. ఈ నెల 04, 09 తేదీల్లో రేణిగుంట నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 00761, ఈ నెల 03, 08 తేదీల్లో హజరత్ నిజాముద్దీన్ నుంచి రేణిగుంట వెళ్లే నెంబర్ 00762 పార్సిల్ ప్రత్యేక వీక్లీ రైలు సర్వీసులను గూడూరు, విజయవాడ, వరంగల్లు, బల్హార్షాల మీదుగా మళ్లించారు. ఈ నెల 05న, కాచిగూడ నుంచి మంగళూరు వెళ్లే నెంబర్ 12789, వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ నిర్ణీత సమయం కంటే రెండు గంటల నలబై నిమిషాలు, ఈ నెల 09న, ముంబై నుంచి చెన్నై ఎగ్మోర్‌కు బయల్దేరే నెంబర్ 22157 సూపర్ ఫాస్ట్ మెయిన్ నిర్ణీత సమయం కంటే వంద నిమిషాలు ఆలస్యంగా బయల్దేరుతాయి.

# ఇసుక తవ్వకాలపై ప్రభుత్వానికి రూ.2,300 కోట్లు ఆదాయం : మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**విజయవాడ,సెప్టెంబర్1, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వానికి ఇసుక తవ్వకాలపై రూ.2.300కోట్లు ఆదాయం లభించిందని రాష్ట్ర భూగర్భగనులశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పష్టం చేసారు.రాష్ట్రంలోని 110రీచ్‌లో ఇసుక తవ్వకాలు పూర్తిగా నిలిపివేసామని వెల్లడించారు.ఎన్‌జిటీ నుంచి పర్యావరణ అనుమతులు వచ్చిన తరువాత మాత్రమే తవ్వకాలు ఆరంభమవుతాయని తెలిపారు.ఇందుకు సంబంధించి ప్రత్యేక కమిటీ వేసామని తెలిపారు.సమాచార పౌరసంబంధాల శాఖ విడుదల చేసిన ప్రకటనను అనుసరించి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాష్ట్రంలో ప్రస్తుతం నదులు,జలాశయాల్లో పూడిక తీయడం(డీసిల్టేషన్) నిర్వహిస్తున్నామన్నారు.పూడిక తీతలు తప్ప ఎక్కడా ఇసుక తవ్వకాలు జరగడం లేదని వెల్లడించారు.రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు,విక్రయాలు జెపీ సంస్థ ద్వారానే జరుగుతున్నాయన్నారు.ఆ సంస్థకు మరో ఏడాది పొడిగింపు ఇచ్చామని మంత్రి వెల్లడించారు.జెపి సంస్థ సబ్ కాంట్రాక్టు ఎవ్వరికైనా ఇచ్చుకొవచ్చని తెలిపారు.దానిపై ప్రభుత్వానికి ఎటువంటి నియంత్రణ లేదన్నారు.ఒప్పందం ప్రకారం ఆ సంస్థ ప్రభుత్వానికి డబ్బు కడుతోందా? లేదా అన్నదే తమకు ముఖ్యమని స్పష్టం చేసారు.ఆ సంస్థ ఇచ్చిన సబ్‌కాంట్రాక్టులకు సంబంధించిన లావాదేవిలు ఆ పరిధిలోనే ఉంటాయన్నారు.ఇసుక తవ్వకాల్లో అక్రమాలంటూ చంద్రబాబు తప్పుడు ఆరోపణలు చేసారన్నారు.జేపీ సంస్థ కేంద్ర ప్రభుత్వానికి జీఎస్టీ చెల్లించిందా? లేదా అన్న విషయంతోను తమకు సంబంధం లేదన్నారు.అత్యంత పారదర్శకంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయన్నారు.ఇప్పటి వరకు జెపీ సంస్థ 6.70కోట్ల టన్నుల ఇసుక తవ్వించదన్నారు.ప్రభుత్వం ప్రతి విషయంలో చాలా స్పష్టతతో ఉంటుందన్నారు.చంద్రబాబు హయంలో ఇసుక తవ్వకాల్లో జరిగిన అక్రమాలకు హద్దే లేకుండా జరిగాయన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో రైల్వే స్టేషన్ పేర్లలో సవరణ

## - ఉత్తర్వులు జారీ చేసిన రైల్వేశాఖ

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వేజోన్ పరిధజలో ఉన్న డివిజన్‌లలోని పలు రైల్వే స్టేషన్‌లకు జంక్షన్ పదాన్ని అదనంగా జోడించడం ద్వారా రైల్వే స్టేషన్ల పేర్లను సవరిస్తూ రైల్వే శాఖ తాజాగా ఆదేశాలు జారీ చేసింది. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో కడప, పెండేకల్లు, కల్లూరు, రాయచూరు, ఓబులహరిపల్లే, ఎర్రగుంట్ల రైల్వే స్టేషన్ల పేర్లకు అదనంగా జంక్షన్ పదాన్ని జోడించుకోవాల్సి ఉంటుంది. అలాగే హైదరాబాద్ డివిజన్ పరిధిలోని అక్కన్నపేట, మనోహర బాద్, దేవకద్ర గద్వాల.. గుంటూరు డివిజన్ పరిధిలోని నల్లపాడు, సావల్యాపురం, నంద్యాల, పిడుగురాళ్ల న్యూ, విష్ణుపురం, విజయవాడ డివిజన్ పరిధిలోని కాకినాడటౌన్, వెంకటాచలం, కొమ్మరపుడి, సికింద్రాబాద్ డివిజన్ పరిధజలోని ఖానాపూర్, లాతూర్ రోడ్, బేతంపూడి, పరిడిపల్లి, తలాపూర్ రైల్వే స్టేషన్‌లకు అదనంగా జంక్షన్ పదాన్ని జోడించుకోవాల్సిందిగా రైల్వే శాఖ జారీ చేసిన ఉత్తర్వులలో పేర్కొంది.

# కోనసీమలో రౌడీషీటర్ హత్య!

**అమలాపురం,సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ఓ రౌడీషీటర్ హత్యకు గురయ్యాడు. మరో వ్యక్తి కూడా ఈ సంఘటనలో గాయపడాడు. స్థానికంగా కలకలం రేపిన ఈ సంఘటనకు సంబంధించి ప్రాథమిక సమాచారం ప్రకారం అమలాపురం మండలం ఈదరపల్లికి చెందిన పోలిశెట్టి కిషోర్‌పై కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి హత్యకు పాల్పడారు. ఈ సందర్భంలో అడపా సాయి అనే మరో యువకున్ని తీవ్రంగా గాయపరిచారని చెబుతున్నారు. గురువారం రాత్రి గ్రామంలో తలెత్తిన వివాదం నేపథ్యంలో ఈ హత్య జరిగి ఉంటుందని గ్రామస్థులు భావిస్తున్నారు. ఈదరపల్లి శ్మశానంలో ఉండగా పోలిశెట్టి కిషోర్, అతని స్నేహితుడిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసినట్లు తెలుస్తోంది. కేసు నమోదు చేసి పోలిశెట్టి కిషోర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అలాగే గాయపడిన అడపా సాయిని వైద్యం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. రాళ్ళతోనూ, కర్రలతోనూ ఈ దాడికి పాల్పడినట్లు చెబుతున్నారు.

# పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు పరిపూర్ణం


అన్నదాన విరాళం అందచేస్తున్న దాతలు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిర్వహించిన పవిత్రోత్సవాల్లో మూడవ రోజు శ్రావణ శుక్రవారం ఉదయం 8 నుండి 10 గంటల పవిత్రోత్సవాల సందర్భంగా సర్వ ప్రాయశ్చిత్త విధి తత్తత్ శాంతిక పౌషిక హోమాలు, కూష్మాండ బలి, ఉదయం 10.30లకు పూర్ణాహుతి, కలశోద్వాసన మార్చన, మహదాశీర్వచనంతో పవిత్రోత్సవాలు సంపూర్ణమయ్యాయి. ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ'లు దుర్గాఘాట్‌లో భక్తుల స్నాన ప్రదేశంలో చెత్తను తొలగింపును పర్యవేక్షణ గావించి, అధికారులను ప్రశ్నించగా ఏడు రోజుల్లో పని పూర్తికానున్నదని తెలిపారు. అలాగే దుర్గాఘాట్‌లో షాపులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో ఎంజి స్ట్రీట్, శ్రీకాళహస్తికి చెంఇన డి.ప్రణతికృష్ణ కుటుంబ సభ్యులతో సహా గోసంరక్షణ నిమిత్తం రూ.1,00,000/-లు విరాళాన్ని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబకు అందచేశారు. శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం చేయగా ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.

ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు రాష్ట్ర దేవదాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.కరికాల్ వలవెన్ రాగా వారిని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, చైర్మన్ కర్నాటి రాంబాబు'లు ఆలయ మర్యాదలతో స్వాగతించి, శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం చేయగా ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.

# గ్రామ,వార్డు సచివాలయాలకు అనుసంధానంగా పనిచేస్తాం:యునిసెఫ్ ప్రతినిధులు

**విజయవాడ,సెప్టెంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ,వార్డు సచివాలయాలకు అనుసంధానంగా పనిచేసేందుకు యూనిసెఫ్ ఫీల్డ్ ఆఫీసు చీఫ్ సంసిద్ధంగా ఉన్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు స్పష్టం చేసారు.సీఎంజగన్‌ను వారు ఆయన కార్యాలయంలో యూనిసెఫ్ ఆఫీస్ చీఫ్ జెలలీమ్ బి.టఫ్ఫెస్సే కలుసుకున్నారు. వైద్య, ఆరోగ్యంలోని వివిధ స్థాయిల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. ఫ్యామిలీ ఫిజీషియన్, ఆశా,అంగన్‌వాడీ వర్కర్లు,ఏఎన్ఎంలు,హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్ వంటి వివిధ స్థాయిలో ప్రభుత్వానికి అవసరమైన విధంగా తోడ్పాటు ఇచ్చేందుకు యూనిసెఫ్ ముందుకొచ్చినట్లు స్పష్టం చేసారు.ఈ క్రమంలో వివిధ రంగాల్లో ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై యూనిసెఫ్ ముందుకొచ్చినట్లు స్పష్టం చేసారు.ఈ క్రమంలోనే వివిధరంగాల్లో ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై యూనిసెఫ్ బృందంతో సీఎం జగన్ చర్చించారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో ప్రభుత్వం ముందుకు వెళ్తున్న తీరుకు ముఖ్యమంత్రి జగన్ వివరించారు.దీంతో ప్రభుత్వ నిర్ణయాలను వారు అభినందించారు.చిన్నారుల ఆరోగ్యానికి సంబంధించి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు,వారిక అందజేస్తున్న పౌష్టికాహారం,యాక్షన్ ప్లాన్,మహిళా రక్షణ,గ్రామ ,వార్డు సచివాలయాల ద్వారా పర్యవేక్షణ, మహిళా పోలీసుల ద్వారా మహిళలు, చిన్నారులపై జరిగే అఘాయిత్యాలను అరికట్టడం వంటి కీలకంశాలపై ప్రభుత్వానికి అవసరమైన సాయాన్ని యూనిసెఫ్ అందిస్తామని తెలిపారు.ఆరోగ్య సురక్ష పేరుతో త్వరలో ఒక కార్యక్రమాన్ని ప్రారంభించ నున్నట్లు యూనిసెఫ్ ప్రతినిధులకు సీఎం జగన్ తెలిపారు.సీఎం జగన్ యూనిసెఫ్ ఆఫీస్ చీఫ్ జెలలీమ్ బి.టఫ్ఫెస్సేలను రాష్ట్ర ప్రభుత్వం తరపున సత్కరించి జ్ఞాపికను అందజేసారు.


యూనిసెఫ్ ఆఫీస్ చీఫ్ జెలలీమ్ బి.టఫ్ఫెస్సేలకు జ్ఞాపికలను అందజేస్తున్న సిఎం జగన్

# భవిత కేంద్రాల్లో 396 పోస్టుల భర్తీకి ప్రకటన

**విజయవాడ,సెప్టెంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సమగ్ర శిక్షా సొసైటీ(పాఠశాల విద్యాశాఖ) నిర్వహణలో ఉన్న భవిత కేంద్రాల్లో ఖాళీగా ఉన్న సహిత విద్యా రీసోర్స్‌పర్శన్ పోస్టుల భర్తీకి ప్రకటన వెలువడింది. తాత్కాలిక/ఒప్పందం ప్రాతిపదికన ఏడాది పాటు పనిచేసేందుకు ఆసక్తి కలిగిన అర్హులైన అభ్యర్ధుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించనున్నారు.మొత్తం 396 పోస్టులు భర్తీ చేయనున్నట్లు ఏపీ రాష్ట్ర పథక సంచాలకులు బి,శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్ధులు పాఠశాల విద్యా సంస్థ వెబ్‌సైట్ ఏపీ సమగ్ర శిక్షా సొసైటీద్వారా సెప్టెంబర్ 4 నుంచి 18వ తేది రాత్రి 11,59 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.దరఖాస్తు రుసుం రూ.100 కాగా, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించరు. ఓపెన్ కేటగిరి అభ్యర్ధులకు వయోపరిమితి 18-42 ఏళ్ళు, ఎస్సీ.ఎస్టీ,బీసీలకు ఐదేళ్ళు, మాజీ సైనిక ఉద్యోగులకు మూడు, దివ్యాంగులకు పదేళ్ళ చొప్పున సడలింపు ఇచ్చారు.జిల్లాల వారిగా పోస్టుల ఖాళీలు,విద్యార్హతలు వివరాలను వైబ్‌సైట్‌లో ఉంచిన పూర్తి నోటిఫికేషన్ ద్వారా పొందొచ్చని శ్రీనివాసరావు తెలిపారు.అభ్యర్ధుల మెరిట్ లిస్ట్ జాబితాకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత జిల్లా సమగ్ర శిక్షా కార్యాలయాన్ని సంప్రదించవచ్చు అన్నారు.

# ఆంగ్ల అధ్యాపకులు మోహన్‌రావుకు డాక్టర్ రాధాకృష్ణన్ ప్రతిభా పురస్కారం

**నరసరావుపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**
ఎస్ఎస్ఎన్ కళాశాలకు చెందిన ఆంగ్ల అధ్యాపకులు కోండ్రు మోహన్‌రావుకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రతిభా పురస్కారం లభించింది. జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావులు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా మోహన్‌రావుకు సన్మానంతో పాటు పురస్కారాన్ని అందజేశారు. సభలో వారు మాట్లాడుతూ ఆంగ్ల మాద్యమంలో ఎంతో కృషి చేయడంతో పాటు అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి నిరంతరం మోహన్‌రావు కృషి చేశారని తెలిపారు. కెవిఆర్ అండ్ జయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. 400 మంది



ఉపాధ్యాయుల కుటుంబాలు ఈ ఉత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. మొత్తం 34 మందికి ప్రతిభా పురస్కారాలను అందించామని ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు తెలియజేశారు. అధ్యాపకులు అంకితభావంతో పని చేసి విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మంచి స్నేహపూర్వక వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. పురసా ్కర గ్రహీత మోహన్‌రావు మాట్లాడుతూ అవార్డుకు ఎంపిక చేసిన కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలను తెలియజేశారు.

# ప్రభుత్వ నిరంకుశత్వం పరాకాష్టకు చేరింది : టిడిపి

**నరసరావుపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వ నిరంకుశత్వం పరాకాష్టకు చేరిందని టిడిపి జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.



అధికారం కోల్పోతే తన పరిస్థితి ఏమిటో పూర్తిగా వైకాపా నాయకులకు తెలుసునన్నారు. బలహీన వర్గాలకు చెందిన మాజీమంత్రి అయ్యన్నపాత్రుడిని అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. పోలీసుల తీరు తీవ్రమైనటువంటి ఆక్షేపనీయమన్నారు. పార్టీ-1 41ఏ నోటీసులు ఇచ్చి విడుదల చేశారని పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వాన్ని ఎవరు విమర్శించినా అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని తెలిపారు. భయాన్ని సృష్టించేందుకు ఈ విధంగా చేస్తున్నారని ఆరోపించారు. వైకాపా మంత్రులు, ఎమ్మెల్యేలు వాడలేని, పలకలేని బూతులు, భాష మాట్లాడుతున్నారని తెలిపారు. కొడాలి నాని, వల్లభనేని వంశీ, అంబటి రాంబాబు, జోగి రమేష్ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నా వారిపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. వైకాపా నాయకులు ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. ఆ పార్టీ నాయకులు దుర్మార్గపు ఆలోచనలు మానివేయాలని ఈ సందర్భంగా జి.వి.ఆంజనేయులు హితవు పలికారు.

# సాతులూరులో భవిష్యత్‌కు గ్యారెంటీపై ప్రచారం

**నాదెండ్ల, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** ప్రగతికి ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంతోనే సాధ్యమని నాదెండ్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని సాతులూరు గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ ఇంటింటికి వెళ్లి టిడిపి మానిఫెస్టోలోని పథకాలను వివరించి వాటిని ముద్రించిన కరపత్రాలను ప్రజలకు అందచేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలలో వైసిపి ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగిందని, ఒక్కఛాన్స్ పేరుతో తప్పుచేశామని, ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. రాష్ట్రం తిరోగమనానికి కారణమైన వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. టిడిపితోనే మహిళలకు భద్రతా, భరోసా, సంక్షేమం సాధ్యమన్నారు. చంద్రబాబు తీసుకొచ్చిన పథకాలతో ప్రజల జీవితాలు మారిపోతాయని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షుడు కమ్మ శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ నార్నెకోటయ్య, టిడిపి నాయకులు టి శివసత్యం, నర్రా శ్రీనివాసరావు, నందిగం శివయ్య, జంపని వీరవసంతరావు, గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# భారీకుంభకోణాలు, అవినీతికి అడ్డాగా చిలకలూరిపేట మున్సిపాలిటి

**: మున్సిపల్ ప్రతిపక్షనాయకుడు గంగా శ్రీనివాసరావు, టిడిపి కౌన్సిలర్లు ఆరోపణ**

**చిలకలూరిపేట, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** చిలకలూరిపేట మున్సిపాలిటి భారీ కుంభకోణాలు, అవినీతికి అడ్డాగా మారిందని, వీటిని అడ్డు, అదుపు లేకుండా పోయిందని, ఏమీ పట్టనట్లు మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్నారని మున్సి పల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు ఆరోపి ంచారు. కౌన్సిల్ సమావేశం అనంతరం మున్సిపల్ కార్యా లయం వద్ద ఎర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేస్తున్న



అధికారులు దారుణాతి దారుణంగా లక్షలాది రూపాయిలు అవినీతి చేయడం జరుగుతుందన్నారు. మమ్మల్నీ ప్రశ్నించేవారు ఏవరూలేరన్నట్లుగా వ్యవహరించడం దారుణమైన విషయం అని అన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు మంత్రిగారి ఇంటిలో పనికి, అధికారుల స్వంతపనులకు వినియోగించుకుంటున్నారని ఆరోపించారు. ప్రజల సొమ్ము వృధా చేస్తూ అవినీతి అడ్డాగా మున్సిపాలిటి తయారైందన్నారు. మంత్రిగారి నూతన గృహం వద్ద ప్రత్యేకంగా కాలువలు నిర్మించడం, అధికార పార్టీ నాయకులు రియల్ ఎస్టేట్ వెంచర్ల ప్లాట్లకు మున్సిపల్ సొమ్ముతో అభివృద్ధి చేయడం దారుణమై విషయమని శ్రీనివాసరావు, టిడిపి కౌన్సిలర్లు ఆరోపించారు.

# రాష్ట్రస్థాయి కరాటేపోటీలలో పతకాలు గెలుచుకున్న విద్యార్థులకు అభినందనలు

**చిలకలూరిపేట, సెప్టెంబర్1, ప్రభాతవార్త:**
ఇటీవల చీమకుర్తిలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటేపోటీలలో మోడరన్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు 6బంగారుపతకాలు, 2 రజత పతకాలు గెలుచుకున్నారు. కాగా శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఈ విద్యార్థులందరిని



మోడరన్ విద్యాసంస్థల అధినేత చేబ్రోలు మహేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మోడరన్ విద్యాసంస్థలకు చెందిన ప్రిన్సిపల్స్, మేనేజ్‌మెంట్ సభ్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన భూముల రీ సర్వే

**సత్తెనపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** భూముల సర్వే కార్యక్రమాన్ని శుక్రవారం నుండి మండలంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ మండల రెవిన్యూ అధికారులతో స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అసైన్డ్ భూములు, ఇనామ్ భూములు ఆన్‌లైన్



చేయడం, రీ సర్వే నిమిత్తం రైతుల వద్ద నుండి డాక్యుమెంట్లు సేకరించడం, ఎలక్షన్ క్లీమ్స్ త్వరగా పూర్తి చేయాలని అధికారులకు జేసి సూచించారు. సమావేశంలో ఆర్డీవో రాజకుమారి, డిప్యూటీ కలెక్టర్ వసంతబాబు, తహశీల్దార్ ఎస్.సురేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రగతికి ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ సాధ్యం

**: మాజీమంత్రి ప్రత్తిపాటి**



**చిలకలూరిపేట, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** ప్రగతికి ష్యూరిటీ, భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంతోనే సాధ్యమని, టిడిపితోనే రాష్ట్రానికి మంచిరోజులు రానున్నాయని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం మండలంలోని మానుకొండవారిపాలెం జరిగిన బాబు ష్యూరిటీ, భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రత్తిపాటి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలలో వైసిపి పట్ల వ్యతిరేకత పెరిగిందని, ఒక ఛాన్స్ పేరుతో తప్పుచేశామని, దాన్ని సరిదిద్దుకోవాటానికి ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. వైసిపి పాలనలో పంచాయితీలకు నిధులు లేకుండా చేశారని విమర్శించారు. రాష్ట్రం తిరోగమనానికి కారణమైన వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని ప్రత్తిపాటి అన్నారు. చంద్రబాబు సిఎం అయితేనే పేద, మధ్య తరగతి కుటుంబాల భవిష్యత్‌కు భరోసా ఉంటుందన్నారు. టిడిపితోనే మహిళల భద్రత, భరోసా, సంక్షేమం సాధ్యమని తెలిపారు. చంద్రబాబు తీసుకువచ్చిన పథకాలతో ప్రజల జీవితాలు మారిపోతాయని తెలిపారు. నాలుగున్నరేళ్లకాలంలో రాష్ట్రం అప్పులపాలైందని, ఉచితాల పేరుతో విచ్చలవిడిగా దోచుకుంటూ రాష్ట్ర భవిష్యత్‌ను, వైకాపా ప్రభుత్వం అంధకారంలోకి నెట్టిందన్నారు. రాష్ట్ర ప్రజలు ప్రశాంతంగా ఉండాలంటే వైసిపి అరాచకపాలను అంతం పలకాలని ప్రత్తిపాటి తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ టిడిపి మేనిపెస్టోని వివరించారు. మహిళలు ప్రత్తిపాటికి రాఖీలు కట్టి ఆశీస్సులు తీసుకున్నారు. సంగం డెయిరీ పాల ఉత్పత్తిదారులక ప్రత్తిపాటి ప్రోతాహక నగదు పంపిణీచేశారు. 2022-23 ఏడాదికి గాను మొత్తం 87మంది పాడి రైతులకు రూ 10,49,000లు బోనస్ అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పార్టీలో వివిధ హోదాలలో పనిచేస్తున్న నాయకులు, మానుకొండవారిపాలెం గ్రామ టిడిపి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**అచ్చంపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** అచ్చంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, సిబ్బంది పనితీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. కొంత మంది వైద్యులు మధ్యాహ్న సమయంలో విధులకు హాజరుకావడాన్ని గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది కూడా సక్రమంగా విధులకు హాజరు కాకపోవడంపై జిల్లా వైద్యాధికారిణి



శోభారాణికి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఈ సందర్భంగా ఫిర్యాదు చేశారు. ఆరోగ్య కేంద్రంలో లభించే మందుల వివరాలు, పరీక్షల వివరాలు, ఆసుపత్రి బయట చార్ట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఇక నుంచి తాను నిత్యం ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పర్యవేక్షిస్తానన్నారు. వైద్యులు, సిబ్బంది రోగుల పట్ల అంకితభావంతో పని చేయాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మహోత్సవ్

**సత్తెనపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** పట్టణంలోని 22వ వార్డులో గల 10వ సచివాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మహోత్సవ్ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ కె.షమ్మీ ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ఈ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షమ్మీ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ




పోషక విలువలు గల ఆహారం ఎలా తయారు చేసుకోవాలో ప్రజలకు తెలియజేయాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. నాణ్యమైన ఆహారం తీసుకోవడం వలన బాలింతలు, చిన్నారులు ఎంతో ఆరోగ్యంగా ఉంటారని, అందుకు సంబంధించి సూచనలు, సలహాలు ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శెట్టి ఆనంద్, శ్రీనివాసరావు, ప్రాజెక్ట్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీలు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# యానిమేటర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

**: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**

**పెదకూరపాడు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో 250 మంది యానిమేటర్లు పని చేస్తున్నారని, వారు డ్వాక్రా గ్రూపు సభ్యులకు లోన్లు ఇప్పించటం, సబ్సిడీ పథకాలు ఇప్పించటం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అందించటం వంటి కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషించుతున్నారని, డ్వా క్రా మహిళల అభ్యున్నతి పట్ల వారు చేస్తున్న కృషి ఎనలేనిదని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. వారు గత ప్రభుత్వంలో రూ.3వేలు గౌరవ వేతనం తీసుకుంటే ప్రస్తుతం జగనన్న ప్రభుత్వంలో రూ.8 వేలు అందుకుంటున్నామని యానిమేటర్లు ఎమ్మెల్యే శంకరరావుకి తమ సంతోషాన్ని



తెలియజేశారు. 2021 తదుపరి నూతనంగా ఏర్పాటైన గ్రామ సంఘాలలో నియమింపబడిన యానిమేటర్లకు గౌరవ వేతనం అందటం లేదని, అలాగే యానిమేటర్లు అందరికి హెచ్‌ఆర్ పాలసీని వర్తింప చేయాలని యానిమేటర్లు ఎమ్మెల్యే శంకరరావును కోరారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఈ రెండు సమస్యలను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి, అలాగే గ్రామీణ అభివృద్ధిశాఖ మంత్రి బుడి ముత్యాలనాయుడు దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు.

# మృతురాలికి ఎమ్మెల్యే నివాళి

**క్రోసూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**
మండలంలోని అందుకూరు గ్రామానికి చెందిన గుంటగాని ఇందిరా అనారోగ్యంతో మృతిచెందారు. వారి భౌతికకాయాన్ని శుక్రవారం పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఇందిరా మృతి పట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఓటర్ల జాబితాలో అవకతవకలు లేకుండా చూడాలి

**అచ్చంపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**
ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు, సవరణలలో అవకతవకలు జరగకుండా చూడాలని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ఆదేశాల మేరకు శుక్రవారం అచ్చంపేట మండల తహశీల్దార్ సి.హెచ్.పద్మావతికి నాయకులు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం ఓటర్ల జాబితా తయారీలో తీవ్ర అరాచకాలకు పాల్పడుతుందన్నారు. ఒకే ఇంటి నెంబర్‌పై వందలాది మంది ఓటర్ల పేర్లతో జాబితా తయారు చేస్తున్నారని, తెలుగుదేశంపార్టీ అభిమానులు, సానుభూతిపరుల ఓట్లు పెద్ద ఎత్తున తొలగించేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఈ సంఘటనల దృష్ట్యా అధికారులు నూతనంగా తయారు చేయబోయే ఓటర్ల జాబితాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చూడాలని లేనిప క్షంలో టిడిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం, మైనార్టీ నాయకులు షేక్.కాసులు, బీసీ నాయకులు తిరువాయిపాటి ఆంజనేయులు, ఎస్సీ సెల్ కార్యదర్శి ఏసుపోగు నాగయ్య, కొమ్మువారపు డిబ్బయ్య, టిఎన్ఎస్ఎఫ్ కోట చంటి, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సందెపోగు కిరణ్, గుమ్మిడి శ్రీనివాసరావు, అరె సుబ్బారావు, బయ్యవరపు రోశయ్య, మేకల హనుమయ్య, మేకల వెంకట్రావు, పాన్ గాలిషా, సందెపోగు వెంకట్రావు, గుడేటి ఇస్రాయేల్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అమ్మవారికి సారె.. శ్రావణ శుక్రవారం పూజలు

**గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :**
స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రావణ శుక్రవారం సువాసినులచే శ్రీపద్మావతి అమ్మవారికి సారే సమర్పించి విశేష పూజలు నిర్వహించారు. తొలుత విశేషంగా పాల్గొన్న మహిళలు అమ్మవారి సాయంతో ఆలయ ప్రాంగణం నుంచి గార్డెన్స్ సెంటర్ మీదుగా కృష్ణనగర్ నుండి ఆలయానికి డప్పు వాయిద్యాలతో చేరుకున్నారు. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి ఉపాధ్యక్షులు లంకా విజయబాబు దంపతులు, భారతి ధార్మిక విజ్ఞాన పరిషత్ అధ్యక్షులు బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతులు, ఊటుకూరి నాగేశ్వరరావు దంపతులు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన పూజారి మాధవాచారి, కృష్ణ, చిన్మయ, పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

--స్థానిక అరండల్‌పేటలోని శ్రీఅష్టలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం వ్యవస్థాపకులు, ఆలయ ప్రధాన పూజారి మర్రిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో అమ్మవార్లకు విశేషపూజలు జరిగాయి. శ్రీలలితా సహస్రనామ, కోటి కుంకుమార్చన అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. విశేష హారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాద వితరణ జరిగింది.

--స్థానిక అరండల్‌పేటలోని గంగా మీనాక్షి సమేత శ్రీ సోమసుందరేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి, అమ్మవారికి లక్ష విరజాజుల పూజ సువాసినులతో విశేషంగా నిర్వహించారు. వైభవంగా అమ్మవారికి సారే శ్రావణ శుక్రవారం పూజలు నిర్వహించారు.

# అమరేశ్వరస్వామి ఆలయంలో వైభవంగా వరలక్ష్మి వ్రతం

**అమరావతి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**
అమరావతిలో వేంచేసియున్న శ్రీ అమరేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. మహిళా భక్తులు వ్రతంలో పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్యక్రమం అనంతరం అర్చకులు భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు.



# వడ్డెరులకు రాజకీయ ప్రాధాన్యతను కల్పించిన్న వ్యక్తి సిఎం

**సత్తెనపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో వడ్డెరులను గుర్తించి వారికి రాజకీయ ప్రాధాన్యత కల్పించిన వ్యక్తి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. మండలంలోని తొండపి గ్రామం నుండి సుమారు వంద కుటుంబాలు తెలుగుదేశంపార్టీని వీడి మంత్రి అంబటి సమక్షంలో వైకాపాలో చేరారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ నువ్వు పార్టీలు మారినంత తేలికగా ప్రజలు మారరని, నీతి, నిజాయితీ, సిద్ధాంతం లేని వ్యక్తివి నీవు అని కన్నా లక్ష్మీనారాయణను ఉద్దేశించి మంత్రి రాంబాబు అన్నారు. ప్రజలను బెదిరిస్తే




పార్టీలోకి రారని నమ్మకం, విశ్వాసం ఉంటే పార్టీలో చేరుతారన్నారు. భయం గుప్పెట్లో సత్తెనపల్లి ఉందని, డిఎస్పీ తనకు గుమస్తాలాగా పని చేస్తున్నాడని మాజీమంత్రి కన్నా ఆరోపించడం సరైంది కాదన్నారు. నాలుగేళ్ళుగా అధికారంలో ఉన్న తాను ఎక్కడైనా, ఎప్పుడైనా, ఎవరినైనా బెదిరించలేదన్నారు. మీ పచ్చ చొక్కాలకు కూడా పని చేసిపెట్టిన ఘనత ఉందని, ఆ విషయం నీ వెంట ఉన్నవారిని అడిగి తెలుసుకోవచ్చని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమం చూసే వడ్డెరులు మా పార్టీలో చేరుతున్నారని నీ లాగా టీ కొట్ల ప్రక్కన కూర్చున్నవారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించడం లేదని ఎద్దేవ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి, నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, పక్కాల సూరిబాబు, పట్టణ, గ్రామీణ కన్వీనర్లు మౌలాలి, పురుషోత్తమరావు, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్ ఉన్నారు.

# బంగారు తల్లి కార్యక్రమంపై అవగాహన

**పెదకూరపాడు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** పెదకూరపాడు జెడ్పీహైస్కూల్లో కౌమారదశలో ఉన్న (ఎడోలిసెంట్ పిరియడ్) 9, 10వ తరగతి బాలికలకు ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రల ఆవశ్యకతను హెచ్ఎం కె.వి.రమణ వివరించారు. కలెక్టర్ ఎల్.శివశంకర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 'బంగారు తల్లి' కార్యక్రమంపై చేపట్టబోతున్న కార్యక్రమాలు వివరించారని, బాలికా విద్యార్థులను వారి రక్తహీనత స్థాయిని బట్టి ఎ (సాధారణం) బి (మిల్డ్ - అల్ప) సి (మోడిరేట్ - మధ్యస్తం), డి (సెవిరి -తీవ్ర) గ్రేడులుగా విభజిస్తారని, వీరి కొరకు ప్రత్యేకంగా ఒక ప్రోగ్రెస్ కార్డుని తయారు చేశారని, ఇందులో విద్యార్థి బ్లడ్ గ్రూప్, ఆధార్ నెంబర్, చైల్డ్ ఇనో ్ఫ నెంబర్, ఏ కేటగిరి, ఎ/బి/సి/డి క్రిందకు వస్తారు. మెడికల్ చెకప్ తేదీ మొదలగు వివరాలు వుంటాయని తెలిపారు.

# వైకాపా చేరిన దొడ్లేరు టిడిపి నాయకులు

**- కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే శంకరరావు**

**క్రోసూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగనన్న హయాంలో పేదలకు జరుగుతున్న మంచి చూసి ప్రతిపక్షాల నాయకులు కూడా వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైకాపాలో చేరారు. గుంటూరులోని ఎమ్మెల్యే నివాసంలో స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజలకు మేలు చేస్తున్న



ప్రభుత్వ పనితీరుతోనే పార్టీలో చేరికలు పెరిగాయని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో వైకాపా పార్టీ జెండా ఎగరడానికి కృషి చేయాలని సూచించారు. వైకాపాలో చేరిన వారిలో జడల ఉదయశ్రీ, జడల ఏసమ్మ, వేమవరపు మరియమ్మ, వేమవరపు ఏసమ్మ, కంభంపాటి నాగమ్మ, పద్మ, చిన్నమ్మాయి, మరియదాసు, వేమవరపు బాబు, ఇంద్ర, మారెళ్ళ ఆదినారాయణ, నవ్య, వేమవరపు శిరీష, రవికిరణ్, బెజ్జంకి రాజశేఖర్, కోటేశ్వరమ్మ తదితరులు ఉన్నారు.

# 75 తాళ్ళూరు హైస్కూల్లో ప్రారంభమైన "స్వచ్ఛత పక్వాడా"

**పెదకూరపాడు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** మినిస్టిరీ ఆఫ్ ఎడ్యుకేషన్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాల ప్రకారం సెప్టెంబర్ 1 నుండి 15 వరకు జరిగే "స్వచ్ఛత పక్వాడా" కార్యక్రమంను పెదకూరపాడు మండలంలోని 75 తాళ్ళూరు జెడ్పీహైస్కూల్లో శుక్రవారం ప్రారంభించారు. విద్యార్థులచే స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం, చేతుల పరిశుభ్రత, మాస్క్ ఉపయోగం, సోషల్



డిస్టెన్స్ తదితర అంశాలపై విద్యార్థులకు దీనిలో అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎ.శ్రీనివాసరెడ్డి, పీసీ చైర్మన్ జి.శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నంబూరు శంకరరావు షెడ్యూల్

**క్రోసూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు శనివారం ఉదయం 9 గంటలకు దివంగత నేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా క్రోసూరులోని నాలుగు రోడ్ల సెంటర్‌లో వై.ఎస్.విగ్రహానికి నివాళులర్పిస్తారు. అలాగే 10 గంటలకు అచ్చంపేటలో వై.ఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొంటారు. 11 గంటలకు క్రోసూరు మండలం 88 తాళ్ళూరు గ్రామంలో దివంగత నేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతి, విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంటలకు అమరావతి మండలం పెదమద్దూరులో వై.ఎస్.వర్ధంతి కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం విజయవాడలో పంచాయితీరాజ్‌శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొంటారని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలియజేశాయి.

# పాక్‌తో అమీతుమీకి భారత్ సై!




## నేడు క్యాండీ వేదికగా భారత్ పాక్ జట్ల మ్యాచ్

**క్యాండీ:** యావత్‌క్రికెట్‌ప్రపంచం ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్న భారత్ పాకిస్థాన్ మ్యాచ్‌కు అంతా సిద్ధం అయింది. క్రికెట్ ప్రపంచంలో దాయాదుల పోరును మించిన మ్యాచ్ లేదంటే అతిశయోక్తిలేదు. కేవలం ఐసిసి, ఎసిసి టోర్నీల్లో మాత్రమే తలపడుతుండటంతో భారత్ పాక్ మ్యాచ్‌క్రేజ్ ఏమాత్రం తగ్గడంలేదు. శనివారం క్యాండీ వేదికగా అమీతుమీకి సిద్ధం అవుతున్నాయి. 2019 వన్డే ప్రపంచ కప్ తర్వాత భారత్ పాకిస్థాన్ మధ్య ఒక్క వన్డే మ్యాచ్‌కూడా జరగలేదు. దాంతోనే ఆసియాకప్ హై ఓల్టేజి పోరులో ఎవరు ఫేవరేట్ అనేది చెప్పడం కష్టంగా ఉంది. గతంలో భారత బ్యాటర్లు, పాకిస్థాన్ బౌలర్లమధ్యనే పోరు నడిచింది. ఈసారి కూడా అదే రిపీట్ అవుతున్నది. షాహిన్‌షా అఫ్రిది, నసీమ్‌షా, హ్యారిష్ రవూఫ్‌ల బౌలింగ్, రోహిత్ శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, సత్తాకు పరీక్షగా నిలుస్తుంది. టీమిండియాలో నాలుగునెంబర్‌లో ఆడే శ్రేయస్ అయ్యర్ కీలకం కానుండగా పాకిస్థాన్‌లో షాహిన్‌షా అఫ్రిది బౌలింగ్‌పైనే జట్టు విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి. 2019 వన్డే ప్రపంచకప్ తర్వాత నెంబర్ 4లో బ్యాటింగ్ చేసిన అయ్యర్ 47.35 సగటుతో 805 పరుగులు చేసాడు.

అయితే గాయం కారణంగా ఆతడు గత కొన్ని నెలలుగా జట్టుకు దూరం అయ్యాడు. పూర్తి ఫిట్‌నెస్ సపాధించిన ఆతడు మునుపటిలా చెలరేగితే భారత్‌కు తిరుగేలేదు. రవీంద్రజడేజా తర్వాత సత్తా ఉన్న టెయిలెండర్లు భారత జట్టులో లేరు. బ్యాటింగ్ డెప్త్‌కోసం శార్దూల్‌ఠాకూర్‌ను తీసుకుంటే మహ్మద్‌షమీని పక్కనపెట్టాలి. అపుడు పేస్ బాధ్యతలు పూర్తిగా బుమ్రా, సిరాజ్‌లపైనే ఉంటాయి. ఓపెనర్‌గా మంచి రికార్డు ఉన్న ఇషాన్‌కిషన్ ఐదోస్థానంలో ఉంటాడు. ఓపెనర్లుగా రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్ బరిలోకి దిగుతారు. విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, ఇషాన్‌కిషన్‌లు మిడిలార్డరులోకి రానుండగా హార్దిక్ పాండ్యా, రవీంద్రజడేజా ఫినిషర్ల పాత్ర పోషించనున్నారు. జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌సిరాజ్, పేస్ బాధ్యతలు పంచుకోనుండగా కుల్దీప్ యాదవ్ స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా బరిలోకి దిగుతాడు. శార్దూల్‌ఠాకూర్, మహ్మద్ షమీల్లో ఒకరికి అవకాశం వస్తుంది. పాక్ జట్టులో ఎలాంటి మార్పులు లేవు. మహ్మద్‌నవాజ్ స్థానంలో షాహిమ్ అష్రఫ్‌ను తీసుకోవాలని భావించినా భారత్‌లో ఐదుగురు రైట్ హ్యాండ్ బ్యాటర్లు ఉన్నందున మార్పులుండకపోవచ్చు.

భారత్ జట్టులో రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, ఇషాన్‌కిషన్, హార్దిక్ పాండ్యా, రవీంద్రజడేజా, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌షమీ, కుల్దీప్‌యాదవ్, మహ్మద్‌సిరాజ్, బుమ్రాలు ఉంటారు.

ఇక పాకిస్థాన్ జట్టులో బాబర్ ఆజమ్, షాదాబ్ ఖాన్, ఫకార్‌జమాన్, ఇమామ్‌ఉల్‌హక్, మహ్మద్ నవాజ్, షాహిన్‌షా అఫ్రిది, నసీమ్‌షా, హ్యారీస్ రవూఫ్‌లుంటారు.



## ఆనంద్ రికార్డ్ బ్రేక్‌చేసిన చెస్ గుకేశ్

**చెన్నై:** యువ గ్రాండ్ మాస్టర్ డి.గుకేశ్ చదరంగంలో సంచలనం సృష్టించాడు. మూడు దశాబ్దాలుగా భారత్ చెస్‌ప్రపంచం ఏలుతున్న దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్ రికార్డును బ్రేక్ చేసాడు. 1986 జులైనుంచి ఇండియా నంబర్‌వన్‌గా కొనసాగుతున్న ఆనంద్‌ను గుకేశ్ అధిగమించాడు. తాజాగా వెల్లడించిన ఫిడే ర్యాంకింగ్స్‌లో 17 ఏళ్ల ఈ చెన్నై గ్రాండ్‌మాస్టర్ ఎనిమిదోర్యాంకు సాధించాడు. తొలిసారి టాప్ 10లో చోటు దక్కించుకుని ఆనంద్‌కంటే ముందువరుసలో నిలిచాడు. ఐదుసార్లు ప్రపంచ చాంపియన్ అయిన విశ్వనాథన్ ఆనంద్ ప్రస్తుతం తొమ్మిదో ర్యాంకులో ఉన్నాడు. తనమెంటార్ ఆనంద్‌పేరిట ఉన్న 37 ఏళ్ల రికార్డును బ్రేక్‌చేసి గుకేశ్ భారత్‌తరపున నంబర్‌వన్ ర్యాంకర్‌గా వచ్చాడు. ఆగస్టు ఒకటినుంచి రేటింగ్ మెరుగుపరుచుకుంటూ మూడుస్థానాలు పెరిగిన గుకేశ్ ప్రస్తుతం 2758 పాయింట్లు కలిగి ఉండగా ఆనంద్‌స్కోరు 2754. ఫిడే ప్రపంచకప్ 2023 రన్నరప్‌గా నిలిచిన ప్రజ్ఞానంద 2727 పాయింట్లతో 19వ ర్యాంకుసాధించి భారత్‌తరపున టాప్3లో నిలిచాడు. వీరితోపాటు విదిత్ సంతోష్ గుజరాతి 27వ ర్యాంకులోను, తెలంగాణనుంచి ఇరిగేసి అర్జున్ 29వ ర్యాంకులోను కొనసాగారు. ఆంధ్రప్రదేశ్ గ్రాండ్ మాస్టర్ పి.హరికృష్ణ 31వ స్థానంలో ఉన్నాడు.



# అందంలోనూ దాయాదుల మధ్య పోటీయే!

**క్యాండీ:** క్రికెట్‌లోనే కాదు మ్యాచ్ యాంకరింగ్‌లోకూడా దాయాదుల మధ్య పోటీ ఉంది. క్రికెట్ వ్యాఖ్యాతలుగా ఇపుడు ఇద్దరు మహిళామణులు కీర్తిగడించారు. భారత్‌నుంచి మయంతి లంగర్, పాకిస్థాన్‌నుంచి రోహా నదీమ్‌లు వీరిద్దరూ కూడా క్రికెట్ వ్యాఖ్యాతలుగా ఆసక్తికరమైన వ్యాఖ్యానంతో ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటున్నారు. భారత్‌లో క్రికెట్ ఎంత ఫేమస్ అయిందో మయంతికూడా అంతే ఫేమస్ అయింది. ఐపిఎల్‌లోగ్రౌండ్‌లో సందడిచేసేస్తుంది. మయంతికోసమే క్రికెట్ చూసేవాళ్లుకూడా ఉన్నారు. ఇండియన్ క్రికెటర్ స్టువర్ట్ బిన్నీని మయంతి లంగర్‌ప్రేమ వివాహంచేసుకుంది. ఇక పాకిస్థాన్‌కు చెందిన మహిళా యాంకర్ నదీమ్ ఒక్కసారిగా లైఫ్‌లైన్‌లోకి వచ్చింది. ఆసియాకప్‌లో నేపాల్ పాక్‌జట్లమధ్య జరిగినమ్యాచ్ సమయంలో తళుక్కున మెరిసింది. యాంకర్ రోహా నదీమ్‌నుచూస్తే ఎవ్వరైనా చూపు మరల్చుకోరు.

# మ్యాచ్‌కు ఒక్కరోజు ముందు పాక్ టీమ్ వెల్లడి

**క్యాండీ:** ఆసియాకప్ 2023లోభాగంగా భారత్‌తో తలపడే తుదిజట్టును పాకిస్థాన్ బోర్డు మ్యాచ్‌కు ఒక్కరోజు ముందు మాత్రమే ప్రకటించింది. అదికూడా సోషల్‌మీడియా వేదికగా ప్రకటించింది. తుదిజట్టులో ఎలాంటి మార్పులు చేయకుండా నేపాల్‌తో తొలిమ్యాచ్ ఆడిన టీమ్‌నే కొనసాగించింది. భారత్‌తో మ్యాచ్‌లోనూ పాక్ ఎలాంటి మార్పులులేకుండా బరిలోకి దిగుతుందని పాక్‌బోర్డు ట్వీట్‌చేసింది. భారత్‌తో శనివారం జరిగే మ్యాచ్‌లోకూడా తొలిమ్యాచ్‌తీరులోనే ఉండాలని నిర్ణయించింది. నేపాల్‌తోమ్యాచ్‌కు ముందురోజు మాత్రమే తన జట్టును ప్రకటించినపాక్ భారత్‌తోమ్యాచ్‌కు కూడా అదేవిధంగా టీమ్‌ను ప్రకటించింది. తమ జట్టుపై ఎంతో ధీమాగా ఉన్నందువల్లనే ఒక్కరోజు ముందుమాత్రమే జట్టును పాక్‌బోర్డుప్రకటించింది. 2019 వన్డేప్రపంచకప్ తర్వాత భారత్ పాకిస్థాన్‌మధ్య ఒక్క వన్డేమ్యాచ్‌కూడా జరగలేదు. గత ఆసియా కప్ టి20 ఫార్మాట్‌లోజరిగింది. టి20 ప్రపంచకప్‌ల్లో రెండుసార్లు దాయాదులు పోటీపడ్డారు. వన్డే మ్యాచ్‌లు ఆడకపోవడంతోనే శనివారం జరిగే మ్యాచ్‌లో ఎవరు ఫేవరేట్ అనేది చెప్పలేనిస్థితి ఉంది. గతంలో జరిగినట్లే ఈసారి కూడా పాక్ బౌలర్లు, భారత్ బ్యాటర్లమధ్యనే పోటీ ఉంటుందని అంచనా.




## మరోసారి సత్తాచూపించిన రింకూసింగ్




**ముంబయి:** ఐపిఎల్ 2023లో తనదైనశైలి బ్యాటింగ్‌తో పతాకశీర్షికలను తాకిన రింకూసింగ్ మరోసారి టాప్‌లో నిలిచాడు. యుపి టి20 లీగ్‌లో భాగంగా కాశీరుద్రాస్, మీరట్ మావెరిక్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో రింకూ మరోసారి హ్యాట్రిక్ సిక్స్‌లు బాది గెలిపించాడు. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ శివసింగ్ వేసినసూపర్ ఓవర్‌లో తొలి బంతిని కనెక్ట్‌చేయలేకపోయిన రింకూ తర్వాత మూడు బంతులను సిక్స్‌లుగా మలిచాడు. మీరట్ తరపున ఆడుతున్న రింకూ సూపర్‌ఓవర్‌లో తన జట్టుకు 17పరుగులు అవసరం అయితే హ్యాట్రిక్ సిక్స్‌లు బాది గెలిపించాడు. అంతకుముందు రెండు జట్లు 20 ఓవర్లలో సరిగ్గా 181 రుగులేచేసాయి. దీనితో మ్యాచ్ టైగా ముగిసింది. కాశీరుద్రాస్‌పై 15 బంతులు ఆడిన రింకూ 22 పరుగులేచేసాడు. మ్యాచ్‌లో పెద్దగా ఆకట్టుకోలేకపోయినా సూపర్ ఓవర్‌లో మాత్రం ఫ్రాంచైజీ యాజమాన్యం ఆతడినే బ్యాటింగ్‌కు పంపించింది. రింకూసింగ్ ఇటీవలే టీమిండియా తరపున టి20ల్లో అరంగేట్రంచేసాడు. తొలి మ్యాచ్‌లో రింకూకు బ్యాటింగ్ అవకాశం రాలేదు. రెండోమ్యాచ్‌లో 21 బంతుల్లో 38 రన్స్‌చేసిన రింకూ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా వచ్చాడు. ఈ నెలాఖరులోజరిగే ఆసియా క్రీడల్లో కూడా రింకూ జట్టుసభ్యుడే.


# వేదాంతపై ఒసిసిఆర్‌పి ఫైర్!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** అదానీ గ్రూప్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన 'ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్' (ఒసిసిఆర్‌పి) తాజాగా మరో భారత కంపెనీపైనా విరుచుకుపడింది. ఈ సారి మైనింగ్ దిగ్గజం వేదాంతను లక్ష్యంగా చేసుకొని ఆరోపణలు గుప్పించింది. కరోనా విజృంభిస్తున్న సమయాన్ని ఆసరాగా తీసుకొని వేదాంత రహస్యంగా నిబంధనలకు తూట్లు పొడిచేందుకు యత్నించినట్లు పేర్కొంది. మహమ్మారి మాటున పర్యావరణ నిబంధనలను సడలించేలా రహస్య లాబీయింగ్ నిర్వహించినట్లు ఆరోపించింది. వేదాంత ప్రతిపాదించిన మార్పులను భారత ప్రభుత్వం ఆమోదించినట్లు ఒసిసిఆర్‌పి ఎలాంటి ఆధారాలను బయటపెట్టకుండానే ఆరోపించింది. అక్రమ పద్ధతుల ద్వారా వాటిని అమలు కూడా చేసినట్లు తెలిపింది. కొత్త ఎలాంటి పర్యావరణ అనుమతులు లేకుండా మైనింగ్ కంపెనీలు తమ ఉత్పత్తిని 50 శాతం పెంచుకునేలా వేదాంత రహస్యంగా లాబీయింగ్ నడిపినట్లు పేర్కొంది. మరోవైపు వేదాంత చమురు వ్యాపారం కెయిర్న్ ఇండియా ప్రభుత్వ వేలంలో పొందిన చమురు బ్లాక్‌లలో అన్వేషణాత్మక డ్రిల్లింగ్ కోసం పబ్లిక్ హియరింగ్‌లను రద్దు చేయడానికి విజయవంతంగా లాబీయింగ్ చేసినట్లు ఒసిసిఆర్‌పి ఆరోపించింది. అప్పటి నుంచి స్థానికంగా వ్యతిరేకత ఉన్నప్పటికీ, రాజస్థాన్‌లో ఆరు వివాదాస్పద ఆయిల్ ప్రాజెక్టులు కెయిర్న్‌కు లభించినట్లు పేర్కొంది. ఈ ఆరోపణలపై ఇప్పటి వరకు వేదాంత అధికారికంగా స్పందించలేదు. 2013 నుంచి 2018 వరకు అదానీ గ్రూప్ కంపెనీల షేర్ల విలువను గణనీయంగా పెంచారని ఒసిసిఆర్‌పి గురువారం విడుదల చేసిన ఓ నివేదికలో ఆరోపించిన విషయం విదితమే. అందుకోసం మారిషస్‌కు చెందిన 'అజ్ఞాత' పెట్టుబడి సంస్థలను ఉపయోగించి అదానీ సంబంధీకులు రహస్యంగా రూ.లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టినట్లు ఒసిసిఆర్‌పి తెలిపింది. అయితే వీటిని అదానీ గ్రూప్ తీవ్రంగా ఖండించింది.





## వాణిజ్య సిలిండర్ ధర తగ్గింపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** ప్రతి నెలా మొదటి తారీఖున దేశంలోని చమురు కంపెనీలు గ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గిస్తాయనే విషయం విదితమే. ఈ క్రమంలో కమర్షియల్, డొమెస్టిక్ సిలిండర్ల వినియోగ దారులకు పెద్ద ఊరట లభించింది. ఎన్నికల సీజన్ దగ్గర పడడంతో మోడీ ప్రభుత్వం హయాంలో రూ.800 మేర పెరిగిన డొమెస్టిక్ సిలిండర్ ధర రూ.200 తగ్గింపును పొందింది. ఇది గృహ వినియోగ దారులకు స్వల్ప ఊరట అని చెప్పుకోవాలి. విపక్షాలు దీనిని ఎన్నికల తాయిలంగా వ్యవహరిస్తున్నప్పటికీ, ద్రవ్యోల్బణ సమయంలో ప్రజల భారాన్ని కొంత తగ్గించడంలో దోహదపడుతోంది. దీంతో దేశవ్యాప్తంగా 14.2 కిలోల సిలిండర్ ధరలు ఢిల్లీలో రూ.903, కోల్‌కతాలో రూ.929, ముంబైలో రూ.902.50, చెన్నైలో రూ.918.50గా ఉంది. ఉజ్వల కింద వినియోగదారులు మొత్తం రూ.400 తగ్గింపును పొందుతున్నారు. ఇదే క్రమంలో సెప్టెంబరు 1 నుంచి 19 కేజీల కమర్షియల్ సిలిండర్ ధర రూ.157 తగ్గిస్తున్నట్లు చమురు సంస్థలు ప్రకటించాయి. దీంతో ఢిల్లీలో సిలిండర్ ధర రూ.1,522.50, కోల్‌కతాలో రూ.1,636, ముంబైలో రూ.1,482, చెన్నైలో రూ.1,695కి అందుబాటులోకి రానుంది. ఇదే క్రమంలో కేంద్రం ప్రకటించిన రూ.200 తగ్గింపును కాంపెన్ సేట్ చేసే క్రమంలో చమురు కంపెనీలకు కూడా పన్ను ఊరటను కలిగించింది. అలా తగ్గించిన పన్ను మొత్తాన్ని పరోక్షంగా తగ్గింపు పేరుతో ప్రజలకు అందించే ప్రయత్నం మోడీ ప్రభుత్వం చేసినట్లు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇందుకోసం దేశీయ లిక్విడ్ పెట్రోలియం గ్యాస్, లిక్విఫైడ్ ప్రొపేన్, లిక్విఫైడ్ బ్యూటేన్‌లపై దిగుమతులపై అమల్లో ఉన్న 15శాతం అగ్రిసెస్ మొత్తాన్ని సెప్టెంబరు 1, 2023 నుంచి సున్నాకు తగ్గించింది. తద్వారా కంపెనీలు తగ్గింపు ధరలను ప్రభుత్వ హామీ మేరకు సామాన్యులకు అందించడానికి వీలు ఏర్పడింది.



## 1000 కోట్లకు చేరువలో యుపిఐ లావాదేవీలు!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** దేశీయ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) చెల్లింపుల్లో సరికొత్త రికార్డులు నమోదయ్యాయి. ఈ యేడాది ఆగస్టులో తొలిసారిగా 1000 కోట్ల లావాదేవీలతో చారిత్రాత్మక మార్కును అధిగమించినట్లు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) ఒక ప్రకటనలో తెలిపింది. అయితే కచ్చితమైన గణాంకాలను ఎన్‌పిసిఐ వెల్లడించలేదు. ఆగస్టు 29 నాటికి 989 కోట్ల యుపిఐ లావాదేవీలు జరిగాయని ఎన్‌పిసిఐ స్పష్టం చేసింది. ఆగస్టు నెలలో రోజుకు సగటున 33 కోట్ల లావాదేవీలు జరిగాయి. దీని ప్రకారం ఆగస్టు నెల మొత్తానికి దాదాపు 1050 కోట్ల యూపిఐ లావాదేవీలు నమోదు కానున్నాయి. ఇది నెలవారీగా 5శాతం వృద్ధి. ఎన్‌పిసిఐ డేటా ప్రకారం, జులైలో మొత్తం 996 కోట్ల లావాదేవీలు నమోదవగా, వాటి విలువ రూ.15.34 లక్షల కోట్లకు చేరుకున్నాయి. 2016లో యుపిఐ చెల్లింపుల విధానం ప్రారంభమవగా, 2019 అక్టోబర్‌లో తొలిసారి 100 కోట్ల లావాదేవీలు జరిగాయి. ఆ తర్వాత 2020 కోట్లబర్‌కు 200 కోట్లు, 2021 జులైలో 300 కోట్లు, 2021 అక్టోబర్‌లో 400 కోట్లు, 2022 మార్చిలో రూ.500 కోట్లు, 2022 జులైలో 600 కోట్లు, 2022 అక్టోబర్‌లో 700 కోట్లు, 2023 జనవరిలో 800 కోట్లు, 2023 మేలో 900 కోట్ల లావాదేవీల మార్కు నమోదయ్యాయి. యుపిఐ లావాదేవీలు 2018-2022 మధ్య విలువ పరంగా 1,320 శాతం, సంఖ్యాపరంగా 1,876శాతం పెరిగాయి. 2018లో మొత్తం 374.63కోట్ల లావాదేవీలు జరగ్గా, 2022లో 7,403.97 కోట్లకు చేరుకున్నాయి. విలువపరంగా 2018లో రూ.5.86లక్షల కోట్లు కాగా, 2022లో రూ.83.2 లక్షల కోట్లని ఎన్‌పిసిఐ పేర్కొంది.




## టాప్ 15 స్టార్టప్‌ల్లో అంబానీ పెట్టుబడులు

**ముంబై, సెప్టెంబరు 1:** ఆసియాలోనే అత్యంత సంపన్నుడిగా ఉన్న వ్యాపారవేత్త ముఖేష్‌అంబానీ. మారుతున్న టెక్నాలజీ, వ్యాపార విపణిలో తాను వెనకపడకుండా టాప్ స్టార్టప్ కంపెనీలను వెతికి పెట్టుబడులు పెడుతూ రిలయన్స్ ఇండస్ట్రీస్‌ను ముందుకు తీసుకెళుతున్నారు. స్థానిక స్టార్టప్ కంపెనీల్లో వేల కోట్లు పెట్టుబడిగా పెడుతున్నారు. ముందుగా కిరాణా డెలివరీ యాప్ డన్జోలో రూ.1,490 కోట్ల పెట్టుబడితో 25.8శాతం వాటాను దక్కించుకున్నారు. అలాగే ఆన్‌లైన్ మందుల వ్యాపారంలో ఉన్న నెట్ మెడ్స్ కంపెనీని స్వాధీనంచేసుకోగా, రూ.620 కోట్ల పెట్టుబడితో రిలయన్స్ రిటైల్ వెంచర్స్ ఆగస్టు 2020లో మెజారిటీ విటలిక్‌ని కొనుగోలు చేసింది. అలాగే బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఆస్టెరియా అనే రోబోటిక్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డ్రోన్‌ల తయారీ కంపెనీలో 51.78శాతం వాటాలనురూ.23.12 కోట్లకు కొనుగోలు చేసింది. అలాగే ఏఐ ఆధారిత లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్ ఎంబిబేలో సుమారు రూ.1,40కోట్లను పెట్టుబడిగా పెట్టింది. అలాగే హైదరాబాద్ ఆధారిత దేశీయ ఎస్‌ఎఎస్ స్టార్టప్ నౌఫ్లోట్స్ టెక్నాలజీస్‌ను 2019లో రూ.141 కోట్లకు కొనుగోలు చేసింది. ఇలాగే గ్లోబల్ రోబోటిక్స్ కంపెనీ యాడ్‌వెర్బ్ స్టార్టప్ కంపెనీని రిలయన్స్ రిటైల్ 4,12 మిలియన్లకు కొనుగోలు చేసింది. ఇది ఇంట్రాలాజిస్టిక్స్ ఆటోమేషన్ రంగంలో పనిచేస్తోంది. ఓపెన్ టెలికం ప్లాట్‌ఫారమ్ సొల్యూషన్‌ల ర్యాడిసేస్ పేరుతో జూన్ 2018లో 74మిలియన్ డాలర్లకు దక్కించుకుంది. మహిళల లోదుస్తుల బ్రాండ్ క్లోవియాను రూ.950కోట్లకు కొనుగోలు చేసింది. రిటైల్ వ్యాపారాలు వృద్ధిని వేగవంతం చేయడంలో సహాయపడే ఫైండ్ కంపెనీలో రూ.190 కోట్లు ఇన్వెస్ట్‌చేసింది. రిలయన్స్ జియో డిజిటల్ సర్వీసెస్ సంభాషణ ఏఐ ప్లాట్‌ఫారమ్ అయిన హాప్టిక్ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.700 కోట్లకు డీల్ జరిగింది. స్థానిక భాషా సాంకేతికతను అందించే రెవెరీని రూ.190 కోట్లతో మెజారిటీ వాటాలను సొంతం చేసుకుంది. ముంబైకి చెందిన హైపర్-లోకల్ లాజిస్టిక్స్ స్టార్టప్ గ్రాబ్ సర్వీసులో 83శాతం వాటా కోసం రిలయన్స్ ఇండస్ట్రీస్ రూ.146 కోట్లు చెల్లించింది. సాఫ్ట్‌వేర్ కంపెనీ సి-స్క్వేర్‌లో రిలయన్స్ దాదాపు 82 శాతం ఈక్విటీ కేపిటల్ కోసంరూ.82 కోట్లను చెల్లించింది. ఈ-లెర్నింగ్ వస్తువులు, సేవలను ఉత్పత్తి చేసే బెంగళూరుకు చెందిన ఫన్‌టూట్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ 90.5శాతం వాటాను రూ.71.64 కోట్లకు కొనుగోలు చేసింది. చివరగా 5జి ఫిక్స్‌డ్ వైర్‌లెస్ కనెక్షన్ అందించే మిమోసా నెట్‌వర్క్స్‌ను జియోరాడిసిస్ కార్పొరేషన్ ద్వారా 60 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది.




# వాణిజ్యం

## ఇక కందిపప్పు ధరల వంతు..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** నూనెలు, ఉల్లిపాయలు, టమాటాలు అయిపోయాయి. ఇప్పుడు కందిపప్పు వంతు వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో గత 8 నెలల్లో కందిపప్పు ధర 55 శాతం ధర పెరిగింది. ప్రస్తుతం కిలో రూ.160-170మధ్య పలుకుతుండగా, బ్రాండెడ్ కందిపప్పును రూ.180కిపైనే విక్రయిస్తున్నారు. మున్ముందు ధర రూ.200దాటే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. సాగు తగ్గడమే ఇందుకు కారణంగా చెబుతున్నారు. ఈ యేడాది జనవరిలో కిలో కందిపప్పు ధర రూ.98 నుంచి రూ.110 వరకు ఉంది. ఆగస్టులో రూ.170కి చేరుకుంది. అంటే గత 8 నెలల్లో 55శాతం పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో గతంలో గరిష్టంగా 8.50 లక్షల ఎకరాల్లో కందిపప్పు సాగుచేసేవారు. గతేడాది ఇది 6 లక్షల ఎకరాలకు పడిపోయింది. ఈ పంట ద్వారా 1.09 లక్షల టన్నుల ఉత్పత్తి వస్తుందని అంచనా వేయగా, వర్షాల కారణంగా దిగుబడులు పడిపోయాయి. మరోవైపు ఈ యేడాది కందిసాగు దారుణంగా పడిపోయింది. ఆగస్టు నెలాఖరు నాటికి 292 లక్షల ఎకరాల్లోనే సాగు చేశారు. దేశవ్యాప్తంగానూ కంది సాగు గణనీయంగా తగ్గడం కూడా ధరల పెరుగుదలకు కారణంగా చెబుతున్నారు. 2018లో దేశంలో 43 లక్షల కందిపప్పు ఉత్పత్తి కాగా, ఈ యేడాది ఇప్పటి వరకు 34 లక్షల టన్నులకు పడిపోయింది. ఈ నేపథ్యంలో ధరల పెరుగుదలను నియంత్రించేందుకు కందిపప్పును దిగుమతి చేసుకోవాలని కేంద్రం భావిస్తోంది.

## పాక్‌లో రూ.300 దాటిన పెట్రోడీజిల్

**ఇస్లామాబాద్, సెప్టెంబరు 1:** పొరుగు దేశం పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. దాంతో ధరల భారం మోయలేక ప్రజలు అల్లాడి పోతున్నారు. తాజాగా వారిపై మరో పిడుగు పడింది. పెట్రోల్, డీజిల్ ధరలు రూ.300 మార్క్ దాటేశాయి. పాక్ చరిత్రలో చమురు ధరలు ఈ స్థాయికి చేరడం ఇదే తొలిసారి. పాకిస్థాన్ ఆర్థిక మంత్రిత్వ శాఖ చమురు ధరలపెంపుపై ప్రకటన చేసింది. రూ.14.91 పెరగడంతో లీటరు పెట్రోల్ ధర రూ.305.36కు చేరింది. హైస్పీడ్ డీజిల్ ధర రూ.311.84కి పెరిగింది. హెస్‌డి ధరను రూ.18.44 మేర పెంచడంతో ఈ మార్పు చోటు చేసుకుంది. ప్రస్తుతం డాలరుతో పోలిస్తే పాక్ రూపాయి మారకం విలువ రూ.305.6గా ఉంది. కరెన్సీ విలువ భారీగా పతనమవుతుండడంతో సెంట్రల్ బ్యాంకు వడ్డీరేట్లను పెంచాల్సిన పరిస్థితి నెలకొంది. పెరుగుతున్న విద్యుత్ బిల్లుల భారం మోయలేక ప్రజలు ఇటీవల దేశవ్యాప్తంగా పలుచోట్ల నిరసనకు దిగారు. తమ బిల్లుల్ని కాల్చివేశారు. పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ అధికారులతో ఘర్షణకు దిగారు. ఈ సమస్య పరిష్కారానికి తాము ప్రయత్నిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఇంతవరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ప్రస్తుతం పరిస్థితుల్లో పాకిస్థాన్ అంతర్జాతీయ ద్రవ్యనిధి ఇచ్చే రుణాలపైనే ఆధారపడుతోంది.



## లాభాల్లో స్టాక్ సూచీలు

**ముంబై, సెప్టెంబరు 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాలు సూచీలకు దన్నుగా నిలిచాయి. ఉదయం సెన్సెక్స్ 64,855.51 పాయింట్ల వద్ద ప్రారంభమై, చివరికి 555.75 పాయింట్లు పెరిగి 65,387.16 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 19,258.15 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 181.50 పాయింట్లు పెరిగి 19,435.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.71 వద్ద నిలిచింది. అల్ట్రాటెక్ సిమెంట్స్, నెస్లే ఇండియా, ఎల్అండ్‌టి, సన్‌ఫార్మా మినహా మిగిలిన షేర్లన్నీ లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, మారుతి సుజుకి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టెక్ మహీంద్రా బజాజ్ ఫైనాన్స్, విప్రో, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంకు, టాటా మోటార్స్ వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14